RNI/APTEL/2017/77041

# హ్యూమన్ రైట్స్

## మనవహక్కుల పరిరక్షణ (మాస పత్రిక)

సంపుటి : 1 సంచిక : 5 జూన్ 2019 ఎడిటర్ : తాళ్ళూరి ప్రసన్న కుమార్ పేజిలు : 40 వేల : 10/-



విశ్వజనీన మానవ హక్కుల ప్రకటన, 1948

ప్రతీ నెల ఇద్దరి పేద ఖైదీల విడుదలకు సహాయం

హ్యూమన్ రైట్స్‌పై ఉచిత విద్యా కోర్సు అందిస్తున్న

మానవతా మూర్తులను వేదించవద్దు

పర్యావరణ పరిరక్షణ మానవాళి బాధ్యత

మానవ హక్కులు - సమగ్ర పరిశీలన

జగన్ చిరునవ్వు వెనుక దాగియున్న అసలు రహస్యం...?

# ఆంధ్రప్రదేశ్‌ను నవరత్నాలతో పొదగనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



9ఏళ్ల ప్రయాస. తను పడిన కష్టానికి దేవుడిచ్చిన ప్రతిఫలం ముఖ్యమంత్రి పీఠం. చేసిన వాగ్ధానాలు. ప్రస్తుతమున్న ఆర్ధికలోటు, రాష్ట్రం చేసిన అప్పులు, పెరిగిన ధరలు, క్రొత్త రాష్ట్ర అభివృద్ధి పనులు. ఆగిపోయిన ప్రాజెక్టుల నడుమ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం. ఇది ముఖ్యమంత్రిగా జగన్‌కు ఒక సవాలు. అనేక సవాళ్లను అధిగమించి తెలుగు ప్రజలకు తన ఇచ్చిన మాటను నెరవేరుస్తూ, మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకోవడానికి తను నమ్మిన దేవుడు తనకు సహాయం చేయాలని, తను చేయుచున్న పనులలో విజయం సాధించినట్లు, తన రాష్ట్రం, తన ప్రజల అభివృద్ధి చెందునట్లు ప్రతీ ఒక్కరూ భగవంతున్ని ప్రార్ధించి ప్రోత్సహించాలని కోరుకుంటూ.. జగనన్నకు ఇవే మా శుభాకాంక్షలు : **హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్.**

---



# ఒక్కమాటతో ప్రజలను ఆకర్షించిన రాజన్నకూతురు షర్మిల

ఒక్కమాటతో ఆంధ్రా ప్రజలను తమ వైపు త్రిప్పిన వైస్ షర్మిల. జగన్ చేయుచున్న ప్రచారానికి తోడై, ప్రజలలో ఉత్సాహాన్ని నింపి ప్రచారానికి క్రొత్త భాష్యం నిచ్చింది. ప్రత్యర్థుల ఎత్తు గడలను సాగనీయకుండా వారి లోటుపాటులను ఎత్తిచూపి ప్రజల గుండెల్లో స్థిరంగా గుర్తెండెలా ప్రత్యర్ధులను కంటిమీద కును కులేకుండా చేసింది. అన్న కష్టానికి తోడై, అన్న విజయానికి తన వంతు సహాయం చేస్తూ బై..బై... బాబు, బై...బై.... పప్పు అంటూ షర్మిల చేసే ప్రచార హంగామా ప్రపంచ దేశాల ప్రజలను మురిపించడమే కాదు, జగన్ భారీ మెజార్టీతో ముఖ్యమంత్రి అవ్వడానికి పునాదులు వేసింది షర్మిల.

---

# ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించి రెండవసారి అధికార పీఠం కైవసం చేసుకున్న ప్రజానాయకుడు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు

తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడి, సాధించి తన ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తూ, ప్రజల క్షేమమే తన క్షేమంగా భావించి తాను సాధించిన అధికారంతో ప్రజలకు ఎంతవరకు మేలు చేయాలో లోపంలేకుండా అనేక అభివృద్ధి కార్యక్రమలు చేపట్టి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించి రెండవసారి అధికారాన్ని చేపట్టిన ప్రియతమ నాయకునికి ఇవే మా శుభాకాంక్షలు

**హ్యూమన్‌రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్**



సంపాదకీయం

# దినోత్సవాలు మనకెందుకు..?



ప్రపంచ చరిత్రలో మానవునికి ఉన్న స్ధానం మరి దేనికి లేదు. మానవుడు శ్రమజీవి. కాని ఎకానిమిక్స్ చెప్పినట్లు మానవుడు కొరికల సంపుటి. మానవుడు అంతులేని విపరీతమైన ఆశలు,ఆశయాలు కలిగిన వాడు. మానవుడు నిర్వహించే కార్యక్రమాలు విభిన్న రీతిలో మానవుని కృంగుదలకు,ఎదుగుదలకు తొడ్పడుతూ సంఘ,సమాజ పరిస్థితులపై ప్రభావం చూపిస్తుంటాడు. వీటిలో మానవుడు కోరుకొనేవి,మానవుడు విస్మరించేవి మనం చూస్తుంటాము. ఇందులో భాగంగా ప్రతీ మనిషి ఎదుగుదలకు మూలం ప్రేమానురాగలతో కూడిన మానవత్వం. ఇదిలేని ఏ మనిషైన సమాజానికి ఉపయోగపడడు. ప్రేమలేకపోతే అంతా వ్యర్ధం అన్నట్లు మనిషి మనుగడకు ప్రేమే మూలం. ప్రేమలేని మనిషి సమాజంలో ఏ కార్యంచేయలేడు అనేది సత్యం. ఎందుకు ఈవిషయాలు ప్రస్తావిస్తున్నానంటే మానవుడు పెద్దలు పెట్టిన పద్దతులు,ఆచారాలు,సంస్కృతిని మరిచిపోయి, డబ్బు వ్యామోహంలో పడి తల్లితండ్రులను,తన కుటుంబాన్ని,సమాజాన్ని నిర్లక్ష్యం చేస్తూ తన జీవిత గమ్యాన్ని లేక తన దిశ నిర్ధేశాలను స్వార్ధపూరితంగా నిర్వహిస్తు సమాజానికి నష్టకలిగిస్తున్నాడు అనడంలో అతిశయోక్తిలేదు. అందుకే కొందరు దొంగలుగాను, మరికొందరు ,మానవ మృగాలుగాను,కొందరు రేపిస్టులుగాను, మరికొందరు నరహంతకులుగాను, ఇంకొందరు అవినీతి పరులుగాను తమ చుట్టునున్న సమాజాన్ని భ్రష్టుపట్టిస్తున్నారు. ఈ సందర్భములో మనం ఒక విషయాన్ని గమనిద్ధాం.. నిజానికి పాశ్చాత్యదేశాలలో నిర్వహిస్తున్న దినోత్సవాలు నిజానికి మానవత్వం,ప్రేమానురాగాలు ఉన్నవారికి అక్కర్లేదు. కారణం వారు ఎల్లప్పుడు ఒకేలా అందర్ని ప్రేమిస్తుంటారు. మనిషి తన జీవితంలో స్వార్ధం పెరిగి, మానవత్వాన్ని మరచిపోయినప్పుడు మాత్రమే పాశ్చత్యదేశాల వాళ్ళు నిర్వహిస్తున్న ఫాదర్స్ డే, మదర్స్ డే లాంటివి ఉపయోగపడుతుంటాయి. మదర్స్ డే వచ్చినప్పుడు తల్లిని ప్రేమించడం,ఆ సందర్భంలోనే గౌరవించడం ,ఫోటోలు తీయించుకొని సోషల్ మీడియాలో చూపించుకోవడం ఆరోజు గడిచిపోతే వదిలేసిపోవడమనేది మనదేశ సంస్కృతి,సాంప్రదాయం కాదు. తల్లిదండ్రులను బ్రతికున్నప్పుడు గుక్కిడు నీళ్ళు వేయరు కాని చనిపోయిన తరువాత అండంభరాలతో అంగరంగ వైభవంగా దిన కార్యక్రమాలు, తల్లిదండ్రుల పేరున అన్నదానాలు చేస్తుంటారు. ఇది ఎంతవరకు న్యాయం,ఎవరికి అవసరం..?మనస్సాక్షిని చంపుకొని తల్లితండ్రులను గాలికి వదిలేసి సమాజం కోసం,సమాజం ఏమనుకుంటుందోనని భయపడి కార్యక్రమాలు చేయడం అవసరమా..?దీనికి ఏమైన అర్ధం ఉందా? ఎవరికోసం ఈ కార్యక్రమాలు చేయాలి. మనుష్యుల కోసమా..?, సమాజం కోసమా...? ఒకసారి మనస్సుపెట్టి ఆలోచిస్తే మనం చేసే పనికి హృదయం ఉన్నవాళ్ళు ఎంత బాధపడతారో అనుభవించిన వాళ్ళకు మాత్రమే అర్ధమౌతుంది. పిల్లలు వదిలేసిన తల్లితండ్రులు ఆనాధలై, జీవించడానికి ఆధారంలేక, బ్రతకలేక ప్రతీరోజు ఎన్ని జీవితాలు తెల్లరిపోతున్నాయో దినపత్రికలు చూస్తే కంట కన్నీరు రాక మానదు. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే మదర్స్‌డే, ఫాదర్స్ డే,లు తల్లిదండ్రులను సంతోషపెడతాయంటే అనుకుంటే వాటిని జరపకుండా ఉంటేనే మేలు. జీవితమంతా పిల్లల కోసం ఆరాటపడి, కష్టపడి తమ జీవితాలను పణంగా పెట్టి తినో,తినకో పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని వారి ఆశలను,ఆశయాలను చంపుకుని పెంచి పెద్దవాళ్ళను చేస్తే, తల్లిదండ్రులను సంవత్సరానికి ఒక్కసారి వచ్చే దినోత్సవం కోసం తల్లితండ్రులు తమ పిల్లలను కనిపెంచడం లేదనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ గ్రహించాలి. మనిషికి స్వార్ధం ఉండచ్చు కాని దానికి అవదులు,హద్ధులు ఉండాలి. కాని విపరీత బుద్ధి ఉండకూడదు. క్రొత్తగా జీవితంలోనికి వచ్చిన వ్యక్తి కోసం తల్లితండ్రులను నిర్లక్ష్యం చేయడం దౌర్భగ్యం. అటువంటి వ్యక్తిత్వాలు ఉన్న మనుషులు పుట్టి తల్లితండ్రులకు చివరి దశలో శోకాన్ని మిగిల్చడం ఎంత విచారం...? తల్లితండ్రుల ప్రేమను గ్రహించలేని ,అర్ధంచేసుకొలేని జీవితం అది ఒక జీవితమా? అది ఒక బ్రతుకేనా ? ఒక్కసారి ఆలోచించాలి. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే దినోత్సవం కొరకు ఎదురుచూడకుండా ప్రతీ దినం దినోత్సవంలా తల్లితండ్రులను ప్రేమిస్తే అదే మహోత్సవం. బైబిల్,వేదాలు,రామయాణం,భగవద్గీత,ఖురాన్, ఇలా అన్ని మతగ్రంధాలలో ఏ గ్రంధం తల్లితండ్రులు విస్మరించమని చెప్పలేదు. స్వార్ధాన్ని వదిలి కృతజ్ఞతతో, ప్రేమతో,మానవత్వాన్ని కలిగి తల్లితండ్రులను ఆదరించి ప్రేమించడమే అదే నిజమైన మదర్స్ డే, ఫాదర్స్‌డే.

ఎడిటర్,

**తాళ్ళూరి ప్రసన్న కుమార్**

B.Com., B.L., MLisc., PGWMMT., PGDY.,

Cell : 88866 14444



# విశ్వజనీన మానవ హక్కుల ప్రకటన, 1948

- ***Dr. GVNRSSS VARA PRASAD, High Court, Advocate,***

**ఆర్టికల్-1** : మానవఘలందరూ స్వేచ్ఛతో జన్మిస్తారు. అందరూ సమానమైన గౌరవాన్ని, హక్కులనీ కలిగివుంటారు. వారందరూ కూడా హేతువునీ, మనస్సాక్షినీ కలిగివుంటారు. అందుకని వారందరూ పరసంసర సోదరభవంతో తప్పక మెలగాలి.

**ఆర్టికల్-2** : జాతి, వర్గ, లింగ, భాష, మత, రాజకీయ లేక ఇతర అభిప్రాయాలతో సంబంధం లేకుండా ప్రతి మనీషి ఈ ప్రకాటనలో పొందుపరచిన హక్కులనీ, స్వేచ్ఛలనీ పొందడానికి అర్హత కలిగివుంటారు. అంతేకాదు, ఆస్తి, పుట్టుక, ఇతర హోదాలతో సంబంధం లేకుండా దేశీయత, సాంఘిక అర్హతలలో సంబంధం లేకుండా ఈ హక్కులు ప్రతి వ్యక్తి కలిగివుంటాడు. అంతే కాదు, ఆ వ్యక్తి నివసిస్తున్న దేశరాజకీయాలలోగానీ,ప్రాదేశికతతోగానీ, అంతర్జాతీయంగా ఆ దేశానికున్న హోదాతోగానీ సంబంధం లేకుండా ప్రతి మనీషి ఈ హక్కులు కలిగివుంటాడు. ఆ దేశం స్వతంత్రమైనది కావొచ్చు. ఆ దేశానికి సార్వభౌమత్వం లేక పోవచ్చు.

**ఆర్టికల్-3** : స్వేచ్ఛ, హక్కు జీవించే హక్కు, సురక్షితంగా వుండే హక్కు ప్రతి వ్యక్తి కలిగివుంటాడు.

**ఆర్టికల్-4** : ఏ వ్యక్తి కూడా బానిసత్వంలోగానీ, దాస్యంలోగానీ వుండడానికి వీలులేదు. బానిసత్వం, బానిస వ్యాపారం ఏ రూపంలోవున్నా దాన్ని నిషేధించాలి.

**ఆర్టికల్-5** : ఏ వ్యక్తిని చిత్రహింసకుగానీ క్రూరమైన, అమానషమైన అవమానకరమైన చర్యలకుగానీ, శిక్షకుగానీ గురిచేయడానికి వీలులేదు.

**ఆర్టికల్-6** : ప్రతివ్యక్తీ, ప్రతిచోటా మనిషిగా చట్టం ముందు గుర్తింపు పొందే హక్కు కలిగివుంటాడు.

**ఆర్టికల్-7** :చట్టం ముందు అందరూ సమానులే ఎలాంటి వివక్షనలేకుండా చట్టం అందరికీ ఒకే రకమైన రక్షణనిస్తుంది. ఈ ప్రకటనలో పొందుపరచిన హక్కులకి వ్యతిరేకంగా ఏదైనా వివక్షగానీ, వివక్షకోసం పురికొల్పడానికి వ్యతిరేకంగా ప్రతి వ్యక్తి సమానమైన రక్షణ కలిగివుంటాడు.

**ఆర్టికల్-8** : చట్టప్రకారంగానీ, రాజ్యాంగం ప్రకారంగానీ వ్యక్తికి లభించిన హక్కుల ఉల్లంఘనకి సంబంధిత న్యాయస్థానాల ద్వారా ఉపశమనాలు పొందే హక్కు ప్రతి వ్యక్తి కలిగివుంటాడు.

**ఆర్టికల్-9** : ఏ వ్యకీనీ సరైన కారణం లేకుండా అరెస్టు చేయడానికీ, నిర్భంధించడానికి, లేక దేశం నుంచి బహిష్కరించడానికి వీల్లేదు.

**ఆర్టికల్-10**: తన హక్కుల గురించి, బాధ్యతల గురించి, తనమీద వచ్చిన నేరారోపణల గురించి స్వతంత్రమైన, నిష్పాక్షికమైన న్యాయస్థానాల ద్వారాబహిరంగ విచారణ జరపాలని కోరే సమానమైన హక్కు ప్రతి వ్యక్తీ కలిగివుంటాడు.

**ఆర్టికల్-11**: నేరం ఆరోజించబడిన వ్యక్తి, నిరోపణ రుజువయ్యే వరకు నిరపరాధిగానే పరిగణింపబడతాడు. అంతేకాదు ఆ విచారణలో ఆ వ్యక్తి తనను తాను సమర్థించుకోవడానికి, రక్షణలు కల్పించుకోవడానికి అవసరమైన సదుపాయాలని అతనికి ఇచ్చి వుండాలి. జాతీయ చట్టం ప్రకారంకానీ, అంతర్జాతీయ చట్టం ప్రకారంకానీ, ఏదైన చర్యకానీ, మినహాయింపుగానీ, నేరంగా నేరం జరిగిప్పుబడు పరిగణించబడునప్పుడు, అలాంటి చర్యల్నిగానీ, మినహాయింపుల్నిగానీ చేసిన వ్యక్తుల్ని ఆ తరువాత శిక్షించడానికి వీలులేదు.

**ఆర్టికల్-12**: వ్యక్తి గుప్తతలోకానీ, అతని కుటుంబ విషయంలోగానీ, ఇంటి విషయంలోగానీ, అతని ఉత్తర ప్రత్యుత్తరాల విషయంలోగానీ, అతని గౌరవ ప్రతిష్ఠల విషయంలోగానీ, ఇతరులెవ్వరూ ఆకారణంగా జోక్యం చేసుకోవడానికి వీల్లేదు. ఇటాంటి జోక్యాలకి, దాడులకి వ్యతిరేకంగా రక్షించుకునే హక్కు చట్ట ప్రకారం ప్రతి వక్యికీ వుండాలి.

**ఆర్టికల్-13**: ప్రతి వ్యక్తీ తన దేశ సరిహద్దులలో సంచరించడానికి నివశించడానికి హక్కులనికలిగివుంటాడు. ప్రతి వ్యక్తికీ, తన దేశంతో సహా ఏ దేశాన్నైనా వదిలి వెళ్లడానికి, తిరిగి తన దేశానికి రావడానికి కలిగివుంటాడు.

**ఆర్టికల్-14**: తన దేశంలోని వేదింపు చర్యల్ని తప్పించుకునే నిమిత్తం, ఇతరదేశాలలో ఆశ్రయం కోరినివశించడానికి ప్రతి వ్యక్తి హక్కు కలిగివుంటాడు. అయితే రాజకీయతరమైన, నిజాయితీ కలిగిన, అభియోగాల విషయాలలోగానీ ఐక్యరాజ్యసమితి ఉద్దేశాలకిగానీ, నీతిసూత్రాలకిగానీ వ్యతిరేకంగా వున్న చర్యల విషయంలో ఈ హక్కుని కోరడానికి వీల్లేదు.

**ఆర్టికల్-15**: జాతీయతని పొందే హక్కు ప్రతి వ్యక్తీ కలిగివుంటాడు. ఏ వ్యక్తి జాతీయతనైనా, సరైన కారణాలు లేకుండా హరించడానికి వీల్లేదు. అదేవిధంగా జాతీయతని మార్చుకునే హక్కు నిరాకరించడానికి వీల్లేదు.

**ఆర్టికల్-16**: యుక్త వయస్సు వచ్చిన స్త్రీ పురుషులు జాతీ, మత జాతీయతతో సంబంధం లేకుండా వివాహం చేసుకొన్ని కుటుంబాన్ని ఏర్పాటు చేసుకునే హక్కు కలిగి వుంటారు. వివాహయంలో, వివాహం అమల్లో వున్న కాలంలో, వివాహం రద్దు విషయంలో స్త్రీ పురుషులిద్దరూ సమాన హక్కులు కలిగివుంటారు. భార్యాభర్తలు కావాలనుకుంటున్న వ్యక్తులు స్వేచ్ఛగా తమ సంపూర్ణ ఆమోదం తెలిపినప్పుడు మాత్రమే వారి వివాహం జరగాలి. సమాజంలో కుటుంబమనేది సహజమైన ప్రాథమికమైన భాగం. అందుకని సమాజం నుంచి రాజ్యం నుంచి రక్షణ హక్కు కలిగి వుంటుంది.

**ఆర్టికల్-17**: ప్రతి వ్యక్తి స్వంతంగానూ ఇతరులతో కలిసిగానీ ఆస్తి పొందే హక్కు కలిగివుంటాడు. ఏ వ్యక్తి నుంచైనా ఏకపక్షంగా అతని ఆస్తిని హరించడానికి వీల్లేదు.

**ఆర్టికల్-18**: ప్రతి వ్యక్తి భావప్రకటనా స్వేచ్ఛనూ, మనస్సాక్షి స్వేచ్ఛను మతపరమైన స్వాతంత్ర్యాన్ని కలిగి వుంటాడు. మతాన్ని మార్చుకునే హక్కు మత విశ్వాసాలని మార్చుకునే హక్కు ఒక్కడుగానీ, ఇతరులతో కలిసిగానీ కలిగివుంటాడు. అదేవిధంగా మత విశ్వాసాల గురించి బోధన, ఆచరణ, ఆరాధన, అవలోకనంలలో కూడా కలిగివుంటాడు.

**ఆర్టికల్-19**: ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా అభిప్రాయం కలిగివుండే హక్కు, వాటిని ప్రకటించే హక్కు కలిగివుంటాడు. ఎలాంటి జోక్యం లేకుండా స్వేచ్ఛగా అభిప్రాయం కలిగివుండే హక్కు కూడా ఈ హక్కులో భాగమే అంతేగాక ఏ సమాచార సాధనన్నుంచైనా ఏ సమాచారాన్నైనా పొందేందుకు, కోరేందుకు, అందచేసేందుకు, ఎవరికైనా ఎక్కడికైనా తెలియ చేసేందుకు ప్రతి వ్యక్తికీ హక్కు వుంటుంది.

**ఆర్టికల్-20**: శాంతియుతంగా గుమిగూడే హక్కు, సంఘంగా ఏర్పడే హక్కు, ప్రతి వ్యక్తి కలిగి వుంటాడు. ఎద్దైనా సంఘంలో చేరమని ఏ వ్యక్తిని కూడా బలవంత పెట్టడానికి వీల్లేదు.

**ఆర్టికల్-21**: తన దేశ ప్రభుత్వంలో ప్రత్యక్షంగాగానీ, స్వేచ్ఛాయుతంగా ఎన్నుకున్న ప్రతినిధుల ద్వారా గానీ భాగస్వామ్యం వహించే హక్కు ప్రతి వ్యక్తికీ వుంటుంది. తన దేశంలో ప్రభుత్వ ఉద్యోగాలలో చేరడానికి సమాన అవకాశాలు ప్రతి వ్యక్తీ కలిగి వుంటాడు. ప్రజల అభిలాష ప్రభుత్వ మనుగడికి ప్రాతిపదిక కావాలి. ఈ ప్రజల అభిలాష నిర్ణీతకాలవ్యవధుల్లో నిజాయితీతో పనినే ఎన్నికల ద్వారా వ్యక్తం కావాలి. అందరికీ సమాన ఓటు హక్కు పద్ధతిలో ఎన్నికలు జరగాలి. ఈ ఎన్నికలు రహస్య ఒటు పద్ధతిలోగానీ, అలాంటి స్వచ్ఛంద ఓటు పద్ధతిలోగానీ నిర్వహించబడాలి.

**ఆర్టికల్-22**: సమాజంలోని సభ్యులుగా ప్రతి వ్యక్తి సామాజిక భద్రతను పొందే హక్కు కలిగివుంటాడు. ఈ హక్కుని సాధించుకోవడం కోసం దేశం కృషిని, అంతర్జాతీయ సహకారాన్ని తీసుకునే అవకాశాన్ని ప్రతి వ్యక్తీ కలిగివుంటాడు. తమ గౌరవానికి వ్యక్తిత్వ వికాసానికి అనివార్యమైన ఆర్థిక సామాజిక సాంస్కృతిక హక్కులను సమాజంలోని ప్రతి వ్యక్తీ కలిగి వుంటారు.

**ఆర్టికల్-23**: తన ఉపాధి కోసం తన కిష్టమైన పనిని ఎంపిక చేసుకొని పనిచేసే హక్కు ప్రతి వ్యక్తికీ వుంటుంది. అంతేకాదు తాము చేయడానికి న్యాయమైన అనువులమైన పరిస్థితులని పొందే హక్కు ప్రతి వ్యక్తికీ వుంటుంది. అలాగే నిరుద్యోగం నుంచి రక్షణ పొందే హక్కు కలిగివుంటారు. ఎలాంటి వివక్షణ లేకుండా ప్రతి వ్యక్తి సమానమైన వేతనాన్ని సమానమైన పనిని పొందే హక్కు కలిగివుంటారు. పనిచేసే ప్రతి వ్యక్తి తామ కుటుంబం గౌరవంగా బ్రతకడానికి అవసరమైన ప్రతిఫలాన్ని పొందే హక్కు కలిగివుంటారు. అందుకు అవసరమైతే ఇతర సామాజిక భద్రతా చర్యలు చేపట్టాలి. తమ ప్రయోజనాల కోసం కార్మిక సంఘాలని ఏర్పాటు చేసుకునే హక్కు వాటిల్లో చేరే హక్కు ప్రతి వ్యక్తీ కలిగి వుంటాడు.

**ఆర్టికల్-24**: పనిచేసే ప్రతి వ్యక్తి విశ్రాంతి విరామం పొందే హక్కు కలిగివుంటాడు. అంతేకాదు సాహేతుకమైన పరిమితమైన పనిగంటలు, వేతనంతోపాటు అభించే సెలవు కూడా కలిగివుంటారు.

**ఆర్టికల్-25**: తనకీ తన కుటుంబ ఆరోగ్య సంక్షేమాలకి తగినట్టి జీవన ప్రమాణాన్ని పొందే హక్కు ప్రతి వ్యక్తీ కలిగివుంటాడు. తిండీ, బట్టా, ఇల్లూ, వైద్య, సదుపాయాలు ఇతర అవసరమైన సామాజిక సేవలు కూడా ఈ హక్కుతో మిళితమై వుంటాయి. నిరుద్యోగంవల్లగానీ, అస్వస్థతవల్లగానీ, అశక్తివల్లగానీ, వృద్ధాప్యం వల్లగానీ లేక తయ అధీనంలో లేని పరిస్థితులవల్ల జీవనోపాధి లేనప్పుడు ప్రతి వ్యక్తీ భద్రతను పొందే హక్కు కలిగివుంటారు. మాతృత్వ దశలో వున్న వ్యక్తులు, బాల్యదశలో వున్న వ్యక్తులూ ప్రత్యేక రక్షణ సహాయం పొందే హక్కు కలిగివుంటారు. వివాహం వల్ల జన్మించిన పిల్లలకి, వివాహం లేకుండానే జన్మించిన పిల్లలకి ఒకే రకమైన సామాజిక రక్షణ వుంటుంది.

**ఆర్టికల్-26**:ప్రతి వ్యక్తీ విద్యను పొందే హక్కు కలిగివుంటారు. కనీసం ప్రాథమిక దశ వరకైనా ఉచిత విద్యాబోధన జరగాలి. ప్రాథమిక దశ వరకు నిర్బంధ విద్యాబోదన జరగాలి. సాంకేతిక వృత్తి విద్యలో సాధరణంగా అందరికీ అందుబాటులో వుండాలి. ప్రతిభ ఆధారంగా ఉన్నత విద్య అందరికీ అందుబాటులో వుండాలి. మానవ వ్యక్తిత్వ పరిపూర్ణ వికాసం పొందేవిధంగా, మానవ హక్కులని ప్రాథమిక స్వేచ్ఛలని గౌరవించే విధంగా విద్యాబోధన జరగాలి. శాంతి పరిరక్షణలో ఐక్యరాజ్యసమితి కార్యకలాపాలకు విద్య తోడ్పడాలి. తమ పిల్లలకి ఎలాంటి విద్య ఇవ్వాలో ఎంపిక చేసుకునే హక్కు తల్లిదండ్రులకి వుంటుంది. వాళ్ళు ఎంపిక చేసుకున్న విద్యనే వాళ్ళకు అందచేయాలి.

**ఆర్టికల్-27**: సామాజిక సాంస్కృతిక జీవనంలో స్వేచ్ఛగా పాల్గొనే హక్కు ప్రతి వ్యక్తికీ వుంటుంది. కళలను ఆనందించేందుకూ, వైజ్ఞానిక పురోగతిని, దాని ప్రయోజనాలను పొందేందుకు ప్రతి వ్యక్తికీ హక్కు వుంటుంది. వ్యక్తి తనని తను రూపొందించిన శాస్త్రీయ, సాహిత్య లేక కళల ద్వారా లభించే నైతిక భౌతిక ప్రయోజనాలను పొందే హక్కు ఆ వ్యక్తికి వుంటుంది.

**ఆర్టికల్-28**: ఈ ప్రకటనలో పొందుపరిచిన హక్కుల స్వేచ్ఛల సాఫల్యం కొరకు అవసరమైన సామాజిక అంతర్జాతీయ వ్యవస్థలో పాలుపంచుకునే హక్కు ప్రతి వ్యక్తికీ వుంటుంది.

**ఆర్టికల్-29**: ఏ సమాజంలోనైతే స్వేచ్ఛగా తన సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమో అటువంటి సమాజం పట్ల మాత్రమే ఆ వ్యక్తికి బాధ్యతలుంటాయి. ఈ స్వేచ్ఛలని హక్కులని వ్యక్తులు వినియోగించకోవడానికి ఎలాంటి పరిమితులు లేవు. కానీ ఈ హక్కులు వ్యాసనం నిర్దేశించిన ప్రాకారంగా ఇతరుల స్వేచ్ఛను గుర్తించడానికి గౌరవించాడానికి, సమాజంలోని నీతికి, ప్రజాశాంతికి, సంక్షేమం కాపాడటానికి ఏర్పరచిన పరిమితులకు మాత్రమే లోబడి వుంటాయి. అంతేతప్ప ఏ ఇతర ఆంక్షలకూ వారి మక్కులూ స్వేచ్ఛలూ లోబడవు. ఈ హక్కులని స్వేచ్ఛలని ఐక్యరాజ్యసమితి సూత్రాలకు ప్రయోజనాలకు భిన్నంగా ఉపయోగించుకోవడానికి వీల్లేదు.


**ఆర్టికల్-30**: ఈ ప్రకటనలో పొందుపరచిన హక్కులని, స్వేచ్ఛలని భంగపరిచే చర్యలు ఏ దేశానికీ, వర్గానికీ ఇచ్చినట్లు ఈ ప్రకటనలో మిళితమై వుందని వ్యాఖ్యానించాడానికి వీల్లేదు.

# ప్రతీ నెల ఇద్దరి పేద ఖైదీల విడుదలకు సహాయం : హెచ్ ఆర్ పి సి ఆఫ్ ఇండియా



కాకినాడ,హ్యూమన్ రైట్స్, జూన్: చిన్న చిన్న నేరాలు చేసి బేయిల్ పెట్టుకొవడానికి డబ్బులు లేక సంవత్సరాల కొద్ది జైలు జీవితం గడపడం దురదృష్టకరమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఒకవ్యక్తి ఊచల వెనుక ఉండటానికి అతని ఆర్థిక పరిస్థితులు ఎన్నటికి కారణం కాకూడదని జస్టిస్ మదన్ బీ లోకూర్ జస్టిస్ యూయూ లలిత్‌తో కూడిన సామాజిక న్యాయ ధర్మసనం పేర్కొంది. 2013 డిశంబర్ వరకు దేశవ్యాప్తంగా 2,78,000వేల మంది బెయిల్ తీసుకోవడానికి డబ్బులు లేక అండర్ ట్రయల్స్‌గా ఉన్నారని కేంద్ర హోంశాఖ వెల్లడించిందని ధర్మసనం గుర్తుచేసింది. ఈ సందర్భముగా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ఛైర్మన్ తాళ్ళూరి ప్రసన్నకుమార్ స్పందించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ న్యాయ తీర్పుకు ఒక్కరోజు ఆలస్యమైన ఆ వ్యక్తి తన వ్యక్తిగత స్వేచ్ఛ హక్కుకు భంగం కలిగినట్లేనని అన్నారు. ప్రతీ వ్యక్తి రాజ్యంగం కల్పించిన తమ హక్కులను కొల్పోకూడదని ప్రతీ ఒక్కరికి రాజ్యంగంపై నమ్మకం ఏర్పాడాలంటే ప్రతీ ఒక్కరూ సోషల్ రెస్పాన్ సిబిలిటీని తీసుకోవాలన్నారు. అందుకే బెయిల్ తీసుకొవడానికి డబ్బులు లేక కుటుంబాలకు దూరంగా ఉండి మానసిక ఒత్తిడికి లోనై జైలు జీవితం అనుభవిస్తున్న పేద ఖైదీలను తమ సంస్థ ద్వారా ప్రతీ నెల ఇద్దరి ఖైదీల విడుదలకు సహాయ చేస్తుందని ఆయన అన్నారు. ఇటువంటి వారిని గుర్తించడానికి మా సంస్థ కృషి చేస్తుందని మా సంస్థ ద్వారానే కాకుండా ఆ వివరాలు పోలీసు వారు గాని,లేక న్యాయవాదులు కాని, లేక జైలు సిబ్బంది గాని మా దృష్టికి తీసుకొని వస్తే ఖచ్చితంగా పేద ఖైదీల విడుదలకు ప్రతీ నెల ఆర్థిక సహాయం చేయడానికి మా సంస్థ ఉందని తెలిపారు.

# తెలుగు రాష్ట్రలలో ఉచిత బ్లడ్ డొనేషన్ చేయనున్న హెచ్. ఆర్.పి.సి.ఆఫ్ .ఇండియా సంస్థ




***జిల్లా ఛైర్మన్ సంతోష్ కుమార్ మరియు స్టేట్ కో ఆర్డినేటర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో***

***పైలట్ ప్రాజెక్టు క్రింద తూ॥గో॥జిల్లాలో ప్రారంభం***

కాకినాడ,హ్యూమన్ రైట్స్, జూన్ నెల : తెలుగు రాష్ట్రాలలో ఉచిత బ్లడ్ డొనేషన్ చేయనున్నట్లు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ ఛైర్మన్ తాళ్ళూరి ప్రసన్నకుమార్ తెలిపారు. ఈ సందర్భముగా హ్యూమన్ రైట్స్ పత్రికతో ఆయన మాట్లాడుతూ రక్తం మనిషికి ప్రాణం. రక్తంపోతే ఆ మనిషి ఎంతటి బలవంతుడైన, ధనవంతుడైన,జ్ఞానవంతుడైన,ఎంతటి విలువైన వ్యక్తి అయిన ఆ మనిషి బలహీనుడే. మన సమాజంలో ఎందరో యువతి,యువకులు,పెద్దలు, పిల్లలు సరైన సమయానికి రక్తం అందక ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఎంత డబ్బు ఖర్చుపెట్టాలకున్న సమయానికి రక్తం దొరకక ప్రాణాలు కొల్పోయి ఎన్నో కుటుంబాలు నిరాశ్రయులైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితి ఎవ్వరికి రాకూడదనే మానవదృక్పథంతో మీ ముందుకు వచ్చింది హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ. ఈ కార్యక్రమం ద్వారా సాటి మనిషిని కాపాడలనే మంచి హృదయంతో మా వంతు సహాయం మీ కొరకు,మన వారందరి ప్రాణాలు కాపాడుట కొరకు మేమున్నాము అని మా సంస్థ అందరికి భరోసా ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం త్వరలో తెలుగు రాష్ట్రాలలో చేపట్టబోతున్నామని ముందుగా పైలట్ ప్రాజెక్టు క్రింద తూ॥గో॥జిల్లాలో ఆ జిల్లా ఛైర్మన్ మేకల సంతోష్ కుమార్, ఎ.పి.స్టేట్ కోఆర్డినేటర్ జి.వి.కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. అసక్తి కలిగిన వారు సంస్థలో భాగస్వామ్యం అవుట ద్వారా అనేక ప్రాణాలు కాపాడినవారమౌతాము. వీటి వివరాలు సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ : 9505554666 కి కాల్ చేసి సహాయం పొందవచ్చునని ఈ సందర్భముగా ఆయన అన్నారు.

# లంచం అడిగితే ఫోన్ చేయండి : ఏసీబి



ఏసీబీ డిఎస్పీల పేర్లు,ఫోన్ నెంబర్లు :-(1).శ్రీకాకుళంజిల్లా,డీఎస్పీ-కె.రాజేంద్ర-9440446124, (2). విజయనగరంజిల్లా, డీఎస్పీ-షకీలాబాను- 9440446174, విశాఖపట్నంజిల్లా, డిఎస్పీ -కెవీఆర్‌కెప్రసాద్ -9440446170, తూర్పుగోదావరి (కాకినాడ),డిస్పీ, ఎం.సుధాకర్‌రావు-9440446161, తూర్పు గోదావరి(రాజమండ్రి), డిస్పీ-ఎం.సుధాకర్‌రావు-9440446160,. పశ్చిమగోదావరిజిల్లా, డిస్పీ -వి.గోపాలకృష్ణా -9440446157,కృష్ణాజిల్లా,డిస్పీ ఎస్వీవీ ప్రసాదరావు-9440446164,గుంటూరు జిల్లా,డిస్పీ సీహెచ్‌డీ సంతోష్- 9491305638,ప్రకాశంజిల్లా, డీస్పీటి. ప్రభాకర్-9440446189 ,నెల్లూరుజిల్లా,డీస్పీ పరమేశ్వర్‌రెడ్డి-9440446184, చిత్తూరుజిల్లా, డీస్పీ ఎ.శకంర్‌రెడ్డి-9440446190, కడపజిల్లా,డీస్పీ ఎన్.నాగరాజు -9440446191, కర్నూలుజిల్లా,డిస్పీ జయరామరాజు -9440446178,అనంతపురంజిల్లా, డీఎస్పీ జయరామరాజు 9440446181. టోల్‌ఫ్రీ నెంబర్ :-1064, 1100, వాట్సాప్ నెంబర్ :-8333995858,***email-dgacb@ap.gov.in.***ప్రజలు ఇలా కూడా ఫిర్యాదు చేయవచ్చు.

-ఎం.జాన్ ఇశ్రాయేలు,

రాజమండ్రి

# మానవహక్కుల కమీషన్ ఏవిధంగా సహాయపడగలదు

కాకినాడ,హ్యూమన్ రైట్స్, జూన్ : మానవహక్కుల పరిరక్షణ చట్టం 1993లో ఏర్పాటయింది. మన జీవితానికి, స్వేచ్ఛకు,సమా నత్వానికి,గౌరవానికి సంబంధించిన హక్కులను మానవహక్కులు అంటారు. ఇవన్నీ కూడా రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు. ఈ హక్కులన్నీ మనదేశంలో ఉన్న న్యాయస్థానాల్లో అమలు చేయించుకోగలిగిన హక్కులు . ఈ హక్కులకు భంగం కలిగినప్పుడు మన మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తున్నాము. ఈ సంస్థ హైదారాబాద్‌లో ఉంది. ఏదైనా ఒక విషయంలో చర్యలు తీసుకోవాల్సి వచ్చినా కూడా తీసుకొననప్పుడు ఈ కమీషన్‌కు సుమోటోగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఎవరికైనా అన్యాయం జరిగినప్పుడు ఆ బాధితులు గానీ, బాధతుల తరపు బంధువుగాని ఈ కమీషన్‌ను ఆశ్రయించవచ్చు. వీటితోపాటు ఇంకేమన్నా విషయాలు వారి దృష్టికి వచ్చినప్పుడు లేదా ఫిర్యాదు వచ్చినప్పుడు వారి నుండి సమగ్ర సమాచారం రాబట్టే హక్కు కమిషన్‌కు ఉంటుంది. ఫిర్యాదు ఇచ్చిన వారిని కూడా పిలిపించి విచారణ చేపడతారు. విచారణ అనంతరం నివేదిక ఆధారంగా కొన్ని సలహాలు,సూచనలు, ఆదేశాలు ఇచ్చే అవకాశం మానవహక్కుల కమిషన్‌కు ఉంటుంది.

**ఏ అంశంలో మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయించాలి.**

ఎవరైనా మహిళలు కిడ్నాపునకు గురయినప్పుడు లేదా మానభంగానికి గురైనప్పుడు, వరకట్న వేధింపు జరిగినప్పుడు, పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు జరిగినప్పుడు మానవహక్కుల కమిషన్ పరిశీలించి తగినటువంటి చర్యలు చేపట్టే అవకాశం ఉంటుంది. వెట్టిచాకిరి,బాల్యవివాహాలు,మహిళలు వివక్షకు గురైనా, అర్ధరాత్రి సమయంలో చెప్పకుండా అరెస్టులు చేసినా, అక్రమంగా నిర్భంధించినా, కస్టడీలోకి తీసుకున్న తరువాత పోలీసులు చిత్రహింసలు పెట్టినా, ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు కేసులు బనాయించినా, మతహక్కులను సంబంధించిన వ్యవహారాల్లో కూడా మానవహక్కుల కమిషన్ చర్యలు చేపడుతుంది. మానవహక్కుల కమిషన్‌కు పరిమితమైన అధికారాలు మాత్రమే ఉన్నాయి. అయినా ఇప్పటి వరకు నియమితులైన సభ్యులు, ఛైర్‌పర్సన్‌లు వారి ధర్మాలను విధిగా నిర్వహిస్తున్నారు. అంతేగాకుండా చాలా విషయాల్లో వెంటనే స్పందిస్తున్నారు. ఇంకో ముఖ్యమైన విషయం ఫిర్యాదులు వచ్చిన వెంటనే కమిషన్ స్పందిస్తుంది. దీనికి అడ్వకేట్లతో ప్రమేయంలేదు. కోర్టు ఖర్చులతో ప్రమేయం లేదు.

ఎవరైనా, ఎక్కడైనా తమకు మానవహక్కుల ఉల్లంఘన జరిగింది అని భావిస్తే కమిషన్ ఆఫీసుకు వెళ్ళి ఒక తెల్లకాగితం మీదరాసి ఫిర్యాదు చేయవచ్చు. వెంటనే వారు కేసు నమోదు చేసుకొని ఒక నెంబర్ ఇచ్చి ఫలానా తేదీన రమ్మని చెబుతారు. అంతేగాకుండా మనం ఎవరిపైన ఫిర్యాదు ఇచ్చామో వారికి నోటీసులు జారీచేసే అవకాశం ఉంటుంది. కమిషన్ ఆఫీసుకు రాలేనివారు ఒక కార్డు గాని, ఉత్తరం ద్వారా లేదా ఫ్యాక్స్ లేదా ఈ మెయిల్‌నైనా పంపవచ్చు. అలా పంపినప్పుడు వెంటనే కమీషన్ నుండి జవాబు వస్తుంది.సమయం దుర్వినియోగం చేయకుండా దీనిపై స్పందించుటకు ఒక కమిటీ ఉంది. కొన్ని కేసులు కోర్టుద్వారా మాత్రమే పరిష్కారం అయ్యేవి ఉంటాయి. అలా కాకుండా కొన్ని నిస్సారమైన కేసులు ఉంటాయి. అలాంటి కేసులను ఆ కమిటీ తిరస్కరిస్తుంది. ఫిర్యాదు చేసిన కేసులో ఖచ్చితత్వం ఉందని భావించినప్పుడు మాత్రమే కేసును కమిషన్ స్వీకరిస్తుంది.

**కొండ్రు పాల్‌రాజ్, కాకినాడ**

## మాతృ దినోత్సవం

**'మదర్ ఆఫ్ ద గాడ్స్ ' రియాకు నివాళినర్పించే నేపథ్యంలో ఈ ఉత్సవాన్ని మొదటిసారిగా గ్రీసు దేశంలో నిర్వహించారట. 17వ శతాబ్ధంలో ఇంగ్లండులో తల్లులకు గౌరవ పూర్వకంగా 'మదరింగ్ సండే ' పేరిట సెలబ్రేషన్స్ జరిపినట్లు తెలుస్తోంది. సివిల్ వార్ గాయాల స్మృతులను చెరిగిపోయేలా చేసేందుకు 'మదర్స్ ఫ్రెండ్ షిప్ డేస్ ' నిర్వహించింది జర్విస్ 1905లో చనిపోగా ఆమె జ్ఞాపకార్ధం ఆమె కూతురు అన్నా జర్విస్ 'మదర్స్ డే 'ను నిర్వహించాలని బాగా ప్రచారం చేసింది. 1910లో యు.ఎస్.ఎ.లోని వర్జీనియా రాష్ట్రం 'మదర్స్ డే ' గుర్తించిన మొదటి రాష్ట్రం.1914లో అమెరికా అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ ' మదర్స్ డే 'ను అధికారికంగా గుర్తించాడు. ప్రపంచ వ్యాప్తంగా ' మే ' నెల రెండో ఆదివారం నాడు ' మదర్స్ డే ' జరుపుకుంటున్నారు.**

**–బైపురెడ్డి గిరిబాబు,హైదరాబాద్**

# హ్యూమన్ రైట్స్‌పై ఉచిత విద్యా కోర్సు అందిస్తున్న హెచ్.ఆర్.పి.సి. ఆఫ్ ఇండియా సంస్థ


**మెటీరియల్ కోసం రూ.200 చెల్లిస్తే చాలు కోర్సు, ఎగ్జామ్,సర్టిఫికేట్, మెంబర్‌షిప్ ఫ్రీ.**

**జూన్ నెలనుండిఈ కోర్సు ప్రారంభం 10వ తరగతి నుండి పిజి వరకు స్థాయిని బట్టి శిక్షణ తరగతులు .**

హైదరాబాద్,హ్యూమన్ రైట్స్, జూన్ :హ్యూమన్ రైట్స్ పై ఉచిత విద్య కోర్సును జూన్ నెల నుండి తెలుగు రాష్ట్రలలో ఉన్న విద్యార్థులకు, యువతీ,యువకులకు,అసక్తి కలిగిన ప్రతీ ఒక్కరికి (వయస్సుతో సంబంధంలేదు)అందించాలన్నది హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ముఖ్య ఉద్దేశ్యం అని సంస్థ నేషనల్ ఎడ్మినిస్ట్రేటీవ్ డైరెక్టర్ శ్రీమతి మాలతి లత అన్నారు. ఏవిధంగా,ఎక్కడ,ఎప్పుడు,ఎలా ఈ ఎడ్యుకేషన్ ప్రజలకు అందించగలుగుతారని హ్యూమన్ రైట్స్ ప్రతినిధి ప్రశ్నించినప్పుడు ఆమె ఈవిధంగా స్పందించారు. మనదేశంలో హ్యూమన్ రైట్స్ సంస్థలు ఎన్నో ఉన్నాయి. కాని ఏ సంస్థ హ్యూమన్ రైట్స్ కోసం కాని,హ్యూమన్ రైట్స్‌పై అవగాహన కల్పించడం కాని, ఎడ్యుకేషన్ చెప్పడం కాని ఎక్కడ చేసినట్లు దాఖలాలు లేవు.మాకైతే కన్పించలేదు. మన దేశంలో మనదేశం పేరుతో స్థాపించి మన దేశ ప్రజల కొరకు, వారి హక్కుల సాధన కొరకు హక్కులపై అవగాహనతో పాటు ఇప్పుడు ఎడ్యుకేషన్ కూడా కల్పిస్తున్న ఏకైక సంస్థ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా. ఈ సంస్థ ద్వారా ఉచితంగా ప్రతీ ఒక్కరికి హక్కులపై అవగాహన కల్పించడం, ప్రతీ స్కూల్, కాలేజీ, ఇనిస్టిట్యూషన్స్, పి.జి,ఇంజనీరింగ్,లా కాలేజీలలో మా సంస్థ ప్రతినిధులు తమ సొంత ఖర్చుతో వెళ్ళి అసక్తి కలిగినవారికి రాజ్యంగం కల్పించిన హ్యూమన్ రైట్స్‌పై 15రోజులు లేక 30రోజుల కోర్సు ఉచితంగా వారికి అందిస్తారు. ఈ కోర్సు వల్ల మానవ హక్కులు అంటే ఏమిటి...?అవి ఎలా ఏర్పాడ్డాయి,.? మన హక్కులు ఎలా ఉపయోగించుకోవాలి..? మన హక్కులు మనకు, ఎదుటివారికి ఎలా ఉపయోగపడతాయి....? మనకు రాజ్యంగం కల్పించిన హక్కులను ఏవిధంగా కొల్పోతున్నాము...?ఏవిధంగా సాధించుకొవాలి...? ఎలా ప్రశ్నించాలి...? అనే పూర్తి విషయాలు ఈ కోర్సులో పొందుపరిచారు. అయితే ఈ కోర్సు నేర్చుకోవాలనుకున్నావారు కేవలం రూ॥200 వెల చెల్లించాలి.(ఉచితం అని ప్రకటిస్తే ఎవ్వరు అసక్తి చూపరు)ఈ కోర్సు చెప్పేవాళ్ళు తమ సొంత ఖర్చుతో వచ్చి ఉచితంగా చెప్తారు. కాని పుస్తకాలకు అయ్యే ఖర్చును భరించడం వల్ల కోర్సు ఉచితం,ఎగ్జామ్ కండక్ట్ చేయడం ఉచితం,సర్టిఫికేట్ ఉచితం, మాసంస్థలో మెంబర్ షిప్ కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. అసక్తిగలిగి ఈ అవకాశంను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొగలరని ఆశిస్తున్నాను. అని తెలిపారు.

## షేక్ హ్యాండ్ గూరించి మీకు తెలుసా..?

**షేక్‌హ్యాండ్** (కరచలనం) గురించి చాలా మందికి తెలియదు. దీనికోసం తెలిసినవారు బహుశా చాలా తక్కువ మంది. షేక్‌హ్యాండ్ గురించి తెలిసినవారు బాగా చదువుకున్నవారు,కార్పొరేట్ జాబ్స్ చేసేవారు, సాఫ్ట్‌వేర్ కంపెనీస్‌లో పనిచేసేవారు, నేషనల్ లెవల్‌ల్లో బిజినెస్ చేసేవారు,లేక ఇంటన్నేషనల్‌గా ప్రయాణించేవారు,కొంతవరకు పాలిటిక్స్‌లో ఉన్న హైయర్ క్యాడర్‌కి ఈ షేక్‌హ్యాండ్ విలువ దానికున్న గుర్తింపు వీళ్ళకు మాత్రమే తెలుస్తుంది. చాలామంది షేక్‌హ్యాండ్ ఇస్తే పేరుకు చెయ్యిని తగిలిస్తారు. కొంతమంది వేళ్ళు ఇస్తారు. నిజానికి వాళ్ళ షేక్‌హ్యాండ్ గురించి తెలియకపోవడమే కారణం. షేక్‌హ్యాండ్ గురించి ప్రతీఒక్కరు తెలుసుకొవల్సిన విషయం ఏమిటంటే, మీకు సులువుగా అర్థం కావడానికి షేక్‌హ్యాండ్ అనగా ఇద్దరు వ్యక్తులు కలిసి వారు ఏక మనస్సుతో ఇష్టపడి చేయుపనికి ఆమోదం తెలుపుట అని అర్థం. షేక్ హ్యాండ్ ఎలా ఇవ్వాలి అంటే ఇద్దరు వ్యక్తులు వారి రెండు చేతులు గట్టిగా పట్టుకొని ఇష్టాన్ని తెలుపుతూ పైకి క్రిందికి ఊపాలి. అది అసలైన షేక్ హ్యాండ్.



ఒకవేళ షేక్‌హ్యాండ్ ఇచ్చేటప్పుడు సరిగా చేతిని గట్టిగా పట్టుకొలేకపోతే ఆ ఎదుటివారితో పనిచేయుటకు ఇష్టంలేదని భావం, షేక్‌హ్యాండ్ ఇస్తే కేవలం చేతిని ఎదుటివాని చేతులకు తగిలించడానికి ఇస్తే దాని అర్థం ఏమిటంటే నీతో కలిసి పనిచేయుటకు గాని, నీవంటే నాకు ఇష్టంలేదని అర్థం.కాబట్టి తెలియక చాలామంది ఇలా షేక్‌వ్యాండ్ ఇస్తుంటారు. ఇప్పుడు ఈ పత్రిక ద్వారా ఈ విషయాన్ని గ్రహించి షేక్‌హ్యాండ్ ఇవ్వడం నేర్చుకొండి. షేక్‌హ్యాండ్ ఎలా ఇవ్వాలో తెలియక చాలామంది ప్రముఖ వ్యక్తులను దూరంచేసుకున్నవాళ్ళు ఉంటారు. ఉద్యోగం సంపాదించు కొవడానికి వెళ్ళేవారు ఇంటర్వ్యూలో షేక్‌హ్యాండ్ సరిగా ఇవ్వక ఉద్యోగాన్ని పోగొట్టుకున్నవారు అనేకమంది అని టైమ్స్‌జాబ్స్ సర్వేలో తెలిందీ. కాబట్టి షేక్‌హ్యాండ్ మీ జీవితాన్నికి నష్టం కలుగుజేయకుండునట్లు జాగ్రత్తపడండి...!

**–షేక్ సర్ధార్ హుసేన్,కాకినాడ**



# చరిత్ర చెప్పిన సత్యాలు

***మీరు తెలుసుకోవాలని :-*** **థామస్ అల్వా ఎడిసన్, జొహన్నాస్ కెప్లర్ గొప్ప శాస్త్రజ్ఞులు! కారణం వీరి జీవితాలు ప్రజలకు ఆదర్శం కావడానికి ముఖ్య కారణం వారి తగ్గింపు.**

**1.'థామస్ అల్వా ఎడిసన్ '**తన పని మీద తనకున్న నమ్మకమే. ఇరవైనాలుగు గంటల పాటు ఆరకుండా వెలిగే ఎలక్ట్రిక్ బల్బ్‌ని కనుక్కున్నాడు. థామస్ అల్వా ఎడిసన్ మొదటి బల్బ్ మీద చేసిన ప్రయోగం విజయవంతం కాగానే, ప్రజల హర్షధ్వానాల మధ్య దాన్ని నౌకర్‌కిచ్చి భద్రపరచమన్నాడు.....శాశ్వతంగా వుండాల్సిన ఆ బల్బ్‌ని, టెన్షన్‌తో మెట్లెక్కుతూ నౌకరు పొరపాటున క్రింద పడేసి బ్రద్దలు కొట్టాడు. తిరిగి పట్టుదలతో మనందరికి వెలుగును అందించాడు.

**2.జొహన్నాస్ కెప్లర్ (1571-1630) :** ఖగోళంలోని గ్రహాల కదలికలను విస్తృతంగా అధ్యయనం చేసి, గ్రహాలన్ని ఖచ్చితంగా వాటి వాటి కక్ష్యలోనే పరిభ్రమిస్తున్నాయని, అవి కొన్ని నియమిత సూత్రాలకు లోబడి తిరుగుతున్నాయని కనిపెట్టిన ప్రఖ్యాత జర్మన్ ఖగోళ శాస్త్రవేత్త గ్రహాల కదలికలను గూర్చి కెప్లర్ ప్రతిపాదించిన మూడు సూత్రాలు విజ్ఞానశాస్త్రం యొక్క రూపురేఖలను మార్చివేశాయి. ఈనాడు గ్రహాల కదలికలను గూర్చి లెక్కలు కట్టి ముందుగానే చెప్పగల్గుతున్నామంటే అదంతా కెప్లర్ సిద్ధాంతాల ఫలితమే. అంతెందుకు? సూర్యోదయ, సూర్యాస్తమయ సమయాల్ని ముందుగానే లెక్కలు గట్టి చెప్పగల్గుతున్నామంటే అది కూడా కెప్లర్ ప్రతిపాదించిన ఈ గ్రహ కదలికల సూత్రాల వల్లనే సాధ్యమయింది. ఈయన యేసుక్రీస్తు భక్తుడు. ఈయన ఒకానొక పుస్తకంలో "నేను కనుగొన్నవాటిని బట్టి ఎవ్వరూ నన్ను హెచ్చించకూడదు. నా పేరు తగ్గాలి. దేవుడు ఘనత పొందాలి, శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధి వల్ల దేవునికి ఘనతరావాలి. మనుష్యులకు క్షేమాభివృద్ధి కలగాలి " అని వ్రాశాడు. ఎంత గొప్ప శాస్త్రవేత్త అయిన తన్ను తాను తగ్గించుకొవడం వల్ల మనకు ఆదర్శంగా నిలబడగలిగాడు.

**-వానపల్లి రామకృష్ణా,**
**రాజమండ్రి**

# నమ్మలేని నిజం

1.ఎలుక నీళ్ళు త్రాగకుండా ఒంటే కంటే ఎక్కువ కాలం జీవించగలదు.

2.క్రీ.శ1920నుండి 1930 మధ్య చార్లీ చాప్లిన్ బహుశా ప్రపంచంలోకెల్ల పేరొందిన ప్రముఖ వ్యక్తి. చలన చిత్రాలలో హాస్యనటునిగా పేరొందిన ఇతనికి తన స్వస్థలం లండను వెళ్ళినప్పుడు రెండు రోజుల్లో 73,000 ఉత్తరాలు వచ్చాయి.

3.అమెరికా సంయుక్త రాష్ట్రముల ప్రథమ రాష్ట్రపతి జార్జ్ వాషింగ్టన్ కుస్తీలో ఛాంపియన్. అంతేకాదు హైజంప్ క్రీడాకారుడు కూడా.

4.అల్జీరియా రాజు హజ్ అహ్మల్ ప్రపంచంలో విభిన్న దేశాలనుండి తీసుకు వచ్చిన 385 మంది స్త్రీలను వివాహమాడాడు. కాని భాష రాకపోవుట వలన ఏ పత్నితోను మనసారా మాట్లాడలేకపోయాడట, పాపం.

5.జూలియస్ సీజరు తన ఘనవిజయాన్ని ఈ మాటలతో సూచించాడు. -వినీ,విడి,విసీ - నేను వచ్చాను, నేను చూచాను, నేను గెలిచాను.

6.స్వాభావికంగా ఆడవాళ్ళు మగవాళ్ళ కంటె ఎక్కువ నిద్రపోతారట.

**- జయంత్ చంద్రా ఎం.థార్,హైదరాబాద్**

# సూక్తులు :

**1.స్నేహితుడిని నీ దు:ఖ సమయంలోను, యోధుడిని యుద్ధంలోను, భార్యను పేదరికంలోను, గొప్ప వ్యక్తిని అతని వినయంలోను పరీక్షించాలి.**

**2.ఓటమి లేనివాడికి అనుభవం రాదు, అనుభవం లేనివాడికి జ్ఞానం రాదు, గెలిచినప్పుడు పాఠాన్ని స్వీకరించు, ఎలా నిలదొక్కుకున్నావన్నది కావల్సింది. ఓడిపోయి విశ్రాంతి తీసుకుంటు నప్పుడు ఆ ఓటమి నేర్పిన పాఠాన్ని చదువుకో గెలుస్తావు.**

**3.ఎవరికైనా ఉండేది రోజుకు 24గంటలే, గెలిచేవాడు ఆ 24గంటలూ కష్టపడుతుంటాడు. ఓడేవాడు ఆ 24గంటలూ ఎలా కష్టపడలా అని ఆలోచిస్తుంటాడు.**

**4.అంతరాత్మకైనా జవాబిచ్చుకోలేని వాడు మనిషి కాడు. - మహాత్మగాంధీ**




# విద్యార్థి వికాసం - తల్లిపాత్ర

**- శ్రీమతి వి.మాలతి లత, హైదరాబాద్.**

ఇంటి ఇల్లాలు విద్యావంతురాలైతే ఇంటిల్లిపాదికి వెలుగు చూపిస్తుంది. ఆ కుటుంబం వెలుగు వైపు పయనిస్తుంది. అందుకే భారతదేశంలో మహిళల అక్షరాస్యతకు పెద్దపీట వేశారు. ఇప్పుడే కాదు వేదకాలం నుంచి కూడా మహిళకు దక్కిన గౌరవ స్థానం అది. ఏ దేశంలో కూడా మహిళకు ఆ గౌరవం దక్కలేదు. ఒక కుటుంబంలోని స్త్రీ విద్యావంతురాలు అయితే తనకు పుట్టిన బిడ్డలపై మాత్రమే కాకుండా తన చుట్టుప్రక్కల వారిపై కూడా ప్రభావం చూపుతుంది. ఒక స్త్రీ తను ఒక బిడ్డకు జన్మనివ్వబోతుందని తెలిసిన మరుక్షణం నుంచి ఆ బిడ్డపై సహజమైన మమకారం పెంచుకుంటుంది. సమాజంలో గౌరవం దక్కేలా సంస్కారవంతులుగా ఎలా తీర్చిదిద్దాలని ఆలోచిస్తుంది. పెద్దలు చెప్పినట్లుగా సంస్కారాన్ని పెంపొందించే కథలు,రామాయణ,మహాభారత,భాగవతాలు చదువుతూ, ఒకవేళ సంగీతం ఇష్టమైతే మంచి సంగీతం వింటూ,కళలయందు మక్కువైతే ఆయా కళలయందు నైపుణ్యం ప్రదర్శిస్తూ లేదా వాటిని ఆస్వాధిస్తూ బిడ్డను కడుపులో 9నెలలు మోస్తుంది. అమ్మ ఆలోచనల ఫలితంగా కుమారుడు రూపుదిద్దుకుంటాడు ఆ కుమారుడి కోసం తనకు ఇష్టంలేని పదార్థాలు తినడానికైనా,ఎంత అనారోగ్యంగా ఉన్నా కుమారుడి కోసం అన్ని వికారాలను భరిస్తుంది.తన బిడ్డ చిన్ని చిన్ని పాదాలతో కడుపులో తంతుంటే ఆనందం అనుభవిస్తుంది. అన్నీ చేసి చివరకు బిడ్డ కడుపులో అడ్డం తిరిగినా కూడా తన ప్రాణాలను అడ్డుపెట్టి బిడ్డకు జన్మను ఇస్తుంది. ఈ పోరాటంలో తన ప్రాణాలు పోయినా లెక్క చేయదు...అందుకే సృష్టికర్త బ్రహ్మ కన్నా గొప్పది అమ్మ....ప్రసవ వేదన తరువాత పుట్టిన బిడ్డను చూసుకొని అంతవరకు తను పడ్డ కష్టమంతా మరచిపోతుంది. అందుకే అమ్మ సహృదయ,క్షమాశీలి...పుట్టిన బిడ్డను ఏరోజుకారోజు ఎదుగుతున్న కొద్దీ అపురూపంగా చూసుకుంటుంది. పసిబిడ్డ క్రీడలు ఏవైనా మొట్టమొదట కనబడేది అమ్మకే....ఇక ఆ తల్లి గృహిణి అయితే కుమారుడు గొప్ప అదృష్టవంతుడు... ఆ తల్లిదీ అదృష్టమే... ఎందుకంటే కుమారుడి బోసినవ్వుల అందాన్ని బోర్లాపడ్డా,పాకుతున్నా బుడిబుడి అడుగులు వేసినా, అవన్నీ ఆస్వాదించగలరు. రసికత కలిగిన అమ్మ హృదయమైతే ఛాయాచిత్రాల్లో బంధించి దాచుకో గలదు కూడా....అమ్మ స్తన్యాన్ని తాగి,అమ్మ చెప్పే కబుర్లు వింటూ, అమ్మ చేసే శుశ్రుషలతో కుమారుడు పెరిగి పెద్దవాడై మంచి సంస్కారవంతుడు వివేకవంతుడు అవుతాడు. మాటలు వచ్చిన దగ్గరనుంచి పిల్లలకి అమ్మ చిట్టి చిలకమ్మా, చందమామరావే,చేత వెన్న ముద్ద...అంటూ చిన్ని చిన్ని పద్యాలను చెప్పించి వచ్చీరాని మాటలతో కుమారుడు చెపుతుంటే ఎంతో మురిసిపోతుంది..తన లాలి పాటలతో బిడ్డను నిద్ర పుచ్చుతుంది. ..ఇక అప్పటినుంచి అమ్మ బాధ్యత మొదలవుతుంది. తన పాటలతో,తన మాటలతో,కథలతో, గోరు ముద్దులు తినిపిస్తూ బిడ్డ యొక్క బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుంది...బిడ్డ బంగారు భవిష్యత్తు తన భుజ స్కందాలపై వేసుకొని ఆనందంగా ఈ బాధ్యతను నిర్వహించే ప్రయత్నం చేస్తుంది. తప్పు చేస్తే దండిస్తుంది. ..ఒప్పుచేస్తే మెచ్చుకుంటుంది. బిడ్డను ప్రోత్సహిస్తుంది. బిడ్డ ఆనందం తనదిగా భావించి తానూ సంతోషిస్తుంది. అనారోగ్యంగా ఉంటే విలవిల లాడుతుంది. అలిగితే బుజ్జగించి అతక తీరుస్తుంది. మంచికి,చెడుకి విచక్షణ తెలియజేస్తుంది. అప్పుడే కుమారుడు సంస్కారవంతుడు అవుతాడు. లేదా సంస్కారహీనుడు అవుతాడు. అంతా అమ్మ చేతుల్లోనే ఉంది.అందుకే బిడ్డకి తొలి గురువు అమ్మ..ఆ తర్వాతే నాన్న. నేటి తరం తల్లులు పిల్లలకు నెలలు నిండకుండానే సెల్‌ఫోన్లు అలవాటు చేస్తున్నారు..ఏమంటే ఫోన్‌లో రైమ్స్‌పెడితే కానీ నిద్రపోరు..ఫోన్ పక్కకు తీస్తే ఏడుస్తారు. వీడియోలు ఓపెన్ చేసి చూస్తారు. లాంటి మాటలు తల్లులు చాలా గొప్పగా చెప్తారు.. అనర్థాలు అని తెలిసినా కూడా మానరు.. ఇలా పెరిగిన పిల్లలలో అసహనం చాలా ఎక్కువ ఉంటుంది.స్వార్థంగా ఆలోచించే తత్వం అలవడుతుంది..మొండితనం,అనుకున్నది చేసెయ్యాలనే మొండి పట్టుదల (అది మంచి కానీ,చెడు కానీ)చాలా ఎక్కువ ఉంటుంది. వీరు ఎలాంటి ఒత్తిడిని తట్టుకోలేరు విపరీతంగా ఆలోచిస్తారు. వీళ్ళే సంఘ విద్రోహశక్తులుగా మారే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి...పిల్లలు పెద్దలను అనుకరిస్తూ ఉంటారు. పెద్దలు ఏది చేస్తే పిల్లలు అదే చేస్తారు. మన సంస్కారమే పిల్లలకి అబ్బేది. అందుకే తల్లిగా నేటి తరం మహిళ కత్తి మీద సాము చేయవలసివస్తుంది. ఇది మహిళలకు చాలా పెద్ద పరీక్ష. పిల్లలతో గడిపే సమయంలేక వారికిచెప్పే పెద్దవారు ఇంట్లో లేక పిల్లలు నష్టపోతున్నారు.

# వరల్డ్ రెడ్ క్రాస్ డే




హెన్రీ డ్యూనన్ట్ అనే స్విట్జర్లండు దేశస్తునిచే 1864లో ఈ సంస్థ స్థాపించబడింది ఇటలీ,ఆస్ట్రియాల మధ్య జరిగిన యుద్ధంలో క్షతగ్రాతులైన వారిని చూసి బాధపడి డ్యూనన్ట్ ఈ సేవా సంస్థను నెలకొల్పాడు. స్విట్జర్లండు జండాలో ఎర్రని బ్యాక్ గ్రౌండ్‌లో తెల్లని క్రాస్ ఉంటుంది. దానిని తారుమారు చేసి తెల్లని బ్యాక్ గ్రౌండ్‌లో ఎర్రని క్రాస్‌ను ఏర్పరచాడు. 8-5-1812న జన్మించిన హెన్రీ డ్యూనన్ లు గౌరవార్థం ప్రతి సంవత్సరం మే 8న ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం జరుపుకుంటారు. 1901లో ఈయనకు నోబెల్ బహుమతి లభించింది.

శారద యేల్చురి,కాకినాడ

# సింగినాదం - జీలకర్ర

సింగినాదం – జీలకర్ర అనే వాక్యాన్ని ఈవేళ 'ఆ' ! మరేం పరవాలేదు అనే వ్యతిరేక ధోరణిలో ప్రయోగిస్తున్నారు. ఇది విపరీతధోరణి అవుతుంది. 'శృంగనాదం – జీలకర్ర అన్నది మొట్టమొదటలో పుట్టిన వాక్యం. పూర్వం జీలకర్ర మన పంటకాదు. కాబట్టి విదేశాల నుండి దిగుమతి చేసుకొనేవారు. అప్పట్లో, మన దేశంలో ప్రయాణ సౌకర్యాలుగా ఓడలూ,నావలూ విరివిగా ఉండేవి. జీలకర్ర ఆ విధంగా నీటి మీద తరలింపబడి తూ॥గో॥ జిల్లా ,కాకినాడ మొదలైన రేవులకు వచ్చేది. అక్కడ నుండి నావల మీద నదుల్లో ప్రయాణిస్తూ ప్రతి ఊరిలోనూ ఆగేవి. వ్యాపారులు పెద్దగా శృంగనాదం చేసేవారు. ! వెంటనే జీలకర్ర వచ్చింది. అని గబగబా రేవుల దగ్గరకు వెళ్ళి కొని తెచ్చుకునేవారు. నాటి నుండి శృంగనాదం విన్న వెంటనే జీలకర్ర అని అందరూ అనుకొనే వాక్యం క్రమక్రమంగా అర్ధవిపరిణామం పొందుతూ, వ్యతిరేక ధోరణిగా ప్రయుక్తం అవుతోంది. అయితే ఈ వ్యతిరేక భావన మంచిది కాదని పెద్దలు ఇలా ఉపదేశించారు.

**ప్రాజ్ఞోపదిష్ట మార్గేణ సర్వేయాంతు గుణాన్వితా:**
**వ్యతిరేకేణ కిం భూయాదితిచింతా విపత్కరీ ॥**

పెద్దలు నడిచిన మార్గంలో తరువాత తరాల వారు కూడా నడవడం శ్రేయస్కరం లేదంటే... అది మనకు తెలియకుండానే ఆపదలు తెచ్చి పెడుతుంది. ముందుతరాలవారి మార్గంలో నడవడమనే సంప్రదాయాన్ని విచ్ఛిన్నం చెయ్యడం వల్ల నష్టమే కాని, లాభం చేకూరదు. రామాయణంలో రావణాసురుడి మనసు మార్చాలని ప్రయత్నించారు. కాని ఎవ్వరి మాటలనూ లెక్కచేయలేదు. రావణుడు. తత్ఫలితంగా ఏం మిగిలింది.? కుమారులను, సోదరులను అందరినీ కోల్పోయాడు. లంక నాశనానికి కారకుడుయ్యాడు. మాహాభారతంలో దుర్యోధనుడికి ఎవరు ఎన్ని మాటలు చెప్పినా, వాటిని పెడచెవిన పెట్టి, మనకేం కాదులే, అని విర్రవీగాడు. చివరకు వంశనాశనం జరిగింది. పురాణాలలో, ఇతిహాసాలలో ఇటువంటివారు కోకొల్లలు. వీరికి ఎవరు మంచి చెప్పినా, దానిని తేలికగా తీసుకుని, ఆ ! మనకేం కాదులే! ఇదంతా సింగినాదం జీలకర్ర అన్నచందంగా ప్రవర్తించారు. అగ్ని తన ప్రభావాన్ని వెంటనే చూపుతుంది. ముట్టుకొన్న వెంటనే కాలుతుంది. అయితే ఈ అలవాట్ల వల్ల కలిగే దుష్ప్రభావం మాత్రం చాలా కాలం తరువాత తెలుస్తుంది. కొన్ని యాంటీబయోటిక్స్ వల్ల కాలాంతరంలో కిడ్నీలు పాడవుతాయి. ధూమపానం వల్ల కాలాంతరంలో ఊపిరితిత్తులు చెడిపోతాయి. కదా! మన పెద్దల మాటలలోని అంతర్యం నెమ్మది మీద తెలుస్తుంది. అంతే. సింగినాదం కాదూ! పెద్దల మాటల్ని వ్యతిరేకించడమంటే, మద్యం సేవించడమూ,పొగత్రాగడమూ వంటివే కదా. జాగ్రత్త.....!


**గెడ్డం కిషోర్ కుమార్ ,దవిళేశ్వరం**

# కాలుష్య నియంత్రణ - సమాచార హక్కు

నగర శివారు ప్రాంతాల్లోని పరిశ్రమలు, వాలి నుంచి వెలువడే కాలుష్యకారకాలు, నియంత్రణకు అమలుచేస్తున్న విధానాలు గురించి ప్రతి పరిశ్రమ బయట బోర్డు పెట్టేలా చర్యలు తీసుకోవాలి. పరిశ్రమలు ఏయే ఉత్పత్తులు చేయడానికి అనుమతులు తీసుకున్నారు. వాటి నుంచి విడుదల అవుతున్న వ్యర్థాల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలు, పీసీబీ అధికారులు నిర్వహిస్తున్న తనిఖీలకు సంబందించిన సమాచారాన్ని అందరికీ తెలుసుకోవడానికి వీలుగా వెబ్‌సైట్‌లో ఉంచాలి. అనుమతులు ఇచ్చారు అనే విషయాలను ప్రకటించాలి. పరిశ్రమల మీద వచ్చే ఫిర్యాదులు, వాటి మీద తీసుకుంటున్న చర్యలను కూడా పీసీబీ ప్రకటించాలి. పరిశ్రమల అనుమతులు – పీసీబీ తనిఖీలు – కాలుష్యనియంత్రణ విషయంలో పాటిస్తున్న నిబంధనలను అందరికీ తెలిసేలా పారదర్మకత తోపాటుగా, జవాబుదారీతనం పెరుగుతుంది. కాలుష్యనియంత్రణ పటిష్టంగా అమలవుతుంది.



**మేక సంతోష్ కుమార్**



# మానవహక్కులు ఎలా ఏర్పడ్డాయి?

# మానవ హక్కులు 30

## - ఇవే...ప్రాథమిక హక్కులు

**హక్కు అనగా స్వేచ్ఛ,లేక అధికారం** ఒక వ్యక్తి తను పుట్టిన దేశంలో హక్కు కలిగివుంటాడు. భూమి మీద పుట్టిన ప్రతీ వ్యక్తికి హక్కులు ఉన్నాయి. ముఖ్యంగా మానవుడు ప్రాథమికంగా కొల్పోతున్న హక్కులు దాదాపు 30. ఈ మానవహక్కులు మనకు సంక్రమించక ముందు పూర్వం ఎంతో మంది స్త్రీలు,పురుషులు హక్కులు,స్వేచ్ఛ కోసం పోరాడి తమ ప్రాణాలు కొల్పోయారు. వేల సంవత్సరాల పాటు ఈ పోరాటం కొనసాగింది,ఇప్పటికీ కొనసాగుతోంది. మానవచరిత్రలోనే అత్యంత భయంకరమైన రెండో ప్రపంచయుద్ధం తర్వాతనే, ప్రపంచంలోని ముఖ్యదేశాలు మానవహక్కుల ఆవశ్యకతను గుర్తించి వాటికి రూపకల్పన చేయాలని తలచాయి. అలా మానవహక్కులు పత్రం రూపుదిద్దుకుంది. ఎన్నో ఏళ్ళుగా కలగంటున్న స్వప్నం సాకారమయ్యింది. ఈ హక్కుల పత్రమే ' సార్వజనీన మానవహక్కుల ప్రకటనగా ఖ్యాతి పొందింది. ఈ మానవహక్కుల ప్రకటన ద్వారా మనిషికి 30హక్కులు సంక్రమించాయి. ఈ హక్కులు భూమిపై పుట్టిన ప్రతీ ఒక్కరికి చెందుతాయి. ఈ మానవహక్కుల పత్రంలో మొదటి హక్కుగా ప్రతి వ్యక్తికి పుట్టుకతోనే స్వేచ్ఛ,మానవత్వం సిద్ధించాయి. ప్రతి ఒక్కరికీ సొంత ఆలోచనలు, భావాలు ఉన్నాయి. అందర్నీ ఒకేలా ఆదరించాలి.

**ప్రపంచంలో మత హక్కును ప్రతిపాథించిన మొట్టమొదటి కింగ్ ' సైరస్ ది గ్రేట్ ' :**

క్రీస్తు పూర్వం 539 సం॥లో ' సైరస్ ది గ్రేట్ 'బాబిలాన్ నగరాన్ని చేజిక్కించుకున్నాక, ఎవరూ ఊహించని విధంగా బానిసలను విడుదలచేసి, వాళ్ళు సొంత ఇళ్ళకి వెళ్ళేలా చర్యలు తీసుకున్నాడు. ముఖ్యంగా తన ప్రజలు తమకు ఇష్టమైన మతాన్ని చేపట్టవచ్చని స్పష్టం చేశాడు. దీని కోసం మట్టితో చేసిన పత్రంపై ముద్రించిన 'సైరస్ సిలిండర్' ప్రతిపాదనలే చరిత్రలో మొట్టమొదటి మానవహక్కుల ప్రకటన.

**మొట్టమొదట మానవహక్కుల గురించి ఆలోచించిన దేశం భారత్ :** మొట్టమొదట మానవహక్కుల గురించి ఆలోచన చేసింది,కృషి చేసిన దేశాలు భారత్,గ్రీస్,రోమ్ మొదలగునవి. వీటి ప్రభావంతో పలు ప్రముఖ

మార్పులు చోటు చేసుకున్నాయి. అవి **క్రీ॥శ 1215లో**: ది మాగ్న కార్ట - ప్రజలకు నూతన హక్కులు కల్పించి, రాజు చట్టానికి బద్ధుడిగా చేయడం.**క్రీ॥శ.1628**: హక్కుల పత్రం-ప్రజల హక్కుల్ని సిద్ధం చేయడం. **క్రీ॥శ 1776లో:**అమెరికా సంయుక్త రాష్ట్రాల స్వాతంత్ర్య ప్రకటన జీవించే హక్కు,స్వేచ్ఛ, ఆనందంగా బ్రతకడం. **క్రీ॥శ1789లో:** పౌరుల,హక్కుల ప్రకటన: చట్టం దృష్టిలో పౌరులందరూ సమానమని ఫ్రాన్స్ ప్రకటించింది. **క్రీ॥శ.1948లో:** సార్వజనీన మానవహక్కుల ప్రకటన: ప్రతి మానవునికి సంక్రమించిన 30 హక్కులను ప్రప్రథమంగా ముద్రించిన పత్రం.

**ఐక్యరాజ్య సమితి స్థాపన - మానవహక్కులకు పునాది:** రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో లక్షలమంది ప్రజలు తమ ప్రాణాలు కోల్పోయారు. యుద్ధంలో మరణించినవారికి తోడు మరెంతోమంది అమాయక ప్రజలు నాజీల దురహంకారానికి బలయ్యారు. క్రీ॥శ.1945లో రెండో ప్రపంచ యుద్ధం ముగిశాక, ఆ యుద్ధంలో విజయం సాధించిన దేశాలు సమావేశమయ్యాయి. ఆ సమావేశంలో ప్రజలు మరోమారు ఇటువంటి యుద్ధాల బారిన దారుణ మారణకాండకు, ఊచకోతకు గురికాకుండా చూడాలని నిర్ణయించుకున్నాయి. దాని ఫలితంగానే ఐక్యరాజ్యసమితి ఉద్భవించింది. ఈ సంస్థ ద్వారా మానవహక్కులు, శాంతి కాపాడాలని నిశ్చయించుకున్నాయి. ఐక్యరాజ్యసమితిని స్థాపించాక 'సార్వజనీన మానవ హక్కుల ప్రకటన పత్రం రూపు దిద్దుకుంది. ఇదే మొట్ట మొదటి సార్వజనీన మానవహక్కుల ప్రతి. సార్వజనీన మానవహక్కుల ప్రతిని రూపొందించిన కమిటీకి సారథ్యం వహించిన మహిళ ఎలినార్ రూజ్‌వెల్ట్ 'ఈ హక్కులు ప్రతి ఒక్కరికీ సంక్రమిస్తాయని ప్రకటించారు. ఐక్యరా జ్యసమితి మానవహక్కుల అమలు, పరిరక్షణకు మరికొన్ని అడుగులు ముందుకు వేసింది. దీనిపై చర్యలు తీసుకుంది. వాటిలో ఒకటి అంతర్జాతీయ చట్టాలను రూపొందించడం. అయితే ఈ ప్రక్రియ అమలుకు 20సం॥రాలు పట్టింది. అంతర్జాతీయ చట్టాల ఒడంబడికపై సంతకం చేసిన అన్ని దేశాలలో మరియు ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలలో ఈ చట్టాలు,మానవహక్కులు అమలౌతాయని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. దీని ఫలితంగా ఎన్నో దేశాలలో 'సార్వజనీన మానవహక్కులు ప్రకటన పత్రంలోని' హక్కులను ఆయాదేశాలు తమ చట్టాలలో పొందిపరిచాయి.



**తాళ్ళూరి ప్రసన్న కుమార్**

**మొట్టమొదట మానవహక్కులను ప్రతిపాదించిన సం॥రం క్రీ॥శ.1948 :-** సార్వజనీన మానవహక్కుల ప్రకటనలోని 30 హక్కులను తొలుత 1948 సంవత్సరంలో ప్రచురించారు. ముద్రించిన పత్రులకు ఐక్యరాజ్య సమితి తన సభ్యదేశాలకు పంపి ఆయ దేశాలు పంపిణీ చెయ్యాలని కోరింది. 30 హక్కుల గురించి అందరికీ తెలియపరచాలని సూచించింది. తద్వారా ప్రజలలో ఈ ప్రకటనపై అవగాహన పెరిగితే మేలైన,శాంతియుతమైన ప్రపంచం సాధ్యమవుతుందని ఐక్యరాజ్యసమితి పేర్కొంది.

**ఐక్యరాజ్యసమితి ప్రతిపాదించి ప్రకటించిన మానవహక్కులు 30 అవి:- వివక్ష చూపవద్దు జీవించేహక్కు, బానిసత్వం లేదు, హింసకు, వేధింపులకు తావులేదు, ఎక్కడికైన స్వేచ్ఛగా వెళ్ళే హక్కు, చట్టం ముందు అందరం సమానవే, చట్టం మన మానవహక్కులను పరిరక్షిస్తుంది, ఎవరినీ నిర్భంధించకూడదు, విచారణ హక్కు, ఏకాంతంగా జీవించే హక్కు, స్వేచ్ఛగా విహరించే హక్కు, భద్రంగా జీవించే ప్రదేశాన్ని కలిగి ఉండే హక్కు, జాతీయతను కలిగి ఉండడం, వివాహం - కుటుంబహక్కు, సొంత వస్తువులపై హక్కు, భావ స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రజలు సభలు, సమావేశాలు నిర్వహించుకునే హక్కు, ప్రజాస్వామ్య హక్కు, సాంఘిక భద్రత, కార్మికుల హక్కులు, ఆదుకునే హక్కు, అందరికీ ఆహారం, నివాసం, విద్యా హక్కు, కాపీరైట్, మేలైన స్వేఛ్ఛా ప్రపంచం, బాధ్యత, ఎవరూ దూరం చెయ్యలేదు.**

# మానవతా మూర్తులను వేదించవద్దు సుప్రీం కోర్టు



**ప్రమాద బాధితులను రక్షించేవారిని ప్రోత్సహించండి**

**విచారణ కోసం వారిని పదే పదే పిలువవద్దు**

**అన్ని ఆస్పత్రిలో బోర్డులు ఏర్పాటుచేయండి**

**రాష్ట్రలకు లేఖ రాసిన కేంద్ర ప్రభుత్వం**

హ్యూమన్ రైట్స్,హైదరాబాద్, జూన్ నెల:- మానవతా మూర్తులను వేదించవద్దు అని సుప్రీం కోర్టు తెలిపింది. నిజానికి ఈ న్యూస్ కొంచెం పాతదైన ఇప్పుడున్న పరిస్థితులలో సుప్రీం కోర్టు మార్గదర్శకాలు మాత్రము ఎప్పటికి మనిషి మనుగడకు అవసరమైనవే. ప్రమాదం జరిగిన వెంటనే మానవతాదృక్పందంతో స్పందించి బాదితులను కాపాడేవారికి అండగా నిలవాలని కేంద్రప్రభుత్వానికి సుప్రీం కోర్టు సూచించింది. ఈ క్రమంలో హాస్పిటల్‌కు తీసుకుని వచ్చే మానవతామూర్తులను వేదింపులకు గురిచేయవద్దంటూ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం లేఖ రాసింది. సంఘటనకు సమీపంగా ఉన్నవారు ప్రత్యేక సాక్షులు,మానవతామూర్తులను ప్రమాద సంఘటనల కేసుల్లో ఇబ్బందులకు గురిచేయవద్దని గతంలో చెప్పినా ఆస్పత్రులు మొదలు విచారణాధికారుల వరకు వివిధ దశలలో వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని కేసులు నమోదు అవుతున్నాయి. ఆయా వ్యాజ్యాలపై తాజాగా ఇచ్చిన తీర్పులో సుప్రీం కోర్టు పలు మార్గదర్శకాలను ఇచ్చింది. ఈ క్రమంలో కేంద్ర ఉపరితల రవాణా శాఖ ఆ వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలకు పంపింది. ఆ మార్గదర్శకాలు ఇలా ఉన్నాయి....

1.బాధితులను ఆస్పత్రికి తీసుకొని వచ్చిన తరువాత మానవతామూర్తులను వెళ్ళకుండా నియంత్రించవద్దు. చిరునామా ఇచ్చిన తరువాత వారు వెళ్ళేందుకు అనుమతించాలి.

2.బాదితులను తీసుకొని వచ్చిన వ్యక్తి రసీదు అడిగితే నిర్ణీత నమూనాలో ఇవ్వాలి.ఆ నమూనా ఎలా ఉండాలి అనేది రాష్ట్ర ప్రభుత్వాలు ఖరారు చేయాలి.

3.చొరవచూపి బాధితుల ప్రాణ రక్షణకు సహకరించినవారికి రివార్డులు, లేక అవార్డులు ఇవ్వాలి.

4.బాధితుల సమాచారాన్ని ఫోన్‌లో చెప్పినవారి వ్యక్తిగత వివరాల కోసం ఒత్తిడి చేయవద్దు. మెడికో లీగల్ కేసుల్లో కూడా బాధితుల సమాచారాన్ని ఆయా ప్రతుల్లో నమోదు చేయాలా..? వద్దా..?ఇచ్ఛికంగానే ఉండాలి.

5.ప్రత్యక్ష సాక్షిని గాని, మానవతామూర్తుని గాని విచారణకు సహాకరించడానికి ముందుకు వచ్చిన పక్షంలో వారిని పదే పదే విచారణకు పిలిపించవద్దు కేసు మొత్తం మీద ఒక్క సారి మాత్రమే విచారించాలి.

6.వారు విచారణకు ప్రత్యక్షంగా హాజరయ్యే పరిస్థితులలో,లేనిపక్షంలో దృశ్య సమావేశం(వీడియో కాన్ఫరెన్స్) ద్వారా ఆ ప్రక్రియ నిర్వహించాలి. ఆయా ఏర్పాట్లు ప్రభుత్వాలే చేయాలి.

**7.సివిల్,క్రిమినల్ కేసుల్లో వారిని బాధ్యులుగా చేయవద్దు. బాదితులను ఆస్పత్రులకు తీసుకొచ్చిన వారిని రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని ఒత్తిడిచేయకూడదు.**

8.ప్రమాద బాదితులకు చికిత్స అందించే విషయంలో నిర్లక్ష్యం వహించినా, నిరాకరించినా.....వృత్తిపరమైన దుష్ప్రరివర్తనగా పరిగణించిఅలాంటి వైద్యులపై చర్యలు తీసుకోవాలి.

9.ఈ మార్గదర్శకాలను ప్రైవేట్,ప్రభుత్వ ఆస్పత్రులల్లో అందరికి కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలి.

**నక్కా నాగేంద్ర ప్రసాద్,రావులపాలెం**

## తెలుగు ప్రథమాలు

1.శాసనాలలో తొలి తెలుగు పదం : నాగబు, 2. తొలి పూర్తి తెలుగు శాసనం: రేనాటి చోడులది,3.తొలి తెలుగు కవి : నన్నయ,4.తొలి తెలుగు ప్రబంధము : మనుచరిత్రము,5.తొలి తెలుగు నవల : రాజశేఖర చరిత్రము,6.తొలి తెలుగు కవయిత్రి:తాళ్ళపాక తిమ్మక్క,7,తొలితెలుగు గణిత గ్రంథము: గణితసార సంగ్రహము. 8.తొలి తెలుగు ఛందవాస్త్రము: కవి జనాశ్రయము, 9.తొలి తెలుగు శతకము : వృషాధిపశతకము,10.తొలి తెలుగు శృంగారకవయిత్రి: ముద్దుపళని, 11.తొలి తెలుగు కథానిక : దిద్దుబాటు, 12.తొలితెలుగు జంటకవులు: నంది మల్లయ,ఘంట సింగన, 13.తొలి తెలుగు పురాణానువాదము: మార్కండేయ పురాణము,14.తొలి తెలుగు ఉదాహరణకావ్యము : బసవోదాహరణము,15.తొలి తెలుగు పత్రిక : సత్యదూత,16.తొలి తెలుగు నీతి శతకము: సుమతీ శతకము, 17.తొలి తెలుగు సాంఘీక నాటకము: నందకరాజ్యం,18.తొలి తెలుగు పద్యం (శాసనాలలో) :తరువోజ, 19.తొలితెలుగు పద్యశాసనము : అద్దంకి శాసనము, 20.తొలి తెలుగు ధర్మశాస్త్రము : విజ్ఞానేశ్వరీయము,21.తొలి తెలుగు పరిశోధనా వాఙ్మయ గ్రంథము: సకల నీతి సమ్మతము,22.తొలి తెలుగు వ్యావహారిక నాటకము :కన్యాశుల్కము. 23.తొలి తెలుగు కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి : ఆంధ్రుల సాంఘీక చరిత్ర, 24.తొలితెలుగు ఖరాన్ చిలుకూరి నారాయణరావు, 25.తొలి తెలుగు వ్యావహారికభాషా వచన గ్రంథం: హితసూచని (1853)–స్వామినేని ముద్దునరసింహంనాయుడు(1792–1853). 26.తోలితెలుగు ఉర్దూ: తెలుగు నిఘంటువూ ఐ.కొండలరావు 1938.

**పి. బాలసుందర్,చెన్నై**

# మానవ హక్కులు - రాజ్యాంగం కల్పించిన వరం

- కొప్పుల విజయ్‌కుమాం

కడప,హ్యూమన్ రైట్స్, జూన్ నెల : సమాజంలో మానవులకు ఉన్న హక్కులు రాజ్యాంగం కల్పించిన వరం, వాటిని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. మానవ హక్కుల ఉద్యమం 1970లో పశ్చిమ ఐరోపాలోని మాజీ సమాజ వాదులతో, ప్రధానంగా ఐక్యరాజ్యసమితి, లాటిన్ అమెరికాల తోడ్పాటుతో ప్రారంభమైంది. ఎన్నో మానవ హక్కుల సంస్థలు మానవ హక్కుల పరిరక్షణ భాధ్యత కల్గిన వివిధ యుఎన్ సంస్థలతో పర్యవేక్షక హోదా కలిగి ఉంటాయి. మానవ హక్కులపై 1950 నుండి యూరోపియన్ సమావేశం యూరోప్‌లో మానవ హక్కులు, ప్రాథమిక స్వేచ్ఛలను అందించింది. సమాజంలో ఎక్కడ చూసినా, అడుగడుగునా హ్యక్కుల ఉల్లంఘన జరుగుతూనే ఉంది. చాలామంది అధికారులు, ప్రజా ప్రతినిధులు వారి వారి స్వార్ధ ప్రయోజనాల కోసం నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందకుండా మానవ హక్కులను కాలరాస్తున్నారు. క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతూనే ఉన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కొన్ని ప్రాథమిక హుక్కులను కల్పించింది. ప్రాథమిక హక్కులను అమెరికా దేశం రాజ్యాంగం నుంచి స్వీకరించారు. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో 3వ భాగంలో ఆర్టికల్ 12-35 వరకు పొందుపరిచారు. భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులను 6 రకాలుగా విభజించింది. అవి :ప్రాథమిక హక్కులు :1). సమానత్వపు హక్కు : సమానత్వపు హక్కు ఆర్టికల్ ఆర్టికల్ 14-18 ప్రకారం ప్రసాదించబడింది. ఈ హక్కు చాలా ప్రధానమైనది. 14వ ఆర్టికల్ చట్టం ముందు అందరూ సమానులే అని, కుల, మత, వర్గ, వర్ణ, లింగ ఉండకూడదు అని ఈ ఆర్టికల్ వివరిస్తుంది. 15వ ఆర్టికల్ ప్రకారం పౌరులు పబ్లిక్ ప్రదేశాలైన పార్కులు, మ్యూజియంలు, బావులు, దేవాలయాలు, సినిమా హాల్లు లాంటి చోట్ల ప్రవేశించుటకు సమాన హక్కులు కలిగి ఉన్నారు అని చెబుతుంది. 16 ఆర్టికల్ ప్రకారం ఉద్యోగాలు పొందేందుకు ప్రభుత్వాలు పౌరులందరికీ సమాన అవకాశాలు కల్పించే హక్కు. ఇందులో ప్రభుత్వాలు ఎటువంటి వివక్షలు చూపరాదు. 17వ ఆర్టికల్ ప్రకారం అంటరానితనం నేరం అని చెబుతుంది. అంటరానితనాన్ని ఎవరైనా అవలంబిస్తుంటే చట్టం ప్రకారం శిక్షార్హులు. 18వ ఆర్టికల్ ప్రకారం బిరుదుల నిషేదాల గురించి వివరిస్తుంది. భారత రత్న, పద్మ విభూషన్ లాంటి వాటిని పొందిన వారు వీటిని గౌరవాలుగా పరిగణించచ్చు గాని, బిరుదులుగా పరిగణించకూడదు. 1995 డిశంబర్ 15న సూప్రీం కోర్టు ఇలాంటి బిరుదులను నిలుపుదల చేసింది. 2). స్వాతంత్ర్యపు హక్కు : ఈ హక్కు ఆర్టికల్ 19-22 వరకు పొందుపరిచి ఉంది. వాక్ స్వాతంత్ర్యపు హక్కు, సమావేశాలకు హాజరయ్యే హక్కు, సంస్థలు, సొసైటీలు స్థాపించే హక్కు, దేశంలో ఎక్కడైనా సంచరించే హక్కు, కలిగి ఉంటుంది. ఆర్టికల్ 20 ప్రకారం ప్రాణాలు కాపాడే, కాపాడుకునే హక్కును రాజ్యాంగం కల్పిస్తుంది. ఆర్టికల్ 21 ప్రకారం ఏ పౌరుడూ తన స్వేచ్ఛను, జీవితాన్ని కోల్పోయే హక్కు కలిగిలేదు. 3). పీడనాన్ని నిరోదించే హక్కు : ఆర్టికల్ 23-24 గురించి వివరిస్తుంది. కట్టు బానిసత్వం, బాలకార్మిక విధాలనాలను నిషేదించింది. 14 సంవత్సరాలలోపు పిల్లలు కర్మాగారాలలో, గనులలో అపాయకరమైన పనులు చేయించుట నిషేదం.4). మత స్వాతంత్ర్యపు హక్కు : ఆర్టికల్ 25-28 వరకు వివరిస్తుంది. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలోని అన్ని మతాలు సమానమే. ఏ మతమూ ఇతర మతాలపై ప్రాధాన్యతను కలిగి లేదు. 5). సాంస్కృతిక, విధ్యా విషయపు హక్కు : ఆర్టికల్ 29-30 ప్రకారం మైనార్టీలకు కొన్ని హక్కులు ఇవ్వబడినవి. మైనార్టీలు మతం, భాష, సంస్కృతిని రక్షించుకొనుటకు మైనార్టీ సంస్థలు స్థాపించుకోవచ్చును.

6). రాజ్యాంగ పరిహారపు హక్కు : ఆర్టికల్ 32-35 ప్రకారం ప్రాథమిక హక్కులకు ఏమాత్రం భంగం కల్గినా రాజ్యాంగ పరిహారపు హక్కును కోరుతూ న్యాయాస్థానాలను ఆశ్రయించవచ్చు. రాజ్యాంగ పరిహారపు హక్కు అనేది రాజ్యాంగానికి హృదయం లాంటిది. కాబట్టి ప్రతి వ్యక్తి మొదట తమకున్న ప్రాథమిక హక్కులను ఖచ్చితంగా తెలుసుకోవాలి. తర్వాత సంచికలో న్యాయస్థానాలు కల్పించిన రిట్‌లను వాటి ఉపయోగాలను గురించి తెలుసుకుందాం...

## సహాయానికై అత్యవసర నెంబర్లు

**రైల్వే-139, వైద్య సేవలు-104,టెలికాం సేవలు -198, విద్యుత్ సేవలు -18004250028,అగ్నిమాపక సేవలు -101,శాంతి భద్రతలు -1090,ఈవ్ టీజింగ్ -1091,వ్యవసాయం సమాచారం-18001801551,తపాలా భీమా -18001805232, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇబ్బందులు-155361,ఓటు నమోదు కొరకు 1950,పిల్లల వేదింపులు (6 టు14)1098, ఉపాధి హామి పథకం-18002004455, ఆర్.టి.సి-18002004599, మీసేవ-1100,పోలీస్-100, అత్యవసర వైద్య సేవలు 108,**

### విదేశాల్లో మీవాళ్ళకు కష్టాలు ఎదురైతే.. సంప్రదించాల్సిన అత్యవసర నెంబర్లు

**వివిధ దేశాల్లో కష్టాల్లో చిక్కుకున్న వలస కార్మికుల పక్షాన భారత దేశంలో వారి బంధువులు ఢిల్లీలోని టోల్ ఫ్రీ నెంబర్:-1800-11-3090.హాట్ లైన్ నెంబర్ +91-11-40503090,హైదరాబాద్లోని 'ప్రవాసిమిత్ర'హెల్ప్‌లైన్ నెంబర్ +919394422622,కు గని కాల్ చేయవచ్చు. తెలంగాణావారు టి-ఎన్నారై విభాగం నెంబర్ +919440854433కు, ఆంధ్రప్రదేశ్ వారు ఏపి ఎన్నారై విభాగం నంబర్+919705906976కు ఫోన్ చేయవచ్చు. -తాండ్ర కిరణ్, వరంగల్**

# మేజర్ల ప్రేమ పెళ్ళిళ్ళకు ఆధారాలుంటే కేసులొద్దు



తిరుపతి,హ్యూమన్ రైట్స్, జూన్ నెల : కుల,మతాంతర వివాహాలు చేసుకునే ప్రేమికులపై కేసు నమోదు విషయంలో ఉమ్మడి హైకోర్టు కీలక తీర్పును విడుదల చేసింది. మేజర్లేయిన ప్రేమికుల పెళ్ళిళ్ళలకు తగిన ఆధారాలు చూపిస్తే వారిపై కేసులు నమోదు చేయడానికి వీల్లేదని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రేమికులను,తల్లితండ్రులు గాని, పోలీసులు వేధింపులకు గురి చేయవద్దని సూచించింది. ప్రేమ పెళ్ళిళ్ళ వెనుక, ఒత్తిడి,వేధింపు,భయం బెదిరింపు,ప్రలోభం మత్తు మందు ఇవ్వడం వంటివి నిర్దిష్ట కారణాలు ఉన్నట్లు తెలితేనే కేసులు నమోదు చేయమని స్పష్టం చేసింది. ఈ ఆదేశాలను పోలీసులందరికి పంపాలని ఉభయ రాష్ట్రాలలో ఉన్న డిజిపిలకు ఆదేశించింది.

ప్రేమ వివాహాలు,కులమతాంతర వివాహాలు జరిగినప్పుడు కొందరు తల్లితండ్రులు 18వ శతాబ్దంలో ఉన్నట్లు వ్యవహారిస్తున్నారు. ప్రస్తుతం దేశ యువత ఆలోచనలు విస్తృత పరిధిలో ఉంటున్నాయి. కుల మతాంతర వివాహాలు చేసుకోవడానికి వారు వెనుకాడడంలేదు. అందువల్ల యువత వారి దారిలో ముందుకెళ్ళేందుకు సహకరించడం తల్లి తండ్రుల బాధ్యత...హైకోర్టు.

–వి.సి.వెంకటయ్యా, చిత్తూరు

# త్వరలో .. కూలిపోనున్న కాకినాడ జగన్నాథపురం బ్రిడ్జి

## శిధిలావస్థకు చేరుకున్న బ్రిడ్జి ఊగిపోతున్న పట్టించుకోని అధికారులు.

## తగిన సమయంలో స్పందించకపోతే ప్రజల ప్రాణాలు నీటిలో కలిసిపోతాయి.

## వెంటనే చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ నేషనల్ డైరెక్టర్ డి.నాగిరెడ్డి డిమాండ్.

హైదరాబాద్,హ్యూమన్ రైట్స్, జూన్ నెల : త్వరలో కూలిపోనున్న కాకినాడ జగన్నాధపురం బ్రిడ్జి. శిధిలావస్థకు చేరుకున్న తరుణంలో పురాతనమైన ఈ బ్రిడ్జిని వెంటనే తొలగించి క్రొత్త బ్రిడ్జి పనులు పున:ప్రారంభించాలని దీనిపై చర్యలు తీసుకొకపోతే అనేక ప్రాణాలు నీటిలో కలిసిపొతాయని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, హ్యూమన్ రిసోర్స్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ సెల్ నేషనల్ డైరెక్టర్ డి.నాగిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బ్రిడ్జిపై కాకినాడ ప్రజలలో భయందోళన నెలకొందని, గతంలో ఈ విషయాన్ని వై.ఎస్.ఆర్.సి.పి. పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కూడా పాదయాత్రలో భాగంగా ప్రస్తావించడం జరిగింది. అయిన సంబంధిత అధికారులు పట్టించుకొకుండా ఆ విషయాన్ని గాలికి వదిలేసారు. ఇది ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కును హరించినట్లే అని అన్నారు. ఆ బ్రిడ్జిపై తప్పని పరిస్థితులలో దానిపై నుండి ప్రయాణిస్తున్నారు. భయందోళనకు గురిచేస్తున్న బ్రిడ్జిని వెంటనే తొలగించి అదే స్థానంలో క్రొత్త బ్రిడ్జిని పున:నిర్మించడానికి జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు మానవతా దృక్పధంతో ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని స్పందించి వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ అధికారులు తగిన సమయంలోపు స్పందించకపోతే దీనిపై ర్యాలీ,అవసరమైతే నిరాహార ధీక్ష చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

# రాష్ట్ర మానవహక్కుల కమీషన్

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై వుంటుంది. జాతీయ మానవ హక్కు ల కమిషన్‌ని ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై వుంటుంది. జాతీయ మానవ హక్కుల కమిషన్‌ని ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఇష్టాఇష్టాలతో నిమిత్తం లేదు. కానీ మానవ హక్కుల రాష్ట్ర కమీషన్ని ఏర్పాటు చేయడం రాష్ట్ర ప్రభుత్వాల ఇష్టాఇష్టాల పై ముడిపడి వుంది. ఈ చట్టంలోని సెక్షన్ 21. ప్రకారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ని ఏర్పాటు చేయడమైనది. అందుకు చాలా రాష్ట్రాలు మానవ హక్కుల కమిషన్ని ఏర్పాటు చేయలేదు.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, చత్తీస్‌ఘడ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్ము-కాశ్మీర్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, ఒరిస్సా,పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలు ఇప్పటి వరకు ఈ కమిషన్లని ఏర్పాటు చేశాయి. అంటే 15 రాష్ట్రాలు ఇప్పటి వరకు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్లని (మార్చి2006వరకు) ఏర్పాటు చేశాయి.

పులి శ్రీనివాస్ ప్రసాద్,ప్రకాశం జిల్లా

# మానవహక్కుల కమీషన్ విధులు...! ప్రభుత్వేతర మానవహక్కుల సంస్థల ప్రయత్నాలను ప్రోత్సహించడం.

## మానవహక్కుల కమీషన్ విధులు:

కమీషన్ కింద సూచింపడిన విధులన్నింటిని లేక కొన్నింటిని నిర్వహిసుతుంది.

(1) కమీషన్ తనకు తానుగా గాని, లేదా వ్యధ చెందిన బాధితుడు లేక అందుకోసం మరే యితర వ్యక్తి అయినా (లేదా నిర్దేశం మేరకు లేదా న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు)

(ఎ) మానవహక్కుల ఉల్లంఘునపైగాని లేక అది ప్రేరేపింపబడినదనిగాని, లేదా (బి). అటువంటి ఉల్లంఘున నివారించడంలో ప్రభుత్వ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి గురించిగాని సమర్పించిన ఫిర్యాదుపై విచారణ చేయడం.

(2) న్యాయస్థాన పరిధిలో మానవహక్కుల ఉల్లంఘునకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు అటువంటి న్యాయస్థానం అనుమతిపై అటువంటి కార్యవ్యవహారాలలో జోక్యం చేసుకోవడం.

(3) అమలులో ఉన్న ఇతర చట్టాలకు భంగం కలగకుండా, రాష్ట్ర ప్రభుత్వం నియంత్రణలో ఉన్న ఏ కారాగారం లేదా ఇతర సంస్థలలో, వ్యక్తులను చికిత్సకోసం, సంరక్షణకు లేదా సంస్కరణ ప్రయోజనాల కోసం అక్కడ ఉన్న వారి జీవన స్థితిగతుల అధ్యయనానికి నిలిపి ఉంచితే లేదా ఉంచితే వాటి గురించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేయవచ్చు.

(4) రాజ్యాంగం కింద లేక రాజ్యాంగం ద్వారా లేదా ప్రస్తుం అమలులో ఉన్న మరే యితర నియమం ద్వారా అయిన మానవ హక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేయబడిన రక్షణలను సమీక్షించి వాటిని కట్టుదిట్టంగా అమలు చేయడం కోసం అవసరమయ్యే చర్యలు సూచించడం.

(5) ఉగ్రవాదానికి సంబంధించిన నేరాలతో సహా మానవ హక్కులు నిరోధించే చర్యలను సమీక్షించి తగిన ప్రత్యుపాయ చర్యల సిఫారసు చేయడం

(6) మానవహక్కులకు సంబంధించిన ఒప్పందాలను, యితర విదేశ ఉపకరణాలను అధ్యయనం చేసి వాటి అమలు కట్టుదిట్టంగా ఉండటానికి సిఫారసు చేయడం.

(7) మానవ హక్కుల రంగంలో పరిశోధన చేపట్టడం, ప్రోత్సహించడం

(8) సమాజంలోని ప్రజలందరికీ మానవ హక్కుల గురించి తెలియజేయడం, ప్రచురణల ద్వారా, మాధ్యమాల ద్వారా, సదస్సుల ద్వారా, యితర సాధనాల ద్వారా ఈ హక్కులు పరిరక్షించుకొనే విధానాలను తెలియచేయడం.

(9) మానవహక్కుల రంగంలో పనిచేసే ప్రభుత్వేతర సంస్థల ప్రయత్నాలను ప్రోత్సహించడం.

(10) మానవహక్కుల అభివృద్ధికి అవసరమయ్యే యితర విధులను చేపట్టడం.

*–చల్లా శ్రీనివాసరావు, విజయవాడ*



# బాలల హక్కు వారి జన్మ హక్కు

పసితనం మనిషి జీవితంలో ముఖ్యమైన భాగం లేక అపురూపమైన సున్నితమైన ఒక ఘట్టం, ఏదైన దేశ భవిష్యత్తు భావిపౌరులైన పిల్లల స్థితిగతులపై ఆధారపడి ఉంటుందనటంలో ఆశ్చర్యం లేదు. బాలబాలికలు జాతి సంపద, అందువలన బాలలంతా వికసించాలి. బాల్యాన్ని చక్కగా అనుభవించాలి. అది వారి జన్మహక్కు. పిల్లలు పుట్టుకకు, ఆతరువాత వారికి తగిన అవసరతలు,సేవలు అందించడం పెరుగుదలలో,విద్యలో,మనుగడలో అన్ని విధాల తోడ్పడడం, వారి భౌతిక,మానసిక,సామాజిక అభివృద్ధికి సహాయపడటం,దేశంలోని బాలలంతా ఏ అసమానతలు లేకుండా అభివృద్ధి చెందడానికి, కృషిచేయడం మన కర్తవ్యం, లక్ష్యం కావాలి.

_జాతీయ విధానం:_

1.హక్కులు పెద్దలకు మాత్రమే కాదు బాలలకు కూడా ఉన్నాయి. 2.బాలలకు కూడా హక్కులు ఉన్నాయన్న విషయాన్ని తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు గుర్తించాలి. 3.భారత రాజ్యంగంలో కూడా బాలల హక్కుల ఒడంబడికను ఆమోదించి సంతకం చేయడం జరిగింది.

మనదేశం 1974లో బాలల హక్కులపై జాతీయ విధానాన్ని వివరించింది.

1. 1989లో ఐక్యరాజ్యసమితి, బాలల హక్కులపై ఒక అంతర్జాతీయ ఒడంబడికను ఆమోదిస్తూ పది దేశాఉ సంతకాలు చేశాయి.
2. 1990లో జరిగిన కన్వెన్షన్ ఆఫ్ ది రైట్స్ ఆఫ్ చిల్డ్రన్స్‌లో భారతదేశం కూడా సభ్య దేశంగా పాల్గొంది.
3. 1992 డిశంబర్11, ఈ ఒప్పందాన్ని భారత ప్రభుత్వం ఆమోదించింది.
4. ఈ ఒప్పందం మొత్తం మూడు భాగాలు, 54 ఆర్టికల్స్(అధికరణలు) ఉన్నాయి. 41 ఆర్టికల్స్ బాలల హక్కులను మిగతా రెండు భాగాలు వాటి అమలు,ప్రక్రియల్ని వివరిస్తాయి.
5. ఈ ఒప్పందం,ప్రతి బాలలకు రాజకీయ,పౌర,సాంఘీక,ఆర్థిక,సాంస్కృతిక హక్కులను ప్రతిపాదించింది.

_ప్రతి బిడ్డకూ జీవించే హక్కు:_

1. ఇది ఆరోగ్య ప్రమాణానికి సరైన జీవన స్థితికి గల హక్కు. దీని ప్రకారం పిల్లలు,అనారోగ్యం మరియు ఇతర ప్రమాదాల వలన మరణించకుండా ఆరోగ్యంగా జీవించే హక్కును ఆస్వాదించాలి.
2. ప్రతిబిడ్డకు ఆహారం,ఆరోగ్యం,విద్యను అందించి,వారి పరిపూర్ణ,శారీరక,మానసిక,సామాజిక వికాసానికి పునాది వేయాలి.

_రక్షణ హక్కు:_

1. అన్ని రకాల బాధల నుంచి అవమానాలు,అమానుష్యాల నుండి పిల్లలకు విముక్తి,స్వేచ్ఛ కల్పించుట, అత్యవసర పరిస్థితులలో, సంఘర్షణలు సంభవిస్తే ప్రత్యేక రక్షణను కల్పించాలి.
2. దోపిడి నుంచి రక్షణను కల్పించి, వారి అభివృద్ధికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
3. భారతరాజ్యంగ చట్టం ప్రకారం 14ఏళ్ళలోపు పిల్లలు, ఫ్యాక్టరీలలోగాని, గనులలోగాని పనులు చేయించడం నేరం.

1. పిల్లల ఆలంబన,వికాసం,సంరక్షణ,సాంఘీక భద్రతహక్కులతోపాటు విశ్రాంతికి,వినోదానికి సాంస్కృతిక కార్యకలాపాలకు సంబంధించిన హక్కులు కూడా ఉన్నాయి.

2. పాఠశాలలకు వెళ్ళని 5-14 సంత్సరాల పిల్లలకు (పశువులను మేపుతూ,పొలం పనులు చేసేవారు) నిర్బంధ ఉచిత విద్యను ఆదేశించడం జరిగింది.

భాగం పంచుకొనే హక్కు :

1.బాలల అభిప్రాయాలపై గౌరవం,భావ ప్రకటన స్వేచ్ఛ,మరియు సరైన సమాచారం పొందేహక్కు.

2.పిల్లలు వారి మనస్సులోని భావాలను, అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచే హక్కులు వారి భావాలను తగిన విలువను ఇవ్వాలి. భావ ప్రకటనకు స్వేచ్ఛను కలిగించాలి.

**పిల్లల కొరకు ఏర్పడిన మరికొన్ని చట్టాలు :**

1. ఆర్టికల్24:14 సంవత్సరాలలోపు వయసు గల బాలలను కర్మాగారాలలోగాని,గనులలోగాని, ఏ ఇతర అపాయకరమైన వృత్తులలో పనిచేయించకూడదు.

2. ఆర్టికల్ 30: పిల్లలు ఆరోగ్యకరమైన వాతావరణంలో,గౌరవప్రదమైన,స్వేచ్ఛాయుత పరిస్థితులలో,అభివృద్ధి చెందడానికి తగిన అవకాశాలు కల్పించాలి.

3. ఆర్టికల్45: బాలలకు ఉచిత నిర్బంద విద్య.

పిల్లల పెరుగుదల,అభివృద్ధికై కొన్ని సంక్షేమ శాసనాలు:



1.గార్డియన్ - వార్డ్స్ చట్టం : 1890
2.బాల్య వివాహ నిరోధక చట్టం :1929
3.హిందూ వివాహచట్టం : 1955
4.హిందూ దత్తత,పోషణల చట్టం :1956
5.హిందూ మైనారిటీ మరియు గార్డియన్ చట్టం :1956
6.ది ప్రొబిషన్ ఆపెండర్స్ చట్టం :1958
7.ఆనాధ శరణాలయాల ధార్మిక సదుపాయాల చట్టం :1960
8.బాల నేరస్థుల చట్టం :1986.సరెళ్ళ సుధాకర్ బి.టెక్ (సివిల్),హైదరాబాద్

# సిబిఎస్ఈ పదో తరగతి పరీక్ష ఫలితాల్లో టివిఎస్ శశాంక్ విజయకేతనంపుత్రోత్సహంతో తండ్రి టి.శ్యామ్



హ్యూమన్ రైట్స్ ,తాడేపల్లిగూడెం, జూన్ నెల:- సిబిఎస్ఈ పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో భారతీయ విద్యాభవన్స్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి విజయకేతనం ఎగురవేశారని స్కూలు ప్రిన్సిపాల్ రాజీవ్‌కుమార్ శర్మ తెలిపారు. 500మార్కులకు గాను పాఠశాలకు చెందిన పురుషుల విభాగంలో టివిఎస్. శశాంక్ 473 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భముగా శశాంక్ తండ్రి గారైన టి.శ్యామ్ వృత్తి రిత్యా బిజినెస్‌లో ఉంటూ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణా స్టేట్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నారు. ప్రజాసేవలో తనవంతు సహాయ సహకారాలు అందించడానికి, ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకొవడానికి, పేదలను అదుకోవడానికి,వారికి న్యాయ సహాయం,అవసరతలో ఉన్నవారిని వారు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తుంటారు. హ్యూమన్ రైట్స్ పత్రిక ఆయనను కలిసినపుడు పుత్రోత్సహముతో ఇలా అన్నారు. పుత్రుడు పుట్టినప్పుడు కంటే వాడు పెద్దవాడై ప్రయోజకుడైనప్పుడే తండ్రికి ఆనందమని అంటూ ఈ సందర్భముగా కాసేపు హ్యూమన్‌రైట్స్‌తో ముచ్చటించారు. శశాంక్ చిన్నప్పుడే తనను తాడేపల్లిగూడెంలో ఉన్న భారతీయ విద్యాభవన్స్‌లో జాయిన్ చేసాము. చిన్న వయస్సులో తనను విడిచి ఉండలేక తల్లితండ్రులుగా చాలా మానసికంగా కృంగిపోయాము. కాని పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని వాడు మాకు దూరంగా ఉండటం కష్టమైనప్పటికి అలవాటు చేసుకున్నాము. ఇప్పుడు తను పదవ తరగతి స్టేట్‌లో ద్వితీయ స్థాయిలో పాసై ఇంటికి వచ్చినప్పుడు మేము పడిన కష్టం మర్చిపోయమని అన్నారు. త్వరలో సి.ఎ. చేయ్యలని ఆశిస్తున్నట్లు శశాంక్ తెలిపాడు. కెరియర్ పరంగాను,సమాజానికి సేవచేయుటకు వీలుగా సి.ఎ.తనకు మంచి భవిష్యత్ ఉంటుందని టి.శ్యామ్.హైదరాబాద్ అన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మానవాళి బాధ్యత

పారిస్ ఒప్పందంలో వివిధ దేశాలు భూతాపాన్ని తగ్గించడానికి రూపొందించుకొన్న ప్రణాళికలకు చట్టబద్ధత లేకపోవడం ప్రధాన లోపంగా కనబడతున్నది. ఈ ప్రణాళికల అమలుకు కూడా నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళిక లేదు. ఐరాస ఆధ్వర్యంలో సదరు దేశాల ప్రణాళికల అమలును పర్యవేక్షించవలసిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతాయని ఆశిద్దాం. భారతీయ చింతనలో,వాఙ్మయంలో ప్రకృతికి ఆరాధనాభరితమైన స్థానం ఇవ్వబడింది. సర్వేజన:సుఖినోభవంతు అనడమే కాకుండా సర్వేపి సుఖిన:సంతు అని కుడా చెప్పారు. అంటే మనుషులే కాకుండా సమస్త జీవులు కూడా సుఖంగా ఉండాలని అభిలషించారు. అదేవిధంగా ప్రకృతిలోని ప్రతి అణువుకు దైవత్వాన్ని అపాదించారు. అందుకే భూమికి శాంతి,అగ్నికి శాంతి, నీటికి శాంతి,నింగికి శాంతి,అంతరిక్షానికి శాంతి, దిక్కులకు శాంతి, ఔషదాలకు శాంతి,చివరికి శాంతికే శాంతి కావాలని ఋగ్వేదంలో ఆకాంక్షించారు. ఇంత భావాత్మకంగా,ఉదాత్తంగా,ఉద్వేగంగా ప్రకృతిని తాత్వీకరించడం మనిషిని ప్రకృతిలో అంతర్భాగంగా చూడటం ప్రపంచ వాఙ్మయంలో అరుదుగా కనిపిస్తుంది. ఈ విషయంలో పాశ్చాత్యుల కంటే మనం ఉన్నతంగా ఆలోచించినట్లు కనబడుతున్నది. స్పినోజా అనే డచ్ తత్త్వవేత్త 17వ శతాబ్ధంలో పాన్‌తిజం అనే భావన ద్వారా ప్రకృతిలోని ప్రతి అంశంలో దైవాన్ని చూడటాన్ని పాన్‌తిజం అంటారు. అంతకుముందు వేల సంవత్సరాల క్రితమే ప్రకృతిని ఆరాధించడం భారతీయ సంస్కృతిలో అంతర్లానంగా ఉన్నది. నేటికి మన దేశంలో చెట్టు,పుట్ట,రాయి,పాము మొదలగు వాటిని ఆరాధించడం చూస్తున్నాము. విలియం వడ్స్‌వర్త్ అనే ఆంగ్లకవి 18వ శతాబ్ధంలో ప్రకృతిని అప్‌రిల్డ్ సెలిస్టియల్ లైట్ అని వర్ణించాడు. గత రెండు వందల సంవత్సరాలుగా పారిశ్రామిక విప్లవంతో ప్రారంభమైన పరిసరాల కాలుష్యం నేడు మనిషి మనుగడకే ప్రమాదం కలిగించే స్థాయికి చేరుకున్నది. పరిశ్రమల నుంచి,వాహనాల నుంచి వచ్చే వ్యర్థాలు గాలిని,నీటిని,భూమిని,అంతరిక్షాన్ని అన్నింటిని కాలుష్యం చేస్తున్నవి. కర్బన ఉద్గారాల వల్ల భూతాపం పెరిగిపోతున్నది. భూగోళం అగ్నిగోళంగా మారుతుంది. భూతాపం2 డిగ్రీల సెల్సియస్‌కు చేరితేనే సముద్రమట్టం పెరిగి అనేక తీర ప్రాంతాలు, ద్వీపాలు మునిగిపోతాయని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రీతిలోనే వాతావరణ కాలుష్యం పెరిగితే ఈ శతాబ్ధపు అంతానికి భూతాపం 3.5 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగి ప్రళయ విలయాలు సంభవించి జీవులు మనుగడ సాగించలేని స్థితికి చేరుతాయని చెప్తున్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రకృతి శక్తులను జయించి ఎన్నో సమస్యలను అధిగమించి ఆధునికుడిగా మారిన మనిషి తన ఉనికికి ఆధారభూతమైన పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటుందన్న విషయాన్ని గ్రహించకపోవడం విషాదం. మనిషి వివేకాన్ని స్వార్ధపరత్వం,అహంకారం,ఆధిపత్య ధోరణి,దురాశ మొదలైనవి కమ్మేస్తున్నాయి. ఆర్ధికాభివృద్ధి జరగాలంటే కాలుష్యం తప్పదని ప్రగతివాదులు భావిస్తున్నారు. కాలుష్యం గురించి మాట్లాడే పర్యావరణ శాస్త్రవేత్తలను ప్రగతి నిరోధకులుగా పరిగణిస్తున్నారు. ఆర్ధికాభివృద్ధి కావాలంటే కాలుష్యం తప్పదని సూత్రీకరిస్తున్నారు. ఇదేలా ఉందంటే భూమి గుండ్రంగా ఉందని కోపర్నికస్ చెబితే అది దైవదూషణగా భావించి అతన్ని హింసించినట్లుగా ఉంది. దేశాలన్నీ విజ్ఞాన సమాజాలుగా మారుతున్నవని సంతోషిస్తున్నాం. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఊహకందని ప్రగతి సాధిస్తూ ఎలాంటి విపత్తులనైనా సులువుగా ఎదుర్కోగలుగుతున్నామని సంబరపడుతున్నాం. అభివృద్ధి పేర కూర్చున్న కొమ్మనే నరుక్కుంటున్న విషయాన్ని గ్రహించలేకపోతున్నాం. భూతాపం పెరగటానికి పారిశ్రామికీకరణ కారణమైనప్పటికి ప్రపంచీకరణ,సరళీకరణ తర్వాత గ్రీన్ హౌజ్ వాయు ఉద్గారాల విడుదల అనూహ్యంగా పెరిగింది. ప్రకృతి వనరులను ఎంతవీలైతే అంత తొందరగా కొల్లగొట్టి సంపద సృష్టించుకొవడంపైనే ప్రపంచ దేశాలన్నీ పోటీపడుతున్నవి. వేల సంవత్సరాలు మానవ అవసరాలకు పొదుపుగా వినియోగించుకోవలసిన ఎంతో విలువైన, పునరుత్పత్తికి వీలుకాని ప్రకృతి వనరులను,శిలాజ ఇంధనాలను సంపద సృష్టి పేర విచ్చలవిడిగా వాడుతున్నారు. అవసరం ఉన్నా లేకున్నా వస్తువులను ఉత్పత్తి చేసి ప్రపంచాన్ని అంతా వ్యాపారమయంగా,దేశాలను లాభాలు తెచ్చిపెట్టే మార్కెట్లుగా మారుస్తున్నారు. ప్రజలలో వినిమయతత్వం పెంచి వారిని వినియోగదారులుగా మారుస్తున్నారు. (దేర్ ఇజ్ ఎనఫ్ ఫర్ ఎవ్రీ మెన్స్ నీడ్ బట్ నాట్ ఎవ్రీ మెన్స్ గ్రీడ్) అని గాంధీజీ ఆదర్శాలన్నీ ఆచరణయోగ్యమైనవి కావని కొట్టిపారేయడం కూడా ఒక ఆదర్శంగా మారినట్లుంది. సృష్టించబడుతున్న ఈ సంపద కచ్చితంగా మానవ,విశ్వ కల్యాణానికి వినియోగిస్తారని నమ్మకం లేదు. అది కొన్ని ధనిక దేశాలు తమ ఆధిపత్యాన్ని కొనసాగించుకొవడానికి మాత్రమే వినియోగపడుతున్నది. ఈ రోజు ప్రపంచంలో ఆయుధ వ్యాపారం అగ్రదేశాలకు ఒక ప్రధాన ఆదాయ నరుగా మారింది. వర్ధమాన దేశాలు అభద్రతా భావానికిలోనై లక్షల కోట్లు ఖర్చుపెట్టి ఆయుధాలు కొనుగోలు చేయవలసిన పరిస్థితులు ఏర్పాడ్డాయి. స్టాక్ హోలమ్ ఇంటర్‌నేషనల్ పీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ అంచనా ప్రకారం ఆర్ధిక సంవత్సరంలో ఆయుధాల తయారికి, కొనుగోలుకు ప్రపంచ దేశాలు ఖర్చుపెట్టిన మొత్తం వ్యయం1776బిలియన్ల అమెరికన్ డాలర్లు,ఇండియన్ కరెన్సీ ప్రకారం118లక్షల కోట్లు. ఇందులో అమెరికా 610,చైనా 216,రష్యా84.5,సౌది80.5,ఫ్రాన్స్62.3,బ్రిటన్60.5,ఇండియా 50బిలియన్ డాలర్లు రక్షణ రంగానికి ఖర్చు పెడుతున్నాయి. ఈ విధంగా పెద్దఎత్తున ఆయుధ వ్యాపారం చేస్తుంది. భూతాపం పెరగడానికి పరిసరాలు కాలుష్యం చెందడానికి జనాభా పెరుగుదల కూడా ప్రధాన కారణమే. ప్రపంచమంతా విజ్ఞానమయంగా మారుతున్నందువల్ల జనాభా పెరుగుదల బాగా తగ్గింది. కానీ తగ్గవలసినంతమేర తగ్గటం లేదు. అసలు ప్రపంచంలోని వనరులు,ఎంత జనాభాకు సరిపోతాయో ఇంతవరకు సరైన అంచనా లేదు. అంతర్జాతీయంగా జనాభా నియంత్రణకు దిశానిర్ధేశం చేయగల ఒక సమగ్ర ప్రణాళిక ఉన్నట్లు కనపడదు. పశ్చిమదేశాలలో మాత్రము జనాభా నియంత్రణలో ఉన్నట్లు కనపడుతున్నది. కానీ ఆసియా దేశాలలోఈ సమస్య తీవ్రమవుతుంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే జనాభా సమస్యతో ఇబ్బంధి పడుతన్న వర్ధమాన దేశాలకంటే అభివృద్ధి చెందిన పశ్చిమ దేశాలలోనే కర్బన ఉద్గారాలు ఎక్కువ విడుదలవుతున్నాయి. ఆసియా దేశాలలో జనాభా నియంత్రణ పద్ధతులను ఖచ్చితంగా అమలు చేయడం సాధ్యం కాదు. అలాఅని జనాభాను నియంత్రించడం వల్ల దేశ స్వయం పోషకత్వం దెబ్బ తింటుదని కాదు కాని దేశంలొ యువత సంఖ్య తగ్గి తద్వారా ఆర్ధిక వృద్ధిరేటు తగ్గుతుందన్న అందోళన కలుగక తప్పదు. 2100 నాటికి భూతాపాన్ని 2 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేయాలంటే నిధులను బాగా పెంచవలసిన అవసరం ఉన్నది. పర్యావరణ కాలుష్యానికి ఏదేశాలు ఏ మేరకు కారణం అయ్యాయో ఆ మేరకు నిధులు సమకూర్చవలసిన బాధ్యత ఆయా దేశాలపై ఉంది. ఈ మేరకు ఐరాస ఆధ్వర్యంలో సదరు దేశాల ప్రణాళికల అమలును పర్యవేక్షించవలసిన అవసరం ఉన్నది. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతాయని ఆశిద్దాం.

**– టి.శ్రీధర్ శర్మ, నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ సెల్ ఛైర్మన్**

# మానవహక్కుల రక్షణకు న్యాయస్థానాలు


మానవహక్కుల ఉల్లంఘన వలన తలెత్తే నేరాల సత్వర పరిష్కారం కొరకు ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి సమ్మతితో అటువంటి నేరాలను విచారించటానికి ప్రతి జిల్లాలోని ఒక సెషన్స్ కోర్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన ద్వారా నిర్దిష్ట పరుస్తుంది. అయితే, ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల కింద ఇటువంటి నేరాలకోసం (1) ఒక సెషన్స్ కోర్టును ప్రత్యేక కోర్టుగా నిర్దిష్టపరచబడినప్పుడు, లేదా (2)ఒక ప్రత్యేక న్యాయస్థానము ఇంతకు ముందే ఏర్పాటు చేయబడినప్పుడు ఈ సెక్షన్‌లోనివేవీ వర్తించవు.

**ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటరు:–** ప్రతి మానవహక్కుల న్యాయస్థానానికి ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నిర్దిష్టపరచడంగాని లేదా న్యాయవాది వృత్తిలో ఏడేళ్ళకు తక్కువకాని అనుభవమున్న ఏ న్యాయవాదినైనా అట్టి న్యాయస్థానాలలో కేసుల నిర్వహణకు రాష్ట్రప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తుంది.

**తోట ఉమమహేశ్వరరావు, హైదరాబాద్**

తెలుసుకోవాలని

# చాణక్య నీతి...



రహస్యం ఆయుధంలాంటిది. మన గుప్పెట్లో ఉన్నంతకాలం సురక్షితంగా ఉంటాము. ఇతరుల చేతిలో పడిందా సంక్షోభమే

మన బలాన్ని మనం రహస్యంగా ఉంచుకోవాలి. బలహీనతల్ని మరింత రహస్యంగా ఉంచుకోవాలి. ఈ విషయంలో తాబేలే మనకు ఆదర్శం పైపొర చాటునా తన పాదాన్ని ఎంత జాగ్రత్తగా దాచుకుంటుంది!

చేయి విషతుల్యమైతే చేతిని తీసివేయాలి , కాలు విషతుల్యమైతే కాలును తీసివేయాలి ఆలస్యం చేస్తే విషం నిలువెల్ల వ్యాపిస్తుంది. అవినీతి పరులు, నమ్మకద్రోహులు, కాలకూట విషం కంటే ప్రమాదం.

రాజధాని (కార్పొరేట్ ఆఫీస్) గుండు కాయవంటిది. శత్రు గూఢచారుల ప్రభావ్యం అక్కడ విస్తరించిందంటే అది నాయకుడి వైఫల్యం. మొత్తం పాలన వ్యవస్థ వైఫల్యం.

చిల్లుల పాత్రలో నీరు నిలవడం ఎంత అసాధ్యమో చంచల స్వాభావుల నోట్లో రహస్యాలు దాగడం అంతే అసాధ్యం. అలాంటి వ్యక్తులకు కీలక సమాచారం తెలియనీయకూడదు. **–షేక్ నజీర్, నెల్లూరు**

# నాయకత్వానికి కావలసిన లక్షణాలు

– దారపు నాగిరెడ్డి, వ్యక్తిత్వ,మానసిక వికాస నిపుణులు

నాయకుడు అనే నామవాచకానికి నిర్దిష్టమైన అర్థం ఉంది. ఒక లక్ష్యమును సాధించడానికి తనలా ఆలోచించేలా వ్యక్తులకు ప్రేరణ ఉత్తేజాన్ని కలిగించి నడిపించేవాడే నాయకుడు. ఒక టీమ్‌కు నాయకత్వం వహించడమంటే అది ఒక గొప్ప అవకాశం ఇది అందరికి అన్ని వేళలా రాదు. అలాంటి అవకాశం వస్తే దానిని మనస్ఫూర్తిగా అంగీకరించి దానిని సఫలికృతం చేసుకోవాలి. సాధారణ స్థాయి నుండి అసాధరణ స్థాయికి ఎదగడానికి మనకు నాయకత్వం దోహదపడుతుంది. ప్రతీ ఒక్కరికి గుర్తింపు రావాలని,గుర్తింపు కావాలని,జీవితంలో విజయం సాదించాలని కోరుకుంటారు. నాయకుడిగా ఎదగాలని కలలు కంటారు. సామాన్యుడు నాయకుడిగా మారడానికి కొన్ని లక్షణాలు అలవర్చుకోవాలి. 1.నడిపించువాడు నాయకుడు 'ఆదర్శవంతంగా ఉండాలని మనల్ని చూసి ఎదుటివారు నేర్చుకొనేటట్లు మన ప్రవర్త ఉండాలి. మనం చేస్తున్న చేయవలసిన పనుల పట్ల విషయ సేకరణ చేసి అనుభవాన్ని సంపాదించాలి. సాధించినవారి,సలహా,సూచనలు తీసుకోవాలి. 2. నిరంతరం ఉత్సాహంగా,ఆనందంగా ఉండాలి. పనిచేస్తున్నప్పుడు, పనిచేయిస్తున్నప్పుడు హుషారుగా, ఉల్లాసంగా ఉంటూ పాజిటివ్ వైబ్రేషన్స్ కలుగజేయాలి. నిరసంగా ఉన్నవారిని ఉత్సాహపరుస్తూ పని వైపు పరుగులు తీయించాలి. 3.ఎదైతే లక్ష్యాన్ని పెట్టుకుంటామో ఆ లక్ష్యసాధనకు ప్రతి క్షణం తపిస్తూ విజయాన్ని జపిస్తూ కార్యసాధకునిగా ముందుకు సాగాలి. కార్యచరణ ప్రణాళికను ఏమాత్రం అశ్రద్ధ చేయకూడదు. "టార్గెట్"సాధించేవరకు పనిచేస్తూనే ఉండాలి. 4.ఏకాగ్రతతో పనిని పూర్తి చేయాలి. చేస్తున్నపనివైపు ఆశ,శ్వాస,ధ్యాస, కలిగిఉండాలి. ఎన్ని అడ్డంకులు,ఇబ్బందులు వచ్చిన లక్ష్యాన్ని మర్చిపోకూడదు. చేస్తున్న పనిని ప్రేమిస్తూ నిరంతర సాధన ద్వారా ఆ పనిని నెరవేర్చగలను అన్న నమ్మకాన్ని కలిగి ఉండాలి. మనతోట వారికి కూడా అట్టి నమ్మకాన్ని కలిగించాలి. 5. మనతో ఉన్నవారిని నిరంతరం ప్రోత్సహించాలి. విమర్శిచేయకూడదు, తప్పులను ఎత్తి చూపుతూ నిందారోపణ చేయకుండా, సానూకులంగా, సావదానంగా వారికి ఉన్న ఇబ్బందులను లేదా సమస్యలను పరిష్కరించే దిశలో పనిచేస్తూ ఉండాలి. 6.నాయకుడిగా ఎదగాలన్నా నాయకత్వాన్ని పెంచుకోవాలన్న నిరంతరం సాధన చేయాలి.క్రొత్త క్రొత్త విషయాలు నేర్చుకోవాలి, అన్వేషించాలి. నాయకుడనేవాడు ఏ లక్ష్యం కోసం తన ప్రయాణం మొదలు పెట్టాడో దానిని మధ్యలో వదలకూడదు. ఎట్టిపరిస్థితులలో తన నిర్ణయాన్ని మార్చుకోకూడదు. లక్ష్యాన్ని నెరవేర్చుకోవడం కోసం దానికి సంబంధించిన గతంలో విజయం సాధించిన వ్యక్తుల పుస్తకాలను,వారి జీవిత చరిత్రను చదవాలి,అకళింపు చేసుకోని అవగాహన పెంచుకోని మరింత శక్తిమంతునిగా ముందుకు సాగి లక్ష్యాన్ని అనుకున్నది అనుకున్నట్లు సాధిస్తే "నాయకుడిగా "గుర్తింపు పొందుతారు.

# పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ (పిల్) ఎలా వేయాలి...?

పిల్ అంటే ఏవరో ఒకరి ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల హక్కుల ప్రయోజనాల కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించడాన్ని పిల్ అంటారు. ఈ పిల్ ఏవిషయంలో మనం వేయోచ్చు...?ప్రజా ప్రయోజనాలంటే... పర్యావరణ పరిరక్షణ,అడువుల నరికివేత, నదుల కాలుష్యం,మంచి నీటి కల్పన,ఉగ్రవాదం,వెట్టిచాకిరి,గాలి కాలుష్యం,రహదారి భధ్రత,మనుషుల అక్రమ రవాణా ఇలా ప్రజలందరికి సంబంధించిన ప్రయోజనాలను కాపాడటమే ప్రజా ప్రయోజనాలంటారు. ఈ పిల్‌ను పౌరులు,స్వచ్ఛంధ సంస్థలు నేరుగా హైకోర్టు,సుప్రింకోర్టులో దాఖలు చేయవచ్చు. ఇతర కేసుల్లో మాదిరిగా బాధితులే దాఖలు చేయాలన్న నిబంధన లేదు. ఆర్టికల్ 32 ప్రకారం సుప్రీంకోర్టులో,ఆర్టికల్ 226 ప్రకారం హైకోర్టుల్లో పిల్ దాఖలుకు అవకాశం ఉంది. ఎసియాడ్ వర్కర్స్ కేసులో న్యాయమూర్తి పిఎన్ భగవతి కనీసం వేతనం కంటే తక్కువ పొందుతున్న వారు ఎవరైనా లేబర్ కమిషనర్,లేబర్‌కోర్టులకు వెళ్ళకుండా నేరుగా సుప్రీంకోర్టును పిల్ రూపంలో ఆశ్రయించవచ్చని తీర్పును వెలువరించారు. పిల్ దుర్వినియోగం కాకూడదన్న సదుద్ధేశ్యంతో సుప్రీంకోర్టు కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. వీటి ప్రకారం వ్యక్తిగత ప్రయోజనాల కోసం,రాజకీయ ప్రయోజనాల కోసం పిల్‌ను దాఖలు చేయకూడదనే నిబంధన విధించింది. పిల్ దాఖలు చేసేముందు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్ళాల్సిన అంశంపై పూర్తి సమాచారంతోపాటు ఆధారాలను సాక్ష్యాలను సేకరించాలి. ఓ రికార్డు రూపంలో వాటిని మీ వద్ద ఉంచుకోవాలి. కోర్టులో దాఖలు చేయాలి. కోర్టులో ఎవరి వ్యతిరేకంగా పిల్ దాఖలు చేయాలనకుంటున్నారో,ముందు సంబంధిత సంస్థలకు లీగల్ నోటీసు ఇవ్వాలి. అయితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పిల్ దాఖలు చెయ్యాలనంటే రెండు నెలల ముందే లీగల్ నోటీసు ఇవ్వాలిసిన అవసరముంటుంది. ఆధారాలు లేకుండా తప్పుడు పిల్ చేస్తే 2500రూపాయలు జరిమాన వేయోచ్చు.

ఎస్. కె. అహ్మద్‌అలీ, రాజమండ్రి.

# పోలీసుల నుండి సమాచారం పొందే విధానంలో బాధిత వ్యక్తి కి కలిగివున్న హక్కులు

బాధితులు లేదా నేరం గురించి తెలిసిన వ్యక్తి సమీప పోలీసులకు తెలియజేయవచ్చు. దీనికిగాను రిపోర్టును రాసి ఇవ్వాలి. దీనిని ఎఫ్.ఐ.ఆర్ లేదా ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ అంటారు. పేరు,ఆరోపణలు, తేదీ,నేరం సంభవించిన స్థలం,సమయం మరియు చిరునామను ఎఫ్.ఐ.ఆర్ కలిగి ఉండాలి. ఇది నేరం, సాక్ష్యాలు మరియు ఇతర వివరాలను గుర్తించటానికి వీలైన పద్ధతిలో ఉండాలి.

**పోలీసుల కర్తవ్యం:–** ఏ వ్యక్తి ఇచ్చిన సమాచారానైనా నమోదు చేసుకోవటం పోలీసుల కర్తవ్యం. సమాచారం మౌఖికంగా ఇవ్వబడితే,దానిని పోలీస్ స్టేషన్‌లోని ఆఫీసర్ ఇన్‌ఛార్జ్ రాయాలి. లేదా అతని ఆధ్వర్యంలో రాయబడాలి. ఎఫ్.ఐ.ఆర్.లో సంబంధిత వాస్తవాలను కలిగి ఉండాలి.ఎఫ్.ఐ.ఆర్‌ను వీలైనంత తొందరగా దాఖలు చేయాలి. ఇది అన్ని ఆధారాలు పొందడానికి మరియు అపరాధిని అదుపులోకి తీసుకోవటానికి అవసరం. ఒక వ్యక్తి నాన్ కాగ్నిజబుల్ నేరం గురించి పోలీసు అధికారికి సమాచారాన్ని ఇస్తే, అతను ఇలాంటివాటి కోసం ఉంచిన పుస్తకంలో ఆ సమాచారాన్ని పొందుపరచాలి. తర్వాత అధికారి దానిని మేజిస్ట్రేటు ముందుంచాలి. నాన్‌కాగ్నిజబుల్ నేరం గురించి నేరుగా కూడా రాతపూర్వకంగా లేదా నోటి ద్వారా గాని మేజిస్ట్రేట్‌కు తెలపవచ్చు. నాన్ కాగ్నిజబుల్ నేరం సాధారణంగా ఒక ప్రైవేట్ తప్పు తేదా వ్యక్తిగత నేర స్వభావం కలిగి ఉండటం వలన, న్యాయమూర్తి ఆదేశంలేకుండా పోలీసులు విచారించలేరు.

**పోలీసు ఎఫ్.ఐ.ఆర్ దాఖలుకు నిరాకరించినప్పుడు చేయవలసినవి విధులు:–** పోలీస్ స్టేషన్ ఆఫీసర్ ఇన్‌ఛార్జి సమాచారాన్ని రికార్డు తిరస్కరించినట్లతే ఆవ్యక్తి జిల్లా పోలీసు సూపరింటెండెంటుకు వ్రాత పూర్వకంగా లేదా పోస్ట్ ద్వారా సమాచారాన్ని పంపవచ్చు. ఫిర్యాదును మేజిస్ట్రేటుకు కూడా చేయవచ్చు. మేజిస్ట్రేటు కేసు పురోగతి గురించి దర్యాప్తు అధికారి నుండి నివేదిక అడగవచ్చు.

**అరెస్ట్ సమయంలో హక్కులు :–**అరెస్ట్ కారణం తెలుసుకొనే హక్కు ప్రతీ ఒక్కరికి రాజ్యంగం కల్పించింది. పోలీసుల కారణం తెలుపకుండా ఎవరిని అరెస్టు చేయలేరు.

**నేరానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకునే హక్కు :–** బంధువులు లేక స్నేహితులకు తెలియజేయడానికి హక్కు– ప్రతి పోలీసు అధికారి ఏ వ్యక్తి అయితే అరెస్టు చేయబడ్డాడో ఎందుకు,ఎక్కడ అరెస్ట్ చేశారు..? ఎక్కడ ఉంచబడ్డాడు అనే సమాచారం అందించాలి.

**అరెస్ట్ అయిన వ్యక్తికి వాళ్ళ హక్కుల కూడా తెలియజేయడం పోలీస్ అధికారి విధి:–**ఏ వ్యక్తిగాని,స్త్రీని గాని సూర్యాస్తమయం తర్వాత మరియు సూర్యోదయానికి ముందు అరెస్ట్ చేయకూడదు. మినహాయించిన పరిస్థితులలో,మేజిస్ట్రేట్ ముందస్తు అనుమతి పొందిన తరువాత అరెస్ట్ చేయాలి.అలస్యం కాకుండా మేజిస్ట్రేట్ ఎదుట హాజరు హక్కు:–మేజిస్ట్రేట్ ఆదేశాలు లేకుండా 24గంటల కంటే ఎక్కువ సమయం ఒక వ్యక్తి నిర్బంధంలో ఉంచటం చట్ట విరుద్ధం.

**అరెస్ట్ అయిన వ్యక్తి శోధన :–** ఒక మహిళ పోలీసు మాత్రమే మరో మహిళను శోధించవచ్చు. శోధన తగురీతిలో చేపట్టాలి. ఒక పురుషుడు పోలీసు మహిళలను శోధించకూడదు, అయితే అతను స్త్రీ ఇంటికి శోధించవచ్చు. దీనిని శోధన వారెంట్ లేకుండా అమలు చేయవచ్చు. శోధన మరియు జప్తు,ఏదైనా ఉంటే ఆ ప్రాంతంలోని ఇద్దరు స్వతంత్ర మరియు గౌరవనీయులైన వ్యక్తుల సమక్షంలో చేయాలి. ఏదైనా స్వాధీనం చేసుకోకున్నా దొరికినా పంచనామాను తయారు చేయాలి.ఇద్దరు స్వతంత్ర వ్యక్తులు సాక్షుల కౌంటరు సంతకం దీనిపై ఉండాలి.

**బెయిల్ పొందే హక్కు :–** అరెస్ట్ అయిన స్త్రీకి నేరం బెయిలబుల్ లేదా నాన్ బెయిల్‌బుల్ అనేది తెలుసుకునే హక్కు ఉంది. బెయిలబుల్ నేరమయినప్పుడు, ఒక వ్యక్తికి బెయిలుపై విడుదలైయ్యే హక్కు ఉంటుంది. నాన్ బెయిలబుల్ నేరంలో అరెస్ట్ అయిన వ్యక్తి బెయిల్ కోసం కోర్టుకు వెళ్ళవలసి ఉంటుంది. కేవలం మేజిస్ట్రేట్ మాత్రమే అలాంటి వ్యక్తిని బెయిలుపై విడుదల చేయగలరు. అరెస్ట్ అయిన వ్యక్తి పై బెయిలబుల్ నేరం అరోపించి ఉంటే మరియు అతను అనాధై ఉండి పూచీలను సమకూర్చుకోలేకపోతే కోర్టు పుచీలు లేకుండా ఒక బాండ్‌పై అతనిని విడుదల చేయవచ్చు.

**విచారణ మరియు పరిశోధన:–** దర్యాప్తు అధికారి పోలీసు స్టేషన్లో విచారణ కోసం ఎవరినైనా పిలవాలంటే లిఖిత పూర్వకమైన ఉత్తర్వులు ఇవ్వవలసి ఉంటుంది. ఏ వ్యక్తిని బెదిరించడానికి లేదా సమాధానం చెప్పమని నిర్బంధించడానికి వీలులేదు.

**గుర్తింపు రక్షణ హక్కు:–** రేప్ అయిన బాధితురాలు విషయంలో ఆమె పేరును మీడియాతో సహా ఎవరికి తెలియజేయకూడదు.న్యాయ సహాయం లేదా స్నేహితుడి సహాయం ఇంటరాగేషను సమయంలో అనుమతించాలి.

**విచారణ దశలో హక్కులు :–** ఉచిత న్యాయ సహాయం మరియు దానికి సంబంధించిన వివరాలు పొందే హక్కు మహిళలతో సహా నిందితులకు ఉచిత న్యాయ సహాయం అందించడం రాష్ట్రం బాధ్యత.

వ్యక్తి ప్రతివాదన హక్కు :–విచారణ సమయంలో ఒక న్యాయవాది ద్వారా ఆత్మరక్షణ లేదా ప్రతివాదన హక్కును కలిగి ఉంటుంది.

**పి.సి.ఆదిత్య, హైదరాబాద్**

# ఇంటర్‌నేషనల్ లేబర్ దినోత్సవం

**1886లో మొదటిసారిగా చికాగోలో కార్మికులు రోజుకు 8 గంటలు పనికి, 8 గంటలు సామాజిక కార్యక్రమాలకు, మిగిలిన 8 గంటలు విశ్రాంతికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ మే 1వ తేదీన ప్రదర్శనలు జరిపారు. 1923లో చికాగో 'మే డే 'ను సంస్మరిస్తూ భారతదేశంలో మే 1వ తేదిన మొదటిసారిగా సింగరవేలు చెట్టియార్ 'మే డే 'ను పాటించాడు.**

**మాసిరెడ్డి జయచంద్రారెడ్డి, హైదరాబాద్**


# మీ చేతిలోనే మీ పిల్లల భవిష్యత్..... తల్లిదండ్రులు జాగ్రత్త...!




నేటి బాలలే రేపటి పౌరులు ఈ మాట వినడానికి, చదవడానికి చాలా బాగుంది కాని పిల్లలను చెడు మార్గాలలోనికి నడిపించే ప్రస్తుత పరిస్థితులు పౌరుల జీవితాలను ప్రభావితం చేస్తున్నవి. అవే సెల్‌ఫోన్ ఇందులో ప్రపంచం మొత్తం వీటిలో దర్శమిస్తాయి. ఇది ఎవరి చేతుల్లో ఉంటే వారు ఈ ప్రపంచాన్ని చూడవచ్చు. కాని ఒక్క విషయం దేనిని ఎందుకు, ఎప్పుడు, ఎలా ఉపయోగించాలో తెలుసుకున్నవాళ్ళే ఈ ప్రపంచాన్ని శాసించ గలుగుతారు. ఉదా: ఒక తాడి చెట్టు ఇందుకు ఉదాహరణ తాడి చెట్టును మానవుడు సరిగా ఉపయోగించు కోవడానికి అనేక వనరులు ఉన్నాయి. వాటిలో మొదటిగా 1.ముంజులు 2.తాడిపండు 3.తేగలు 4.తాడిమట్టలు 5.తాడి దుంగలు 6.తాటి ఆకులు 7.తాటి చెట్టు నీడ 8.తాటి కళ్ళు. తాటి చెట్టు మనిషికి 8 రకాలుగా ఉపయోగపడితే చాలా మంది దీనిని తాటి కల్లుకి మాత్రమే ఉపయోగిస్తారు. గమనించాలి మంచి చెడులు ఎప్పుడు మన చేతుల్లోనే ఉంటాయి. మనం దేనిని వాడుకుంటే అది మనలను ప్రభావవంతగా నడిపిస్తుంది. మనిషి చిన్నప్పుడే పాడైపోతే పెద్దవాడైనప్పుడు వాడు ఎలా బాగుపడగలుగుతాడు? ఒక సామెత ఇలా చెప్తుంది. మొక్కై వంగనిది మ్రానై వంగుతుందా? అంటే చిన్నప్పటి నుండి పిల్లలు పాడైపోవడానికి తల్లిదండ్రులే కారణం అనడానికి ఇందులో ఎంతమాత్రము అతిశయోక్తిలేదు. పిల్లలు ఏడుస్తున్నారని,అన్నం తినడంలేదని, ప్రక్కంటి పిల్లలకు సెల్‌ఫోన్ ఉన్నదని, వాళ్ళకే ఉంటే మనమేమి తక్కువ మన పిల్లావాడికి కొని ఇద్దాం అనేది ఇప్పుడు తల్లి దండ్రుల ట్రెండ్‌గా మారింది. ఈవిధంగా పిల్లలను పాడుచేస్తున్నారు. బైబిల్‌లో ఒక మంచి మాట ఉంటుంది. నిజంగా బైబిల్ అక్షర సత్యం.(దీనిని చదివినవారు పాడైపోయినట్లు ఇంతవరకు నేను వినలేదు) బాలుడు నడవవలసిన త్రోవను వాడికి నేర్పండి వాడు పెద్దవాడైన తరువాత దాని నుండి తొలగిపోడు. నిజమే మనం మన పిల్లలు బాగుపడాలని మీరనుకుంటే మీ పిల్లలు నడవలసిన మార్గాన్ని మీరు చూపించండి సెల్‌ఫోన్, ఇంటర్‌నెట్, కంప్యూటర్ ఇచ్చికాదు. మంచి మాటలతో, జీవిత సత్యాలను ,అవసరతలను, పరిస్థితులను, కష్టాలను పిల్లలకు చక్కని సమయంలో చక్కగా నేర్పించాలి. అలా నేర్పగలిగితే అప్పటికప్పుడు వారి మనసుకు బాధగలిగిన పెద్దవారైన తరువాత ఆనాడు నేను వీళ్ళ మనస్సును(సెల్‌ఫోన్ ఇవ్వక) బాధించిన ఈనాడు వాళ్ళు పెద్దవాళ్ళే చక్కగా సంఘంలో ,సమాజంలో ఒక ఉన్నత స్థితిలో ఉన్నారనే సంతృప్తి మీకు తప్పక కలుగుతుంది. మీ పిల్లలు కూడా నా తల్లి,లేక నా తండ్రి నా చిన్నప్పుడు నన్ను క్రమపరిచారు కాబట్టే ఈనాడు నేను ఈ ఉన్నత స్థితిలోనికి రాగలిగాను అని వాళ్ళు చెప్పుకోవడానికి ఒక అవకాశముగా ఉంటుంది. గమనించాలి సెల్‌ఫోన్ వల్ల వాట్సప్, ఇంటన్‌నెట్, నీలిచిత్రాలు, ఇంకా భయంకరమైన సినిమాలు చూసి చిన్నప్పుడే వాళ్ళ మనస్సులు పాడైపోయి సమాజాన్ని పాడుచేసేవాళ్ళుగా, సంఘములో ద్రోహులుగా, వ్యభిచారులుగా, దొంగలుగా మారిపోతున్నారు. కారణము చిన్నప్పుడు మీరు చేసే గారభం వారి జీవితాలను పాడుచేస్తుంది. మనవలే మన పిల్లలు అందరికి సహాయం చేసేవాళ్ళుగా, మానవతా దృక్పదం కలిగిన వారిగా ఉండటానికి మంచిని పెంచుదాం, చెడుని తృంచేద్దాం.... ఇతరులకు ఆదర్శంగా నిలబడదాం.... మన పిల్లల భవిష్యత్‌ను అందంగా తయారుచేద్దాం....

**–శివకుమార్ వర్మ, హైదరాబాద్**

# ✚ అంబులెన్స్‌ను ప్రపంచానికి ఎవరు పరిచయం చేశారు ? ✚




ఏదైన పెద్ద ప్రమాదం జరిగిన మనిషి కదలలేని పరిస్థితి ఏర్పడిన,లేదా ఇంట్లోవాళ్ళు ఎవరైన ఆనారోగ్యం పాలై నడవలేక పోయినా వెంటనే మనకు గుర్తుచ్చేది అంబులెన్స్. ఈ అంబులెన్స్ మొదట ఎవరు ఉపయోగించారు?, అంబులెన్స్ ఎలా ఉనికిలోనికి వచ్చిందనే విషయాలు తెలుసుకోవాలనే ఆశక్తి ఉండటం సహజం ఈ అంబులెన్స్ మొట్టమొదటిగా 1792లో ఉనికిలోనికి వచ్చింది. జీన్ డొమ్నిక్ లారీ అనే ఫ్రెంచ్ వైద్యుడు నేపోలియన్ సైన్యానికి వైద్యసేవలు అందించేవాడు. ఇతడు నెపోలియన్‌కి సన్నిహితుడు అంబులెన్స్ ఆలోచన మొదటిసారిగా డా॥లారీకి వచ్చిందని చెప్తారు. యుద్ధంలో గాయుపడిన వారిని తరలించడానికి వాహనం అవసరమని ఆయన గ్రహించారు. గుర్రపు బండికి తెరలు కట్టాడు. బండికి కట్టిన తెరల వలన గాయలపై దూళిపడకుండా ఉంటుంది. లోపల బాధింతులను వడుకోబెట్టడానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశాడు. ఆ కాలంలో దానిని అంబులెన్స్‌గా ఉపయోగించాడు. ఆ తరువాత క్రమ క్రమంగా మార్పులు జరుగుతూ వచ్చాయి. కొంత కాలానికి టైర్ బల్ల వాడటం ప్రారంభమైనది. ఆతరువాత 20వ శతాబ్దం ప్రారంభంలో మోటారును ఉపయోగించే అంబులెన్స్ తయారైంది. ప్రస్తుతం అత్యంత ఆధునికమైన అంబులెన్స్ వచ్చాయి. ఆనాడు జీన్ డొమ్నిక్ లారీకి వచ్చిన ఆలోచన ప్రమాదానికి గురైన అభాగ్యులకు,రోగులకు ప్రపంచ దేశ ప్రజానీకానికి అంబులెన్స్ ఈరోజు ఒక వరంగా మారింది. దీనిని గమనించి అంబులెన్స్‌ను, దానిలో పని చేస్తున్న సిబ్బందిని గౌరవిస్తూ,వారి సేవలను గుర్తించి, ప్రతీ ఒక్కరూ వారిని గౌరవించి దారి తొలగి ఒక ప్రాణాని కాపాడేపనిలో మనం సహాకరించాలి.అ బాధ్యత మనపై ఉంది.ఇదే మనం చేసే ప్రత్యుపకారం.





**గుండమల్ల సునీల్ వర్మ, భద్రాద్రి కొత్తగూడెం**










## మన మహనీయుల మాటలు....!



# వైద్య వృత్తి - సమాచార హక్కు



ఇండియన్ మెడికల్ కౌన్సిల్ (వృత్తిపరమైన ప్రవర్తన, మర్యాద, నీతి) నియమాలు, 2002 ఇవి 2002 ఏప్రిల్ 6 నుండి అమల్లోకి వచ్చాయి. తన ఆస్పత్రిలో చేరి వైద్యం పొందిన వారి రికార్డులను నిర్ణిత సమూనాలో తయారుచేసి 3 సంవత్సరాలపాటు భద్రపర్చాలి. రోగులు, వారి బంధువులు లేక ప్రభుత్వ సంస్థలు కోరితే ఆ రికార్డులను 3రోజుల్లో ఇవ్వాలి. ఈ రికార్డులను కంప్యూటర్‌లో నిక్షిప్తం చేసేందుకు ప్రయత్నించాలి. తామిచ్చే మందుల చిట్టీల్లో సాధ్యమైనంతవరకు మందుల జెనెరిక్ పేర్లు రాయాలి. సమంజసమైన సంఖ్యలోనే ఈ మందులు ఉండాలి. అవసరానికి మించి రాయకూడదు (నియమం 1.5) వైద్యులు తమ ఫీజెంతో ముందే తెలిపాలి. (ప్రభుత్వ వైద్యులు ఎట్టి డబ్బునూ స్వీకరించకూడదు) తన గదిలో ఫీజు వివరాలు బోర్డుపై ప్రదర్శించాలి. గర్భస్థ శిశువులపై లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, గర్భస్థ స్త్రీ శిశువులను గర్భస్రావం ద్వారా సర్జీవం చేయడం తీవ్రమైన నేరాలుగా పరిగణించబడును (నియమం 7.6) గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వవైద్యుల రెండుసార్లకంటే ఎక్కువగా రైర్హాజరయినట్లు తనిఖీలో బయటపడితే, దుష్ప్రవర్తనగా భావిస్తారు. ప్రైవేటు, ప్రభుత్వ వైద్యులపై ఫిర్యాదులను రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ (కోఠీ, హైదరాబాదు) విచారించి 6 నెలల్లో నిర్ణయిస్తుంది. దొషులైన వైద్యులను తాత్కాలికంగా లేక శాశ్వతంగా రిజిస్టరు నుండి తొలగించే అధికారం కౌన్సిలుకు ఉన్నది. ఆ విషయం పత్రికలో ప్రకటిస్తారు. వీరి నిర్ణయంపై అప్పీలు (Secretary, Medical Council of india, Pocket-14, Sector-8, phase 1, Dwarka, New Delhi-110 075) చేయవచ్చు.

డాక్టర్. కుట్టురు వెంకటనరేంద్ర

# ఓటములకు మరోపేరు - వైఫల్యాలకు ఇంటిపేరు అమెరికన్‌ల ఆరాధ్యుడు అబ్రహాంలింకన్

హ్యూమన్ రైట్స్ ,కాకినాడ,జూన్:- అబ్రహాంలింకన్ ఒక పేద కుటుంబంలో జన్మించాడు. వీధి దీపాల వెలుగులో విద్యాభ్యాసం సాగించాడు. చిన్న వయస్సులో అతని తల్లి అతనికి బైబిల్‌ని ఆస్థిగా ఇచ్చిందట. బైబిల్ చదువుట ద్వారా పట్టుదల,యధార్ధ జీవితమును గురిగా ఉంచుకొన్నాడు.

1).తన 22 ఏళ్ళ వయస్సులో వ్యాపారంలో దెబ్బతిన్నాడు,.
2).తన 23ఏళ్ళ వయస్సులో ఎలక్షన్లో పోటీచేసి ఓడిపోయాడు.
3).తన 24ఏళ్ళ వయస్సులో మళ్ళీ వ్యాపారంలో దెబ్బతిన్నాడు.
4).తన 26ఏళ్ళ వయస్సులో ప్రియురాలు చనిపోయింది.
5).తన 27ఏళ్ళ వయస్సులో మానసికంగా కృంగిపోయాడు.
6).తన 28ఏళ్ళ వయస్సులో స్పీకరు పదవికి పోటీ చేసి ఓడిపోయాడు.
7).తన 31ఏళ్ళ వయస్సులోమరొక పదవికి పోటీ చేసి ఓడిపోయాడు
8).తన 34ఏళ్ళ వయస్సులో పార్లమెంటుకు పోటీచేసి ఓడిపోయాడు.
9).తన 39ఏళ్ళ వయస్సులో మళ్ళీ ఓడిపోయాడు.
10).తన 47ఏళ్ళ వయస్సులో ఉపాధ్యక్ష పదవికి పోటీ చేసి ఓడిపోయాడు.
11).తన 49ఏళ్ళ వయస్సులో పార్లమెంటులో ఓడిపోయాడు.
12).తన 51ఏళ్ళ వయస్సులో అమెరికా అధ్యక్షునిగా ఎన్నికై అనేక సంవత్సరాలు పరిపాలన కొనసాగించాడు.

అధ్యక్షుడైన తరువాత తృణీకరించబడిన నీగ్రోలను ఎంతగానో ప్రేమించి,వారిని బానిసత్వం నుండి విడిపించటానికి ప్రయాసపడ్డాడు. మనుష్యులను బానిసలుగా చేసి, జంతువులవలె విక్రయించడానికి ఆపుచేసే చట్టాన్ని ప్రవేశపెట్టాడు. దాని ఫలితంగా అతడు తుపాకీతో కాల్చి చంపబడ్డా చిరస్మరణీయుడిగా ఉండిపోయాడు.

**-పి. సంజీవకుమార్,జర్నలిస్ట్**

# మేధావులు సహితం ఓటమి పాలైనవారే -

# కాని ఆత్మహత్యలు చేసుకోలేదువిద్యార్థులకు అడ్వకేట్ డి.ఎస్.పి.మహాలక్ష్మి సలహాలు

హ్యూమన్ రైట్స్ , హైదరాబాద్,జూన్ నెల:-మేధావులు సహితం ఓటమి పాలైనవారే కాని ఆత్మహత్యలు చేసుకోలేదు. వారు ఓటమిని సవాలుగా తీసుకున్నారు చరిత్రలో నిలిచిపోయారని హ్యూమన్‌రైట్స్ పత్రికకు ఇంటర్ విద్యార్థులను ఉద్దేశించి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ స్టేట్ లీగల్ సెల్ ఛైర్‌పర్సన్ అడ్వకేట్ మహాలక్ష్మి కొన్ని సూచనలు ఇచ్చారు. ఈసందర్భముగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 18న విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విద్యార్థులకు ఎంతో కష్టాన్ని తెచ్చిపెట్టాయి. ఇంటర్ బోర్డులో జరిగిన అవకతవకల వల్ల, సాంకేతిక లోపాల వల్ల విద్యార్థులు ఫెయిల్ అవ్వడం ఎంతో దురదృష్టకరమన్నారు. తమ వైఫల్యానికి విద్యార్థులు తట్టుకోలేక ఆత్మహత్యలకు ఒడిగట్టారు. ఈ తొందరపాటు చర్య వల్ల విద్యార్థులు వారి బంగారు భవిష్యత్‌ను ముగించుకోవడంతోపాటు, తమవారిని,జాతిని,తీవ్ర మనస్థాపానికి గురిచేశారు. గతంతో పోలిస్తే విద్యారంగంలో అనేక మార్పులు వచ్చి ఎన్నో అవకాశాలు విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఒక మార్గంలో వైఫల్యం చెందినంత మాత్రాన భవిష్యత్‌కు ఆటంకం రాకుండా మరో రంగంలో నైపుణ్యతలను సాధించడానికి ప్రభుత్వం విద్యారంగంలో, విద్యార్థులకు అవకాశాలు కల్పించిందని. విద్యార్థులు తమ సామర్థ్యాలను అంచనా వేసుకుని తమ వైఫల్యాలకి, కారణాలను సమీక్షించుకోవడం తప్పనిసరి అన్నారు. ఏడాది పొడుగునా క్రమం తప్పకుండా ర్యాంకులు సంపాదించుకొనే విద్యార్థులు ఫెయిల్ అవ్వడానికి కారణాలను ఖచ్చితంగా ఆలోచించగలగాలి. బాధ్యతతో తాము ఒక్కరేనా, మరి ఎవరికైనా ఇలాంటి పరిస్థితి ఎదురైందా అని బేరీజు వేసుకోవాలి. ఆదిశలో సిద్ధమైన నిర్ణయాలను ప్రణాళికను వేసుకోవాలి. అంతేకాని తమను తాము అంతం చేసుకొంటే తమ సమస్య పరిష్కారం అవుతుందని ఆలోచించటం తప్పు. విద్యార్థులు తమ హక్కుల గురించి తెలుసుకోలేకపోతున్నారు. సమస్యకు పరిష్కారం ఆత్మహత్య ఎంతమాత్రం కాదని. ఆత్మహత్య చేసుకోవటం వల్ల ఇప్పటి ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డును ఆదేశిస్తూ చేసిన ఉచిత రీవేల్యుషన్, రీకౌటింగులను అందుకోలేకపోయారన్నారు. ఆ అవకాశాలను పొందగలిగి నట్లయితే సత్ఫలితాలను పొందగలిగేవారని విద్యార్థులకు తొందరపాటు నిర్ణయాలు ఎంతమాత్రం తగదని తెలిపారు. యువత సంఘటిత శక్తిగా మారాలి కాని, ఇటువంటి నిర్ణయాలు అసమంజసం. ఉత్తీర్ణత కోసం,ప్రథమ స్థానంలో నిలవడం కోసం విద్యార్థులు పోటీపడడం సహజమే. అందువల్ల వారు తల్లిదండ్రుల నుంచి గురువుల నుంచి ర్యాంకుల పోరులో ఒత్తిడికి గురి కావడం,ఈనాటి అపసవ్య వైఖరికి దృష్టాంతం. ప్రతీ విషయం ఒక సవాలుగా తీసుకున్నా తద్వారా ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొవడం కూడా విద్యార్థులు నేర్చుకోవాలి. యువశక్తిని మేలుకొలుపే మహాత్మగాంధీ, వివేకానంద,అబ్దుల్‌కలాం వంటి మహనీయుల ప్రేరణత్మక సందేశాలు కుగ్రామమైన ఈ విశ్వ అంతర్జాలంలో సుదర్శన చక్రాలై తమ చుట్టూ తిరుగుతూ ఉండగా, జాగృతం కావాల్సిన యువశక్తి నిర్వీర్యమై జాతి వెలుగుకు వెలితి తెస్తే మన భవితకు ఏది దిక్కు అని ప్రశ్నించారు. ప్రతీ విద్యార్థి తమ మెదడు అలమర పొరలలో పోటీతత్వ సవాళ్ళతోపాటు , తలిదండ్రులపై బాధ్యతను కూడా నిక్షిప్తం చేసుకోవాలి. ఓటమిలోనే తిరుగులేని గెలుపు ఉంటుంది అని తెలుసుకోవాలి. ప్రపంచంలో ఎంతో మంది మేథావులు ఎన్నో సందర్భాలలో ఓటమి చవిచూసినవారే. ముఖ్యంగా విద్యార్థులు ఆరు విషయాలలో ధృఢత్వం పెంపొందించుకొని వాటిపై మాస్టర్ కావాలి. ఎం- మైండ్ పవర్ పెంచుకోవాలి, ఎ-ఎలర్ట్‌గా ఉండాలి, ఎస్-స్ట్రెస్‌ని తగ్గించుకోవాలి, టి-టెన్షన్‌ను వదిలేయాలి, యి-ఎఫిషియన్సీని అభివృద్ధి చేసుకోవాలి,ఆర్- రైట్స్‌ని గుర్తించాలి. విధానాలను ఆరోపణలతో నిందించే కన్నా ఆచరణలకు ప్రాధాన్యతను యిచ్చి తమ హక్కులను కాపాడుకోవాలి. అంతేకాకుండా మెదడును,మనసును నియంత్రించుకుంటూ నిలకడతో యువశక్తిని ఉత్తేజపరచుకోవాలన్నారు. ఈ గడ్డపై ప్రతీ జీవికి సహజంగా హక్కులు సంక్రమిస్తాయి వాటిని మనం మానవ హక్కులుగా పరిగణిస్తాం. ఒకదానిలో వైఫల్యం ఎదురైతే మరో దారిలో సాఫల్యం సాధించాలి. మనదేశ ఆధ్యాత్మికత ప్రకారం ఆత్మహత్య మహాపాపం. మానవ హక్కులు ఉన్నాయి కాని, ప్రాణం తీసుకునే హక్కు మాత్రం ఎవరికి లేదు. చట్ట రీత్యా ఆత్మహత్య ప్రయత్నం నేరం. ఈ విషయాలను గుర్తించి విద్యార్థులందరూ తమ జీవితాలను అభివృద్ధిపథంలో నడిపించాలని సూచించారు. అసతోమా - సద్గమయా..! తమసోమ - జ్యోతిర్గమయా..! మృత్యోర్మ - అమృతంగమయా...!

## ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్

ప్రపంచ వ్యాప్తంగా మానవహక్కుల కోసం పోరాడేందుకు 28-5-1961న ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఏర్పాటయింది. బ్రిటిష్ న్యాయవాది పీటర్ బెన్సన్ దీనిని స్థాపించాడు. ప్రధాన కార్యాలయం లండన్‌లో ఉంది. 150 దేశాల నుంచి 12లక్షల మంది సభ్యులున్నారు. మానవహక్కుల అణచివేత, మానవహక్కుల దుర్వినియోగానికి వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు మద్దతునివ్వడం, మానవహక్కుల దుర్వినియోగాన్ని ప్రపంచ దృష్టికి తీసుకురావడం ఈ సంస్థ చేస్తున్న పనులు. ఈసంస్థకు1977లో నోబెల్ బహుమతి లభించింది.

ఎం. సుకుమార్, కడప

# మానవ హక్కులు - సమగ్ర పరిశీలన

- డాక్టర్. ఘంటా సత్యానారాయణ

**హ్యూమన్ రైట్స్ ,కాకినాడ, జూన్ నెల**:-మానవ హక్కుల చైతన్యాన్ని మన సమాజంలో ఉన్న ప్రజలకు కలిగించడానికి జాతీయ,అంతర్జాతీయ సంస్థలైన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్, మరియు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా,అమ్నెస్టి ఇంటర్‌నేషనల్,ఏషియా వాచ్,కామన్ వెల్త్ ఆఫ్ హ్యూమన్ రైట్స్,పౌరహక్కుల వేదికలు, మానవహక్కుల వేదికలు ఉన్నాయి.

**మానవహక్కుల సర్వలౌకిక ప్రకటన :-** 1948 డిశంబర్ 10వ ఐక్యరాజ్యసమితి మానవహక్కుల సర్వలౌకిక ప్రకటన ఆమోదించి వెల్లడించింది. ఆసక్తి ఉన్న ప్రపంచ దేశాలను ఆహ్వానించి అసెంబ్లీలో 423(వి) తీర్మానం ద్వారా మానవహక్కుల దినమును 1950 నుండి అధికారికంగా అమలులోనికి తెచ్చింది. ప్రపథమంగా ప్రపంచ ప్రజలందరికి సమానంగా మానవహక్కులను అందుబాటులోనికి తెస్తు ఐక్యరాజ్యసమితి ఆధునిక మానవచరిత్రలో మైలురాయిగా నిలిచింది.

మానవ ప్రగతికి దోహదం చేసే పరిస్థితులే హక్కులు, సమాజ ఆమోదం పొంది చట్ట బద్ధమైనప్పుడు అవి అర్ధవంతమౌతాయి. జాతి,మత,కుల,లింగ ప్రాంతీయ తేడాలతో సంబంధం లేకుండా మానవులందరికి హక్కులు వర్తిస్తాయి. వ్యక్తి గౌరవాన్ని(ఔనత్యన్ని) పెంపోదించడనికి హక్కులు అవసరం.ఇవి మానవ నాగరికతకు నూతన ప్రమాణాలు.ఐక్యరాజ్యసమితి 1948లో మానవహక్కుల చార్టర్‌ను ఆమోదించింది. అందులో పెంపొందించిన ముఖ్య హక్కులు వాక్కు స్వాతంత్ర్యం,స్వేచ్ఛగా సంచరించే హక్కు,పనిహక్కు, తగిన విశ్రాంతి పొందే హక్కు,సమాజిక భద్రత హక్కు, విద్యహక్కు, జీవించే హక్కు, మతస్వాతంత్ర్యపు హక్కు, శాంతియుతంగా సమావేశమైయ్యే హక్కు, సంఘాలుగా ఏర్పడే హక్కు తదితరలు. ఈ హక్కులను భారత రాజ్యంగ పీఠికలో ప్రస్థావించిన అంశాలు ప్రతిబింబిస్తాయి.మన రాజ్యంగంలో 3వ భాగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులు ....ఐక్యరాజ్య సమితి సాధారణ సభ ఆమోదించిన, మానవ హక్కుల చార్టర్‌లో 2-21ప్రకరణలోని అంశాలతో ఏకీభవిస్తాయి. అదే విధంగా 4వ భాగంలో ప్రస్థావించిన ఆదేశ సూత్రాలు ఐక్యరాజ్య సమితి ఛార్టర్‌లోని22-28 ప్రకరణకు అనుగుణంగా ఉన్నాయి.

మానవహక్కులు వ్యక్తులకు,సమాజానికి,రాజ్యానికి మధ్య సరిహద్దుల్లా ఉంటాయి. తోటి వ్యక్తులు సమాజం ముఖ్యంగా ప్రభుత్వ వ్యవస్థల నుంచి (రాజ్యం)సగటు మనిషిని మానవహక్కులు కాపాడుతాయి. ప్రజాస్వామ్యము ప్రాచుర్యంలోనికి రావడంతో మానవులంతా సమానమనే భావనకు ప్రాధన్యం పెరిగింది. ప్రతి సమాజంలో కొన్ని వర్గాలకు చెందిన వారు చారిత్ర,సంఘీక,సంస్కృతిక,ఆర్ధిక కారణాల వల్ల వెనుకబడి ఉంటారు. వీరు మిగిలినవారితో సమానంగా రాజ్యం,సమాజం అందించే సదుపాయలను (హక్కులను)అనుభవించలేరు.దీనికి తోడు ఆధునిక కాలంలో శక్తివంతమైన వ్యవస్థగా రూపొందించిన ఉద్యోగిస్వామ్యం దానికి సేవ చేయడానికి బదులు ఆ నేపంతో సగటు పౌరుల హక్కులను తన అధికార దుర్వినియోగం ద్వారా కాలరాస్తుంది. ఈ నేపధ్యంలో సాదారణ పౌరుని కనీసం హక్కులను కాపాడడానికి స్వాతంత్ర్యంగా నిస్పక్షపాతంగా వ్యవహరించే యంత్రాంగం అవసరమైనది. అదే మానవహక్కుల కమీషన్.

**జాతీయ మానవహక్కుల కమీషన్ :-** దేశంలో జాతీయ మానవహక్కుల కమీషన్ 1993లో పనిచేయడం ప్రారంభించింది. ఇది మానవహక్కుల రక్షణ చట్టం 1993 నిబంధనల మేరకు పనిచేస్తుంది. దీనిని 2006లో సవరించారు. ఇదే చట్ట ప్రకారం రాష్ట్రా స్థాయిలో కూడా మానవహక్కుల కమీషన్‌కు ఏర్పాటుకు అవకాశం ఏర్పాడింది. కమీషన్ అధ్యక్షులుగా పదవి విరమణ చేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యవహరిస్తే మిగిలిన 4గురు సభ్యులలో ఒకరు పదవి విరమణ చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి. మరో ఒక్కరు పదవి విరమణ చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి,మిగిలిన ఇద్దరు మానవహక్కుల పరిరక్షణ కార్యకలాపాలలో అనుభవం ఉన్న వ్యక్తులు. వీరితోపాటు జాతీయ షెడ్యూల్డు కులాల అధ్యక్షులు, జాతీయ షెడ్యూల్డు తెగల కమీషన్ అధ్యక్షులు, జాతీయ అల్పసంఖ్యాక వర్గాల కమీషన్ అధ్యక్షులు,జాతీయ మహిళ కమీషన్ అధ్యక్షులు పదవి రిత్యా ఎక్స్‌ఆఫిష్యో సభ్యత్వం కలిగివుంటారు. వీరిని రాష్ట్రపతి నియమిస్తారు. ప్రధానమంత్రి అధ్యక్షతన లోక్‌సభ స్పీకర్ ,హోంశాఖ మంత్రి,లోక్‌సభ,రాజ్యసభ ప్రతిపక్షనాయకులు రాజ్యసభ డిప్యూటి చైర్మన్ సభ్యులుగా ఉన్న కమీటీ సిఫార్సుల మేరకు కమీషన్ సభ్యులను నియమిస్తారు. పదవికాలం 5సం॥రాలు లేదా 70సం॥ల వయస్సు వచ్చేవరకు (ఏది ముందైతే అది)సభ్యులు వయోపరిమితికి లోబడి రెండవసారి ఎంపిక కావచ్చు. వీరిని తోలగించే విధానం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సభ్యులను తొలగించే ప్రక్రియను పోలియుంటుంది. ప్రస్తుతం కమీషన్‌కు తాత్కలిక చైర్‌పర్సగా జస్టిస్ సిరియాక్ జోసఫ్ ఉన్నారు.

**కమీషన్ విధులు :-**1.మానవహక్కుల ఉల్లంగన లేక ఉల్లంగనను నివారించడంలో ప్రభుత్వోద్యోగి విఫలమైనప్పుడు కమీషన్ తనంతట తానుగా ఫిర్యాదు ఆధారంగా విచారణ జరపడం.2.కోర్టు అనుమతితో మానవహక్కుల ఉల్లంగనకు సంబంధించిన కేసులో కమీషన్ కక్షిదారునిగా చేరడం.3.రాష్ట్రప్రభుత్వానికి తెలియజేసి జైళ్ళను ఇతర నిర్బంధ గృహలను సందర్శించి తనిఖీచేయడం.అక్కడ ఉన్న వారికి వసతుల కల్పనపై విచారించడం, అవసరమైన సూచనలు ఇవ్వడం.4.మానవహక్కుల పరిరక్షణకు రాజ్యంగంలో పొందుపర్చిన అంశాలను చట్టపరమైన నిబంధనలను నిరంతరం సమీక్షిస్తూ వాటి సమర్ధ అమలుకు తగు సూచనలు ఇవ్వడం.5.మానవహక్కులను అనుభవించడంలో ఎదురౌతున్న అంశాలను (ఉగ్రవాద చర్యలతో సహా)సమీక్షించి వాటిని తొలగించడానికి తగు సూచనలు ఇవ్వడం. 6.మానవహక్కుల పరిరక్షణకు రూపొందించిన అంతర్జాతీయ ఒప్పందాలను సమీక్షించి అవసరమైన సిఫార్సులు చేయడం.7.మీడియా ఇతర ప్రసార సాధానాల ద్వారా సమాజంలో మానవహక్కులపై చైతన్యం కలిగించడం.8. మానవహక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్న స్వచ్ఛంద సేవసంస్థలను ప్రోత్సహించడం.9.మానవహక్కుల పరిరక్షణకు అవసరమైన ఇతర చర్యలు తీసుకోవడం.

**అధికారాలు :-** మానవహక్కుల రక్షణ చట్టనిబంధనల ప్రకారం స్వీకరించిన అభియోగాలను విచారించడానికి కమీషన్‌కు

సివిల్ న్యాయ స్థాన అధికారులుంటారు. ఆ మేరకు 1.సాక్షులను హాజరవ్వమని ఆదేశించడం. 2.అవసరమైన అధికార పత్రాలను సేకరించడం. 3.ఆదారాలను సేకరించడం. 4.ప్రభుత్వ కార్యలయం లేదా న్యాయస్థానాలనుండి అధికార పత్రాలను సేకరించడం. 5.సాక్షులు లేదా పత్రాలను పరిశీలించడం ,కమీషన్లు జారిచేయడం,ఇతర విషయాలను పరిశీలించడం.

**విచారణ ప్రక్రియ :–** కమీషన్ తాను స్వీకరించిన ఫిర్యాదులను విచారించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అవసరమైన సమాచారాన్ని కోరుతుంది. నిర్ణిత వ్యవధిలో సంబంధిత పాలన యంత్రంగం నుంచి తగిన స్పందన లభించకపోతే స్వయంగా విచారణ చేపడుతుంది. విచారణ తర్వాత కమీషన్ తీసుకొనే చర్యలు. 1.మానవహక్కుల ఉల్లంగన ప్రభుత్వ ఉద్యోగి నిర్లక్ష్య వైఖరివల్ల సంభవించిందని కమీషన్ అభిప్రాయపడితే సంబంధిత ఉద్యోగిపై చర్య తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. 2.హైకోర్టు,లేదా సుప్రీంకోర్టును అవసరమైన ఉత్తర్వులు (రిట్) జారీ చేయమని కోరుతుంది. 3.బాధితులకు తగిన నష్టపరిహారం అందించమని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. 4.సాయుధ బలగాలు మానవహక్కుల ఉల్లంఘనకు పాల్పడినట్లు అభియోగాలు వచ్చినప్పుడు కమీషన్ కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన వివరణ కోరుతుంది. దీని ప్రాతిపదికగా సిఫార్సులు చేస్తుంది. వాటి అమలు తీరుపై కేంద్ర ప్రభుత్వం 3నెలలలోపు కమీషన్‌కు నివేదికను సమర్పించాలి.

**కమీషన్ స్వీకరించని అభియోగాలు :–**1.ఏడాది కంటే ఎక్కువ కాలం క్రితం సంభవించిన సంఘటనల మీద ఫిర్యాదులు, 2.న్యాయస్థాన పరిధిలో ఉన్న అంశాలు. 3.స్పష్టత లేని అకాశరామన్న ఫిర్యాదులు 4.ఉద్యోగపని షరతులకు సంబంధించిన విషయాలు. 5.ప్రాముఖ్యంలేని అంశాలు.

**కమీషన్ దృష్టికి వచ్చిన ఫిర్యాదులు :–** పోలీసులకు సంబంధించి:– బాదితుల ఫిర్యాదుల మీద చర్యలు తీసుకోవడానికి నిరాకరించడం, 2.తప్పుడు కేసులు భనాయించడం. 3.నిర్బంధంలో ఉన్నప్పుడు హింసించడం. 4.ప్రజల అక్రమ నిర్భంధం. 5.ఇతర హింసలు. 6.నిర్భంధంలో మరణాలు. 7.ఎన్‌కౌంటర్‌లు, 8.ఖైదీలను హింసించడం,కనీస వసతులు కల్పించకపోవడం.

1.షెడ్యూల్డ్ కులాల, 2.షెడ్యూల్డ్ తెగల వారిపై హత్యచారాలు, 3.వెట్టిచాకిరి బాల కార్మిక వ్యవస్థ, 4. మతపరమైన హింసలు, 5.బాల్య వివాహాలు, 6.వరకట్న వేదింపులు, 7.లైంగికవేదింపులు. 8.మహిళపై ఆత్యచారం.

కమీషన్ ఇప్పటి వరకు చర్య తీసుకున్న విషయాలు :–1.పౌరహక్కుల పరిరక్షణకు చర్యలు. 2.ఉగ్రవాద నివారణ చట్ట సమీక్ష, 3.పోలీసు ప్రధాన కార్యలయాలలో మానవహక్కులు విభాగం ఏర్పాటు, 4. నిర్బంధ మరణాలు,హత్యచారాల నిరోధానికి చర్యలు, 5.పోలీసు,జైళ్ళు వ్యవస్థల్లో సంస్కరణకు సిఫార్సులు, 6.జైళ్ళను మానసిక రోగుల హాస్పత్రులను సందర్శించడం. 7.అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు సూచనలు, 8.సంచార తెగల హక్కుల పరిరక్షణ, వితంతు సంక్షేమం, 9.సాయుధ బలగాలకు పోలీసు ఉద్యోగులకు ప్రభుత్వోద్యుగులకు,విద్యార్థులకు మానవహక్కుల పరిరక్షణలో అవగాహన కల్పించడం. 10.స్వచ్ఛంధ సంస్థలకు మానవహక్కుల పరిరక్షణలో తగిన సహాకారాన్ని అందించడం. 11.మానవహక్కుల మీద అధ్యాయనం చేయడం, 12.వార్షిక నివేదికలను రూపొందించడం.

**రాష్ట్ర మానవహక్కుల కమీషన్లు :–**రాష్ట్రాలలో కూడా మానవహక్కులు కమీషన్లు ఏర్పాడ్డాయి. మానవహక్కుల పరిరక్షణ చట్టం 1993.నిబంధనల మేరకు పదవి విరమణ చేసిన ప్రధాన హైకోర్టు న్యాయమూర్తి కమీషన్‌కు అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. పదవి విరమణ చేసిన హైకోర్టు న్యాయమూర్తి, లేదా జిల్లా న్యాయమూర్తి (కనీసం 7ఏళ్ళ అనుభవం) మానవహక్కుల పరిరక్షణలో అనుభవం ఉన్న వ్యక్తులను కమీషన్ సభ్యులుగా గవర్నర్ నియమిస్తారు. ముఖ్యమంత్రి అధ్యక్షునిగా విధాన సభ స్పీకర్ హోంశాఖ మంత్రి విధానసభ ప్రతిపక్ష సభ్యులతో ఏర్పడిన కమీటీ సిఫార్సుల మేరకు కమీషన్ సభ్యులను నియమిస్తారు. రాజ్యంగంలోని 7వ షెల్యూడ్డులో పొందు పరిచిన రాష్ట్ర ఉమ్మడి జాబితాల్లోని అంశాలకు సంబంధించి మానవహక్కుల ఉల్లంఘన ఘటనలన్ని దీని పరిధిలోకి వస్తాయి. కమీషన్ విధి విధానాలు జాతీయ కమీషన్ విధివిదానాలను పోలిఉంటాయి. సభ్యులను తొలగించే అధికారం రాష్ట్రపతికి మాత్రమే ఉంటుంది. సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అనుమతితో రాష్ట్రా ప్రభుత్వం మానవహక్కుల న్యాయస్థానాలను ఏర్పాటుచేయవచ్చు ఇవి ప్రత్యేక న్యాయస్థానాలు. కేసులను వాదించడానికి ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ని నియమించవచ్చు.

కమీషన్‌ల పనితీరు :– బాధితరాహిత్యంగా వ్యవహరించే పాలన యంత్రాంగాన్ని ముఖ్యంగా పోలీసు వ్యవస్థను,జవాబు దారితనం చేయడంలో కమీషన్లు కొంతమేరకు విజయవంతమైనప్పటికి మానవహక్కుల చట్టాన్ని సవరించి కమీషన్లకు మరిన్ని అధికారాలు అవసరం. అవసరం మేరకు వనరులు (మానవ ఆర్థిక)లేక కమీషన్లు సతమతమౌతున్నాయి. కమీషన్ల గురించి దేశంలో 90శాతం ప్రజలకు అవగాహన లేదంటే ఆతిశయోక్తికాదు. దీని పరిధిని సాయుధబలగాలకు విస్తరింపచేయకపోవడం పెద్దలోపం. ఈశాన్య సరిహద్దు రాష్ట్రాలలో జమ్మూకాశ్మీర్ రాష్ట్రాలలో మానవహక్కుల ఉల్లంఘన ప్రధానంగా సైనిక బలగాల వల్లనే జరుగుతుంది. అనేక సందర్భాలలో కేంద్ర,రాష్ట్రా ప్రభుత్వాల కమీషన్లకు సహకరించడంలేదు. చురుకైన పౌరసమాజం మానవహక్కుల స్పృహ కలిగిన ఉద్యోగి స్వవ్యం,రాజకీయ నాయకుల్లో చిత్తశుద్ధి ఈ మూడు అంశాలు మానవహక్కుల కమీషన్లను బలోపేతం చేస్తాయి. ఐక్యరాజ్య సమితి 1948 డిశంబర్ 10న విశ్వమానవ హక్కుల ప్రకటన ద్వారా మానవాళికి మానవహక్కులను అందించింది. అందుకే డిశంబర్ 10 అంతర్జాతీయ మానవహక్కుల దినముగా అన్ని దేశాలలో జరుపుకుంటారు. మానవహక్కుల ఉల్లంఘనల ఫిర్యాదులను సత్వరం విచారించడానికి కోర్టుతోపాటు మనదేశంలో జాతీయ,రాష్ట్ర స్థాయిలో మానవహక్కుల కమీషన్లు ఏర్పాటు అయ్యాయి.

కమీషన్ల చిరునామాలు

1.జాతీయ మానవహక్కుల కమిషన్:–ఫరీద్‌కోట్ హౌస్,కోపర్నికస్ మార్గ్,న్యూఢిల్లీ–110001 ,ఫోన్: 01123384012 , హెల్ప్‌లైన్:09810298900

2.ఆంధ్రప్రదేశ్ మానవహక్కుల కమీషన్: గృహకల్ప కాంప్లెక్స్,ఎంజిరోడ్,నాంపల్లి, హైదరాబాద్–500001, ఫోన్:040–24601574, ఫాక్స్: 0404– 24601573.

మానవహక్కుల మద్దతుదారులకు జాతీయ మానవహక్కుల కమీషన్ సహాకారం:

మానవహక్కుల మద్దతుదారుల పరిరక్షణ కోసం జాతీయ మావనహక్కుల కమీషన్(ఎన్‌హెచ్‌ఆర్‌సి)కృషి చేస్తోంది. మానవహక్కుల మద్దతుదారుల కోసం ఫోకల్ పాయింట్‌ను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ అధికారుల ద్వారా వీరికి ఎదురయ్యే వేదింపుల పరిష్కారానికి

ఈ ఫోకల్ పాయింట్ ఉపయోగపడుతుంది. మానవ హక్కుల ప్రకటన ఆమోదం పొందిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ఏటా డిశంబర్ 9న సందేశాన్ని విడుదల చేస్తోంది. 2011 నుంచి ఏటా ఈ సందేశాన్ని ఇస్తోంది. మానవహక్కుల మద్దతుదారుల హక్కుల ఉల్లంఘన జరిగినట్లు తన దృష్టికి వచ్చిన ప్రతిసారి ఎన్‌హెచ్‌ఆర్‌సి గట్టి సందేశాన్ని ఇస్తోంది వారిని బాదించవద్దని సంబంధిత ప్రభుత్వానికి గట్టిగా తెలియజేస్తోంది. వీరు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ అధికారులకు,సిబ్బందికి అవగాహన కల్పించాలని కోరుతూ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఎన్‌హెచ్‌ఆర్‌సి లేఖలు రాసింది. దేశంలో మానవహక్కుల వాతావరణంలో మేలైన మార్పును తీసుకురావడంలో భాగస్వాములుగా మానవహక్కుల మద్దతుదారులను పరిగణించాలని తెలిపింది. విచారణ,నష్టపరిహారం మొదలైన వాటికి సిఫారసు చేస్తూ మానవహక్కుల మద్దదారుల లక్ష్యాన్ని పరిరక్షించేందుకు చురుగ్గా చర్యలు తీసుకుంటోంది. మానవహక్కుల మద్దతుదారుల కేసులను ఎన్‌హెచ్‌ఆర్‌సి వెబ్‌సైట్‌లో ప్రచురిస్తోంది. క్రమం తప్పకుండా అప్ డేట్ చేస్తోంది.

క్యాంపు సిటింగ్ ఓపెన్ హియరింగ్ సందర్భాలలో మానవహక్కుల మద్దతుదారులతో ఎన్‌హెచ్‌ఆర్‌సి సంభావిస్తుంది. మానవహక్కుల మద్దతుదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి సమాచారాన్ని ఇచ్చినప్పుడు జాగ్రత్త పరిశీలిస్తుంది.వీరు దాఖలు చేసిన కేసులకు ప్రాధాన్యం ఇస్తుంది. అవసరమైన సహాయం అందజేయాలని సిఫారస్సు చేస్తుంది. ఫోకల్ పాయింట్ ద్వారా ప్రజలకు కూడా మానవహక్కుల మద్దతుదారులపై కూడా అవగాహన కల్పిస్తుంది. ఫోకల్ పాయింట్ వద్ద సంప్రదించావలసిన అధికారి పేరు శ్రీశ్రీనివాస తామత్.డిప్యూటిరిజిస్ట్రార్(లా)అండ్ నోడల్ ఆఫీసర్(ఫోకల్‌పాయింట్ ఫర్ హ్యూమన్ రైట్స్ డిఫెండర్స్) మానవహక్కుల మద్దతుదారులు ఫోకల్ పాయింట్‌ను ఎల్లవేళ సంప్రదించవచ్చు. ఫోకల్ పాయింట్ ఫోన్ నెంబర్ :24663276,ఈమెయిల్ హెచ్‌ఆర్‌డి-ఎన్‌హెచ్‌ఆర్‌సి ఎన్ఐసి.ఇన్.

మానవహక్కుల మద్దతుదారులపై వేదింపు కేసుల్లో ఎన్‌హెచ్‌ఆర్‌సి సిఫార్సులు అమలెయ్యే విధంగా ఫోకల్ పాయింట్ జాగ్రత్త వహిస్తుంది.ఫోకల్ పాయింట్ దేశంలో అన్ని మూలలకు వెళ్ళింది. ప్రజాసంఘాలు ప్రభుత్వేతర సంస్థలు నిర్వహించిన వర్కు షాపులో సెమినార్‌లు రోడ్డు షోలలో పాల్గొని మానవహక్కుల ఉద్యమకారుల గురించి అవగాహన కల్పిస్తుంది. వీరి గురించి ఒక పుస్తకాన్ని 2013లో ప్రచురించింది. దీనికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. మానవహక్కుల కౌన్సిల్ రిజిస్టర్ నెంబర్986స్వచ్ఛంద సంస్థ మానవహక్కుల మద్దతుదారులను ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో జిల్లాల వారీగా గుర్తించి మానవహక్కులపై అవగాహన పౌరులుగా మన భాధ్యత తదితర అంశాలపై సమావేశాలను,సదస్సులను ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలలో నిర్వహింస్తోంది. డిశంబర్ 9, 2017న మానవహక్కుల పరిరక్షకుల దినోత్సవ సందర్భముగా పోస్టర్‌లను ఆవిష్కరిస్తుంది. మానవహక్కుల అనేది మానవులకు సంక్రమించే హక్కులు మరియు స్వేచ్ఛలు ఈ బావనను ప్రతిపాదించిన వారు సాధారణంగా ప్రతి ఒక్కరూ వారు కేవలం మానవులైన కారణంగానే కొన్ని హక్కులకు అర్హులని పేర్కొన్నారు. కాబట్టి మానవహక్కులనేవి ఒక సార్వత్రిక మరియు సమసమాజ శైలికి చెందినవి.వాస్తవ మానవ నైతికత యొక్క భాగంగా మాత్రమే అటువంటి హక్కులు ఉంటాయి. ఎందుకంటే న్యాయబద్ధ నైతిక సూత్రాలు లేదా సహజహక్కులు బలమైన కారణాలచే లభిస్తాయి. లేదా అంతర్జాతీయ చట్టం పరిధిలో లేదా జాతీయ స్థాయిలో చట్టబద్ధమైన హక్కులుగానో లభిస్తాయి. కాని పైన చెప్పిన భావనలలో ఎందులోను దేనిని మానవహక్కుగా పరిగణించాలో,పరిగణించకూడదో అనే విషయంపై ఏకాభిప్రాయం లేదు. మరియు మానవహక్కుల అమూర్త భావన అనేది ఎప్పుడూ తీవ్ర వేధాంత చర్చ మరియు విమర్శకు దారితీస్తూనే ఉంది.

# విద్యార్థి వీసాల కోసం అమెరికా యాప్

## ప్రయోగాత్మకంగా భారత్‌లో అమలు, వచ్చే నెలలో ఆవిష్కరణకు కసరత్తు ,విద్యా సంస్థలు,వీసా ప్రక్రియపై సమాచారం

అమెరికా వెళ్ళి చదువుకోవాలనుకునే వారి కోసం విద్యార్థి వీసా,విద్యా సంస్థల సమాచారాన్ని అందజేసేందుకు అమెరికా ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను తీసుకురానుంది. విద్యార్థి వీసా కోసం ఎలా దరఖాస్తు చేయాలి. విద్యా సంవత్సరం ఎప్పుడు ప్రారంభింభమౌతుంది. ఏయే కోర్సులకు స్కాలర్‌షిప్స్ లభిస్తాయి. వీసా కోసం ఎలాంటి ధ్రువపత్రాలు కావాలి. ఎప్పుడు దరఖాస్తు చేసుకోవాలి. వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ తీసుకోవటం ఎలా..? తదితర అంశాల్లో భారతీయ విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేందుకు యాప్‌ను రూపొందిస్తోంది. అమెరికాలో ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యవరకు చదువుకునే విద్యార్థులు వీసా(ఎఫ్-1) కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అలా వెళ్ళే విద్యార్థులు అక్కడి కొన్ని బోగస్ విద్యాసంస్థల వలలో చిక్కుకుని అవస్థలు పడుతున్నారు. సరైన విద్యాసంస్థ లేదా విశ్వవిద్యాలయాన్ని ఎంచుకునేందుకు అమెరికా ప్రభుత్వం వివిధ వెబ్‌సైట్లు,ఫేస్‌బుక్,రాయబార కార్యాలయం,అమెరికన్ కార్నర్ పేరిట కేంద్రాలతోపాటు వై-యాక్సిస్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు సలహాలు సూచనలు అందచేస్తోంది. విద్యార్థులకు మరింత చేరువయ్యేందుకు యాప్‌ను తీసుకొస్తోంది. ఇందులో అనుమతి పొందిన విశ్వవిద్యాలయాలు,విద్యా సంస్థల సమాచారం ఉంచాలని నిర్ణయించింది. ఈ(జూన్) నెలలో యాప్‌ను ఆవిష్కరించేందుకు కసరత్తు చేస్తున్నట్లు అమెరికా రాయబార కార్యాలయంలోని విద్యా,సాంస్కృతిక వ్యవహారాల ప్రతినిధి కారల్ ఆడమ్ చెప్పారు.

అమెరికాలో 400 విశ్వవిద్యాలయాలు,4,700 విద్యాసంస్థలు ఉన్నాయి. వీటిలో వివిధ దేశాలకు చెందిన సుమారు 10లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. భారత్ నుంచి ఏటా దాదాపు రెండు లక్షల మంది అమెరికా వెళ్ళి చదువుకుంటున్నాట్లు ఓపెన్ డోర్ పేరిట అమెరికా ప్రభుత్వం విడుదలచేసే గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వారిలో 70శాతం మంది 300 నుంచి400 విశ్వవిద్యాలయాల్లోనే చదువుతున్నారు. భారతీయ విద్యార్థుల్లో అత్యధికులు దక్షిణాదిరాష్ట్రాలలోని చెన్నై,హైదరాబాదు,అమెరికన్ కాన్సులేట్ నుంచి వీసాలు పొందుతున్నట్లు కారల్ ఆడమ్ చెప్పారు. ఇక్కడి విద్యార్థులకు సూచనలు,ఇచ్చేందుకు యాప్‌ను అమెరికా రూపొందిస్తోంది. అమెరికా వెళ్ళే వారిలో అత్యధికులు ఈ రాష్ట్రాల వారే కావటంతో వారు ఎక్కడా మోసపోకుండా ఉండేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ప్రయోజనకరంగా ఉందని అంచనా వేసిన తరువాత ఇతర దేశాలకు విస్తరించాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది. విద్యాసంవత్సరం ఇప్పుడిప్పుడే ప్రారంభమైన నేపథ్యంలో జూన్ నెలలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు కారల్ ఆడమ్ స్పష్టం చేశారు.

-కె.గంగాధర్,కాకినాడ

# అవినీతికి అదుపేది




అక్రమార్జనకు అడ్డాగా ప్రభుత్వ శాఖలు...
ఎవరికి వారే దోచుకొంటున్న వైనం..
విసిగిపోతున్న జిల్లా వాసులు....
అయిన అదుపుచేయలేని ప్రభుత్వ అధికార యంత్రాంగం...
అవినీతి నిరోధకశాఖ మనుగడలో వైఫల్యం...
ప్రభుత్వం అవినితిని అరికట్టలేదనే అభిప్రాయం ప్రజల్లో రాకుండా చూడాలి.

హ్యూమన్ రైట్స్ ,భద్రాద్రి కొత్తగూడెం, జూన్ నెల:- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రభుత్వ శాఖలు అవినీతికి అడ్డాగా మారుతున్నాయని జిల్లా ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. జిల్లా స్థాయి అధికారులు తమ పని ఒత్తిడిలో క్రింది స్థాయి సిబ్బందికి ఇస్తున్న అవకాశాలను కొందరు ప్రభుత్వ కార్యలయాలను అవినీతికి అడ్డాలుగా మారుస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు తమ కార్యాలయం పరిధిలోనే జరిగే అవినీతి పరులను గుర్తించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారా ? లేక వాటాలకు చేతులు జాపుతున్నారా..?అని కొందరు అనుకుంటుంటే మరి కొందరు అధికారులే వాటాలకు చేతులు జాపుతున్నారనే అభిప్రాయంతో జిల్లా ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు కనీసం తమ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంధినైనా అవినీతికి దూరంగా వుంచి వారిచే జిల్లా యంత్రాంగాన్ని అవినీతి రహిత పాలన చేయాలని జిల్లా ప్రజల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా స్థాయిలోనే కాక గ్రామస్థాయి,మండల స్థాయి,పంచాయితీ స్థాయి అధికారులు సైతం అవినీతికి అలవాటుపడి జిల్లా ప్రజలను వేధిస్తున్న, అవినీతి అరాచకాలు ఎన్నో జరుగుతున్న బయటకు చెప్పుకొనేందుకు ప్రజలకు సరైన అవగాహన లేక అధికారుల లంచగొండి తనానికి బందీలుగా మారుతున్నారు. అవినీతి నిరోధకశాఖ అధికారులు తమకొచ్చిన ఫిర్యాదులపై స్పందించటమే కాకుండా తమ శాఖ పనితీరును గ్రామ స్థాయి నుండి ప్రచారం చేసినట్లయితే కొంతవరకైనా అవినీతిని నిర్మూలించవచ్చని జిల్లా ప్రజలు అశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద,అంగన్‌వాడి కేంద్రాల వద్ద, ప్రభుత్వ పాఠశాలల వద్ద అవినీతి నిరోధక శాఖ వారి పనితీరు, సంప్రదించు ఫోన్ నెంబర్లు కలిగిన బోర్డులను ఏర్పాటు చేసి గ్రామాలలో ఉన్న యువకులలో అవినీతి నిరోధక శాఖ యొక్క పనితీరుపై అవగాహన కల్పించినట్లయితే ప్రభుత్వ కార్యలయాలలో పనిచేసే కొందరైనా లంచాలు తీసుకొనేందుకు భయపడతారని జిల్లా ప్రజలు అభిప్రాయపడుతున్నారు. జిల్లా స్థాయి అధికారులు ఇకనైనా మేలుకొని ముందుగా తమ కార్యాలయాలలో పనిచేసే సిబ్బందిలో అవినీతిని నిర్మూలించగలిగితే కొంతమేరకు జిల్లాలో అవినీతిపరులు తగ్గుతారని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు. అవినీతి నిరోధకశాఖ అధికారులు తమ మనుగడను విస్తృతపరిచి ప్రతి మండలస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి అవినీతిలో చిక్కిన జలగల బండారాన్ని బయటపెడుతూ ప్రజలలో అవగాహన కల్పించగలిగితే జిల్లాలో చాలా వరకు అవినీతి పరుల ఆటలు కట్టడి చేయగలరని అలా కాని పక్షంలో ముఖ్యమంత్రి కె.సి.ఆర్ పరిపాలన,ఆయన అందించే పథకాలు ఎంత అద్భుతంగా ఉన్న ఆయన హాయంలో అవినీతి అంత భయంకరముగా ఉందనే అభిప్రాయం ప్రజల నుండి వ్యక్తమయ్యే పరిస్థితులు కూడా ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని దానిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని కొందరు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

మొహమ్మద్ నసీర్‌మియా, భద్రాద్రి కొత్తగూడెం

# అవినీతి రహిత పరిపాలనలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు

హ్యూమన్ రైట్స్ ,కాకినాడ, జూన్ నెల:- అవినీతిరహిత పరిపాలనతో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పనిచేయాలి. అవినీతిలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న తెలుగురాష్ట్రాల ప్రభుత్వ శాఖలు. ప్రతీ 5సం॥రాలకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో మా పథకాలు చూడండి, క్రొత్త క్రొత్త పథకాలు పెట్టాము. ప్రతీ ఒక్కరికి అవి అందుతున్నాయా..?లేదా..?ఆ పథకాలే మరోసారి పరిపాలన పగ్గాలు చేపట్టుటకు దొహదపడతాయని వాటి కోసం ప్రయాసపడుటమే కాక అవినీతి రహిత పాలన కొరకు తగినచర్యలు తీసుకోవాలి. పథకాల పబ్లిసిటి కోసమే అధికారులు పనిచేయకుండా రాబోయే తరాల భవిష్యత్, అభివృద్ధికి పాటుపడే విధంగా అవసరమైతే కొన్ని కఠినమైన చట్టాలను రూపొందించి మంచి పరిపాలన అందంచగలిగితే ప్రజలు సంతోషిస్తారు. లేకపోతే ఎన్ని పథకాలు పెట్టిన ఎన్ని రకాల కార్యక్రమాలు చేసిన, పబ్లిసిటి పేరుతో కోట్లు ఖర్చుపెట్టిన చివరికి మిగిలే అపవాదు ఏమిటంటే అవినీతిని ఆరికట్టలేకపోయారు, ప్రజలను దొచుకుతుంటున్నారు అనేది ఎన్నికల సమయంలో మీ ముందుండే ఆ మాటలు మీకు సవాలుగా మారి మి విజయానికి ఆటంకం కలిగించవచ్చు. పరిపాలన అనేది మంచి వాతావరణంలో ప్రజలు తమ హక్కులను వినియోగించుకునేలా ప్రజల జీవనం, చదువు,ఆరోగ్యం, వైద్యం,రైతులు, చేతివృత్తులు, అవినీతి నిరోధం, నేరాల అదుపు,జీవనోపాది పై ప్రత్యేక దృష్టి నిలిపి ప్రజల సంక్షేమంపై శ్రద్ధ కలిగివుంటే పబ్లిసిటికి డబ్బు ఖర్చుపెట్టకుండానే అట్టివారికి ప్రజలు బ్రహ్మరథంపడతారు. ఉదా:-దివగంత మాజీముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు, దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, ప్రస్తుత తెలంగాణా ముఖ్యమంత్రి వర్యులు కె.చంద్రశేఖర్ లాంటి వారిని మనం చూడవచ్చు. ఏ ముఖ్యమంత్రి అయితే భూమి మీద శ్రద్ధ కలిగివుంటాడో ఆ రాష్ట్రం సుఖ:సంతోషాలతో అబివృద్ధి పథంలో నడుస్తుంది.

-కె.వెంకటేశ్వరరావు,రాజమండ్రి

# అక్రమ దందాకు అడ్డాగా ఆర్టిఏ కార్యలయాలు

హ్యూమన్ రైట్స్ ,భద్రాద్రి కొత్తగూడెం, జూన్ నెల:– ఏజెంట్ల వ్యవస్థను పెంచి పోషిస్తున్న అధికారగణం:
లైసెన్సులు,రిజిస్ట్రేషలకు, ఒకొక్కదానికి ఒకొక్కరేటు నిర్ణయం:
వాహన దారులకు,అధికారులకు మధ్య దళారులుగా కమీషన్ ఎజెంట్లు...

భద్రాధికొత్తగూడెం :ప్రజలకు ప్రభుత్వపాలన అందుబాటులోకి వచ్చి స్వపరిపాలన కొనసాగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల వ్యవస్థను వికేంద్రికరించినప్పటికి అధికారులు మాత్రము ఆ దిశగా పాలన కొనసాగించకుండా అక్రమ దాందాలకు పాల్పడుతూనే ఉన్నరన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాల వికేంద్రికరించడంలో జిల్లా స్థాయి అందుబాటులో ఉన్నప్పటికి బాధిత ప్రజలకు సక్రమంగా పాలన కొనసాగించడంలో అధికారులు ఘోరంగా విఫలమౌతున్నారు. ఈ నేపధ్యంలో భద్రాది కొత్తగూడెం జిల్లా ఆవిర్భవించిన అనంతరం జిల్లాలో రవాణాశాఖ జిల్లా కార్యాలయం ఏర్పాటైనప్పటికి కొంతమంది అవినీతి అధికారుల ధనదాహానికి వాహనదారులు ముడుపులు చెల్లించకుండా లైసెన్సు కాని వాహనాల,రిజిస్ట్రేషన్లకాని త్వరితగతిన చేయడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. కాకి బట్టలు ధరించిన పోలీసు యంత్రాంగంలో కరుకుధనంపోయి ప్రజలకు జవాబుదారిగా ఉంటూ సత్వరమే న్యాయం చేస్తున్నారు. కాని కాకి బట్టలు ధరించిన రవాణాశాఖ అధికారులు అక్రమ సంపాధన కోసం కరుకుతనాన్ని మరింత రెట్టింపు చేసారు. రవాణాశాఖ కార్యలయంలో అడుగుపెట్టాలంటేనే వాహన దారులకు వెన్నులో వణుకుపట్టుకుంటుంది. నూతన వాహనాలకు రిజిస్ట్రేషన్ల చేయించాలన్న,నూతనంగా లైసెన్సులు పొందాలన్నా అధికారులు నిర్ణయించిన మేరకు ముడుపులు చెల్లిస్తేనే సక్రమంగా సంబంధిత కాగితాలు చేతికి అందుతాయి. లేదంటే ఎదో ఒక కుంటిసాకును చూపిస్తూ రోజుల తరబడి ప్రజలను తమ కార్యలయానికి కాళ్ళు అరిగేలా త్రిప్పుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఏర్పాటై ఉన్న ఆర్టిఏ ఏజెంట్ల వ్యవస్థను రద్దుచేస్తున్నట్లు రాష్ట్ర రవాణాశాఖ అధికారులు బహిరంగ ప్రకటన చేసినప్పటికి భద్రాద్రి కొత్తగూడెంలోని రవాణాశాఖ కార్యలయంలో సదరు ఏజెంట్లను అనధికారికంగా కొనసాగించడంలో వాహనదారులు దొపిడికి గురౌతున్నారు. నూతన వాహనాలకు రిజిస్ట్రేషన్ చేయించే సమయంలో కార్యలయంలోని అధికారులు చూచించే "ప్రకారం అనాధికారికంగా కొనసాగుతున్న ఆర్టిఏ ఏజెంట్లు సంబంధిత వాహనదారుల నుండి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నరన్న విమర్శలు ఉన్నాయి. అలాగే రిజిస్ట్రేషన్ల రెన్యూవల్‌కు ఒక రేటు,లైసెన్సుల రెన్యూవల్‌కు మరో రెటు నిర్ధారించిన ప్రకారం వాహన దారులు చెల్లించవలసిన పరిస్థితి నెలకొంది. అధికారులు సూచించిన మేరకు ముడుపులు చెల్లించలేకపోతే వాహనల తనిఖిల సమయంలో సదరు వాహనదారుడు దొరికితే అంతకంతకు పెనాల్టిలు పెంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తారన్న భయంతోనే సంబంధిత శాఖ అధికారులు సూచించిన విధంగా ముడుపులు చెల్లించుకుని పరిస్థితి నెలకొంది. అంతేగాక అనధికారంగా కొనసాగుతున్న ఏజెంట్లకు సంబంధిత రవాణాశాఖ అధికారులకు మధ్య ఏర్పాటు చేసుకున్న వ్యక్తికి ముడుపులు చెల్లించగానే ఆ వ్యక్తి ద్వారానే సంబంధిత వాహనదారుల ఫైళ్ళపై సంతకాలు చేస్తారనే ఆరోపణలు ఉన్నాయి. వామ్మో... ఇంత డబ్బు ఖర్చు అవుతుందా అని వాహనదారులు ఏజెంట్లను ప్రశ్నిస్తే పెద్దసారుకు ఇంత....చిన్న సారుకు ఇంత....కార్యలయానికి పనిచేసే సంబంధిత సిబ్బందికి ఇంత....ఇవ్వలసిందే అంటూ ఆ వ్యక్తులు ఖరాఖండిగా చెప్పడం జరుగుతుంది. పైగా లక్షలాది రూపాయలు వ్యయం చేసి వాహనాలు కొలుగోలు చేస్తారు. కాని రిజిస్ట్రేషన్‌లు,లైసెన్సులు పొందడానికి డబ్బులు ఖర్చుకాకుండా వుంటాయా...? అని సదరు ఏజెంట్లు వ్యాఖ్యనిస్తుంటారు. కేంద్ర ఉపరితల రవాణాశాఖ ఉన్నతాదికారులు ఏజెంట్ల వ్యవస్థను సమూలంగా నిషేదించేందుకు గతంలో ఒక నిర్ణయం తీసుకున్నప్పటికి రాష్ట్రంలో ఆ మేరకు అమలు కాకపోవడం రవాణాశాఖ అధికారులకు వరంగా మారింది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టిసారించి ఈ శాఖలో కొనసాగుతున్న అక్రమదాందాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైన ఉందని పలువురు వాహన దారులు కోరుతున్నారు.

మొహమ్మద్ నసీర్‌మియా, భద్రాద్రి కొత్తగూడెం

## షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ కొనసాగించాలని ఎప్పుడు రాజ్యాంగ సభ

అంటరాని కులాల సంక్షేమ సవరణను హిందూవులు కుట్రపూరితంగా అడ్డుకొన్నారని చరిత్రలో నిలిచిపోతుంది అని మహాత్మా గాంధి, బి.ఆర్.అంబేద్కర్ హెచ్చరించారు. దీనితో పటేల్ వంటివారు దిగిరాక తప్పలేదు. చివరకు 1949 మే.25,26.తేదీలలో రాజ్యాంగ సభ షెడ్యూల్డ్ కూలాలకు రిజర్వేషన్లను కొనసాగించాలని తీర్మానించినది.


–ఆర్.రాంబాబు,మేదక్

# మరణించి కూడా జీవించండి

-డాక్టర్ అచ్యుతరామయ్య మల్యాల

మిత్రులారా,సోదర సోదరీమణులారా....సృష్టిలో జీవరాశులు ఎన్నో ఉన్నాయి.ఎంతో విజ్ఞత కలిగిన మానవుడు తప్ప మిగిలిన జీవులన్ని ఏదో విధంగా జీవిస్తున్నాయి. మానవుడు నిరంతర అన్వేషణలో ప్రకృతి శక్తులను పరిశీలిస్తూ ,పరిశోధిస్తూ ప్రకృతిని జయింస్తూ మేధస్సుకు పదును పెట్టుకుంటూ జీవన పరిణామ క్రమంలో అనేక అద్భుతాలు సాధించి ఇంకా క్రొత్త విషయాలను కనుక్కొడానికి ప్రయత్నం చేస్తున్నాడు. అందులో భాగంగానే వైద్య శాస్త్రంలో క్రొత్త పుంతలు త్రొక్కుతూ రోగాలకు క్రొత్త క్రొత్త మందులను కనిపెట్టి మానవుల ఆయుప్రమాణాలను పెంచుతున్నాడు. అవయవాల మార్పిడి ద్వారా ఎందరకో పునరాజ్జును ప్రసాదిస్తున్నాడు. మనదేశంలో సుమారు 136కోట్ల మంది జనాభా ఉన్నారు. కాని శరీర దానం ,అవయవాల దానం చేయడానికి జంకుతున్నారు. అందుకు కారణం ముధ నమ్మకాలు కర్మసిద్ధాతం మన సమాజం బాగుపడాలంటే మూఢ నమ్మకాల ముసుగును తొలగించుకోవాలి. మనిషి మరణించాక పంచభూత సమ్మేళితమైన ఈ శరీరం అనగా (భూమి,వాయువు,నీరు,అగ్ని,ఆకాశం)కాలి,కాలి బుడిద అవుతుందా లేదా మట్టిలో కలుస్తుంది. పశువు చర్మమునకు ఉన్నటువంటి విలువ కూడా లేని ఎందుకు పనికిరాకుండా పోయే ఈ శరీరానికి ఒక నూతన అర్ధం చెప్పడమే ఈ శరీర అవయవ దానం. అవయవ దానం ద్వారా మరణించిన మానవుడు మరికొందరిలో జీవిస్తాడు. మరణాన్ని జయిస్తాడు.మరణించి మహాత్ములౌతారు. నేత్రదానం ద్వారా మరో ఇద్దరు అంధులకు వెలుగును ప్రసాదించవచ్చు. జీవించి ఉండగా రక్తం కిడ్ని,కాలేయంలో ఒకటి బై నాలుగవ వంతు భాగం దానం చేయవచ్చు. ప్రమాద వసాత్తు బ్రెయిన్ డెడ్ సంభవించినప్పుడు , చనిపోయినప్పుడు మానవ శరీరంలో కళ్ళు,ఇద్దరికి,కిడ్నిలు ఇద్దరికి,కాలేయం ముగ్గిరికి, పెంక్రిస్ ఒకరికి,గుండె ఒకరికి,కర్నభేరి ఇద్దరికి,లంగ్స్ ఇద్దరికి,గాలిబ్లేడర్ ఇద్దరి, యూరినరీ బ్లేడర్ ఒకరికి,నరాలు,ఎముకలు కూడా ట్రాన్స్‌ప్లేంటేషన్ కూడా ఉపయోగపడగలవని ఈ రకంగా 18 మందికి జీవితాన్ని ప్రసాదించవచ్చునని వైద్య శాస్త్రం చెపుతుంది. సహజ మరణం సంభవించినప్పుడు మరణించిన వ్యక్తి యొక్క కన్ను (కార్నియా దానం) మరణించిన 6గంటల లోపు తీసిన యెడల ఇద్దరికి అంధులకు చూపు ప్రసాదించవచ్చు. ఇందుకు సమాజ హితాన్ని కోరి సవాళ్ళను ఎదుర్కొని ఈ మహోన్నతమైన మహత్కార్యాంలో అవయవ శరీర దాన మహాయజ్ఞానికి నడుంబిగించిన మార్గదర్శి అనడం కంటే ఆద్యురాలు శ్రీమతి గూడూరి మహాలక్ష్మి అంటే అతిశయోక్తి కాదు అందుకు అన్ని దానముల కన్నా అన్నదానం మిన్నా, అన్నదానం కన్నా అవయవదానం మిన్న. అందుకు కొన్ని ఉదా:-మన గ్రంధములలో లభిస్తాయి. కర్ణుడు సహజ కవచ కుండలములను దానం చేసాడు. కన్నప్ప కన్నులను బహుమతిగా ఇచ్చాడు. అలరక్కుడు బోది శత్రుడు సహితం కళ్ళు దానం చేసాడు. శిభిచక్రవర్తి రక్తము, మాంసము, పూర్తి శరీరం దానంగా ఇచ్చాడు. కూరుడు యౌవ్వనం ఇచ్చి వృద్ధాప్యం స్వీకరించాడు.దదిచి శల్యములు దానం ఇచ్చాడు.మరియు ద్వజుడు దేహ దక్షిణ పార్శ్యము సమర్పించాడు. ప్రత్యేక వైద్యుడు శశృడు మానవ శరీరం అందుబాటులో లేక అశ్వం యొక్క కాలు అమర్చి శస్త్రచికిత్స చేసినట్లు శశృని వైద్యశాస్త్ర శశృ సంహిత తెలియజేస్తుంది.శకుని తన తండ్రి వెన్నుముకతో పాచికలు తయారు చేసాడు. కాబట్టి పాఠకులారా పరోపకారం మిధం శరీరం అను సూక్తిని సార్ధకం చేద్దాం. అందుకు మనం మరణించి కూడా మరల బ్రతికి జీవిద్దాం.

# చీమల ఆదర్శ జీవితం - నీకు ఒక పాఠం



హ్యూమన్ రైట్స్ ,కాకినాడ, జూన్ నెల:- 1). మీరు చీమ ముందు ఎంత అడ్డమైనా పెట్టండి. అది ఎంతో తొందరగా ఆ అడ్డాన్ని చుట్టి ముందుకు వెళ్తంది. దాని క్రింద దూరి లేదా పైన పాకి ముందుకు నడిచి వెళ్తుంది. ఇలా ఎలా అంటే పరిస్థితిని అనుకూలంగా మార్చుకొనే గుణం అద్భుతం అదే - పొందుకొని ఉండటం.

2).గమ్యాన్ని చూస్తు పోతున్న చీమలు గమ్యాన్నే గమనిస్తాయి. కాని ఓడిపోయి వెనక్కుతిరగవు. తెలివైన వాళ్ళు ఎప్పుడూ వదలిపెట్టరు. అలా వదలి పెట్టేవాళ్ళు ఎప్పటికి తెలిపైన వారు కాలేరు. అదే తత్త్వం చీమలకుంది.

3).ఎండాకాలం వచ్చినప్పుడు చీమలు చలికాలం గురించి ఆలోచించి ఆహారాన్ని దాచుకొంటాయి - ఆలోచన ప్రావీణ్యం.

4).ఏయే సందర్భాల్లో ఏయే కాలాల్లో ఏమేమి పనులు చేయాలో అవన్నీ చేస్తాయి.

5).చిన్న విషయమైనా,పెద్దశ్రమతో కూడిన పనైనా తన శక్తి సామర్ధ్యాలను తక్కువ అంచనా వేయవు. అత్యుత్తమమైన ప్రయత్నానికి ఎప్పుడూ ముందుంటాయి.

6).ఎలప్పుడూ చీమలు ఒక గుంపుగా ఉండి పనిచేస్తాయి. ఐకమత్యంతో గుంపుగా దేన్నైనా సాధించగల శక్తి తన సొంతం చేసుకుంటాయి.

7).చీమలు తమ నాయకుని వెంబడి ఉండి నమ్మకాన్ని ప్రదర్శిస్తాయి.నమ్రత అనేది శక్తిలాంటిది. బలహీనత కాదు అని అనిపిస్తుంది.

8).కలిసి శ్రమించి పెద్దపుట్టను పెడతాయి. విడిపోకుండా కలిసికట్టుగా ఉండటం అనేది ఒక అద్భుతమైన తంత్రం పుట్టలో ఇమిడి ఉంది.గుంపు, మరియు గుంపు యొక్క తెలివితేటలు.

9).చీమలు గొలుసులాగా ముందుకు నడవవు. తాము నడుస్తున్న దారిని అనుసరించి గొలుసుకొన తెలిసేటట్లు మంచి అనుభవంగల సంఘటనలను కలిగివుంటాయి. ఈ వార్తాగొలుసు ఖశ్చితమైన మాటలాగా సరియైన ప్రచార సాధనానికి ఉదాహరణ.

10).చలికాలం వచ్చినప్పుడు ఎండాకాలం కోసం ఎంతో ఓర్పుతో ఎదురు చూస్తాయి.

-రాంకుమార్, హైదరాబాద్

# అమ్మను మించిన దైవం ఉన్నదా...?

అమ్మ ప్రేమ కోసం ఎన్ని పదాలు వ్రాసిన, ఎన్ని అక్షరాలు వ్రాసిన అమ్మ ప్రేమను పూర్తిగా పూరించలేము. అమ్మ లేనిదే బ్రహ్మ కూడా లేడు. అమ్మ అంటే ఓ అనుభంధం, అమ్మంటే ఓ అనురాగం,ఆత్మీయత,సృష్టిలో అమ్మను మించిన దైవము లేదు. అమ్మ ప్రేమను గూర్చి ఎంత చెప్పిన తక్కువే. అమృతం త్రాగినవాళ్ళు దేవతలు,దేవుళ్ళు. అట్టి అమృతాన్ని కన్న బిడ్డలకు పంచేవాళ్ళే అమ్మానాన్న. అమృతం ఎలావుంటుందో తెలియదు కాని అమ్మ ప్రేమను దేనితో సరిపోల్చలేము. ప్రపంచాన్ని మయమరిపించేది కన్న తల్లి ప్రేమే అనడంలో అతిశయోక్తిలేదు. పక్షియైన,పశువైన తన తల్లి వడికి పరుగులు తీయును. అమ్మ అనే పదానికి అంతటి మహత్యం ఉంది. మనకు జన్మనిచ్చి మనకోసం అనుక్షణం మన బాగుకోసం తాపత్రాయడి తన ఆనందమును మనలో చూసుకొని మురిసిపోయే దేవతాలంటి అమ్మను కళ్ళ ముందు ఉంచుకుని కనిపించని ఆ దేవుళ్ళ కోసం గుళ్ళు,గోపురాలు చుట్టూ తిరుగుతాము. బ్రహ్మ దేవుడు సృష్టించిన వాటిలో అమ్మను మించిన అపురూప దైవము భూమిపైలేదు. నిజానికి బ్రహ్మ అమ్మను సృష్టించలేదు. కాని అమ్మే బ్రహ్మను సృష్టించింది. అమ్మలేనిదే బ్రహ్మ ఎక్కడి నుండి పుట్టాడు...? దేశములో సంస్కృతులు మారవచ్చు గాని అమ్మ ప్రేమ మాత్రం మారదు. మనిషికి ఏదైనా గాయమైనపుడు,కష్టమొచ్చినప్పుడు అమ్మనే తలచుకుంటాము. నాన్న అని అనము. అలా అని నాన్న చెడ్డవాడు అని కాదు కాని, అమ్మ స్థానం అంత గొప్పది. ఆకలి అవుతుందని మనకన్న ముందు అమ్మే పనికడుతుంది. మనం బయట నుండి వచ్చే వరకు ఎదురు చూస్తుంది అమ్మ. అమ్మ కోసం ఇలా వ్రాసుకుంటూపోతే ఎంత వ్రాసిన తరగ ఘని అమ్మ ప్రేమ. సాధారణంగా ఇవన్ని ప్రతి వ్యక్తి జీవితంలో అనుభవించేవే అయినా ఇది చరిత్ర సత్యం. మాటల వరకు,రాతల వరకు ప్రసంగాల వరకే పరిమితంచేయకుండా ఏవిధంగా స్వచ్ఛమైన ప్రేమను మనం అమ్మ ద్వారా పొందామో అలాగే మనము కూడా అమ్మను అదే ప్రేమగా చూసుకొవాలని నా ఆశిస్తున్న...

**–కాజావిజ్జు (విజయశ్రీ), హైదరాబాద్**

# పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వి.విధాత్రి విజయకేతనం



హ్యూమన్ రైట్స్ ,హైదరాబాద్,జూన్ నెల:– తెలంగాణా స్టేట్ పదవ తరగతి ఫలితాల్లో వనస్థలిపురం, సిద్ధార్థ గ్రామర్ హైస్కూల్ నుండి 9.8 మార్కులతో వి.విధాత్రి విజయకేతనం ఎగురవేసింది. ఈ సందర్భముగా హ్యూమన్ రైట్స్ పత్రిక విధాత్రితో కాసేపు ముచ్చటించింది.ఈ సందర్భముగా ఆమె చెప్పు నా విజయానికి కారణం మా అమ్మ అని తెలిపింది. అమ్మ వృత్తిరీత్యా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో నేషనల్ ఎడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్‌గా ఎంత బిజీగా ఉన్నా నా విషయంలో ఎంతో శ్రద్ధ చూపుతూ, నన్ను ప్రోత్సహిస్తూ నా విజయానికి కారణమైంది. మదర్స్ డే సంధ్బముగా అమ్మకు నేను ఇచ్చే చిన్న కానుక అని చెప్పింది. ఫ్యూచర్‌లో ఏమౌతావని అడిగిన ప్రశ్నకు తను మా అమ్మలా అనేకులకు ఆదర్శంగా ఉంటూ సమాజానికి సేవచేయాలని ఉందని అందుకుగాను చార్టెట్ ఎకౌంటెంట్ (సి.ఎ) కోర్సు చెయ్యబోతున్నట్లు చెప్పింది. అమ్మ,నాన్న కూడా ఈ కోర్సుచేయుటకు నన్ను ప్రోత్సహిస్తున్నారని తెలిపింది. సో....విధాత్రి ఇంకా అనేక విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించి అనేకులకు ఆదర్శంగా నిలవాలని కొరుకుందాం...

# గ్రీకు చక్రవర్తి అలెగ్జాండర్‌కి శిల్పం నేర్పిన పాఠం

30ఏళ్ళ వయస్సుకే యావత్ ప్రపంచాన్ని జయించిన గ్రీకు వీరుడు అలగ్జాండర్ గూర్చి తెలియని వారుండరు. అతడొకసారి ఏథెన్స్ నగరంలోని శిల్పాల ప్రదర్శనశాలకు వెళ్ళాడు. అక్కడ ఒక విగ్రహం ముఖానికి ముసుగు వేసుకొని పాదాలకు రెక్కలు కల్గిన శిల్పాన్ని గమనించాడు. "దీని పేరేంటి"..? "దానిపేరు అవకాశం" అని జవాబిచ్చాడు. ఆ విగ్రహాన్ని చెక్కిన శిల్పి. "ముఖానికి ముసుగు వేసి ఉండటానికి గల కారణం..?" తిరిగి ప్రశ్నించాడు అలగ్జాండర్. ఆ శిల్పకారుడిలా జవాబిచ్చాడు. "అవకాశం తమ దగ్గరకు వచ్చినా చాలా కొద్దిమంది మాత్రమే తమ ముందు నుంచి అది వెళ్తున్నా చూడగల్గుతారు. అందుకే దాన్ని ముసుగుతో కప్పాను. "బాగానే ఉంది. మరి ఈ శిల్పం యొక్క పాదాలు రెక్కలు కల్గియుండటానికి గల కారణం..? "తిరిగి ప్రశ్నించాడు అలగ్జాండర్. "ఎందుకంటే అది ఒక్కసారి ఎగరడం ప్రారంభించాక మరల తిరిగి వెనక్కురాదు." ఇది శిల్పకారుడి జవాబు. ఈ సందర్భాన్ని అనుసరించే ప్రపంచంలోని ఒక సామెత పుట్టింది. అది...."అదృష్టం ఒక్కసారే తలుపు తడుతుంది. దురదృష్టం మాత్రం తలుపు తెరుచుకునే దాకా వీరబాదుడు బాదుతూనే ఉంటుంది. అవకాశాన్ని సద్వినియోగపర్చుకో.–

**ఏ.ఎన్.బాలజీ, హైదరాబాద్**

# బ్రాడ్ కాస్టింగ్ అంటే...?

హ్యూమన్ రైట్స్ ,కాకినాడ,జూన్ నెల:– బ్రాడ్ కాస్టింగ్ అనగా తీగెలు అవసరము లేకనే ఒక చోటు నుండి పలుచోట్లకు రేడియో,టివి. యంత్రము ద్వారా వార్తలు,సంగీతములు,నాటకములు,కథలు,ఉపన్యాసములు మొదలగు వివిధ కార్యక్రమములను ప్రసారము చేయబడు విధానమును "బ్రాడ్ కాస్టింగ్" అని అంటారు. దీనినే తీగెలు లేని "టెలిఫోన్" విధానమని కూడా అంటారు. దీనిలో ధ్వని తరంగములు విద్యుత్(రేడియో)తరంగముల రూపమున, ప్రపంచమంతట వ్యాపించియుండు ఈథరు అనేడి యానముగుండా వెలుతురుతో సమానమైన వేగమును (1సె॥1,86,000మైళ్ళ)తో ప్రయాణము చేయును. ఇవి స్వభావము నందు ధ్వని తరంగముల వంటివేయైనను వాటికంటే దీర్ఘమైనవివుండును. ఈథరు అనగా :– ప్రపంచమంతటను వ్యాప్తి చెంది, ప్రతిపదార్ధమునందున ప్రవేశింప శక్తిగలిగిన బరువు గాని, స్వరూపము గాని లేనట్టి యానము ఈథరు అని అంటారు. ఇది విద్యుత్తరంగములవలె వ్యాప్తి చెందుతుంది.

**– జి.రజనీ కుమారి,రాజమండ్రి**

# చరిత్రలో - జూన్ నెల స్పెషల్

## అంతర్జాతీయ బాలల దినోత్సవం

1948వ సం॥లో ప్రపంచ మహిళా ప్రతి సంవత్సరం జూన్ 1వ తేదీన అంతర్జాతీయ బాలల దినోత్సవం జరపాలని నిర్ణయించింది. నాటి నుండి వంద దేశాలకు పైగా ఈ తేదీన ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి.

## పప్రంచ పర్యావరణ దినోత్సవం

యు.ఎన్.ఓ. మొదటిసారిగా పర్యావరణానికి సంబంధించిన సమావేశాన్ని 5-6-1972న స్టాక్ హోంలో నిర్వహించింది. నాటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 5న "పర్యావరణ దినం "గా పాటిస్తున్నారు.

## పప్రంచ బాల కార్మిక వ్యతిరేక దినం:

ప్రతి సంవత్సరం జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినంగా పాటించాలని అంతర్జాతీయ కార్మిక సంస్థ2002లో నిర్ణయించింది. 2003వ సంవత్సరంలో పిల్లల అక్రమ రవాణా అరికట్టడంపై దృష్టి కేంద్రీకరించాలని తీర్మానించింది. మూడో ప్రపంచ దేశాల్లోనే కాదు, అభివృద్ధి చెందిన దేశాల్లోనూ బాలకార్మిక వ్యవస్థ కొనసాగుతోంది. మన పిల్లలలాగా అందరు పిల్లలూ చదువు కోవాలి. అందమైన,ఆరోగ్యకరమైన బాల్యం పిల్లలందరికీ దక్కాలని ప్రతి ఒక్కరూ అనుకొవాలి. ప్రపంచ వ్యాప్తంగా 24.6 కోట్ల మంది పిల్లలు కార్మికులుగా ఉన్నారు. ఈ సంఖ్య దాదాపు అమెరికా జనాభాకు సమానం. దీనిని బట్టి ఈ సమస్య తీవ్రత ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు.

## ఫాదర్స్ డే (తండుల్ర దినోత్సవం)

బైబిలు ప్రకారం ఫాదర్ గొప్ప గౌరవవాచకం. అబ్రహాంను 'ఫాదర్ ఆఫ్ ఫెయిత్'గా భావిస్తారు. అమెరికా,కెనెడా మొదలైన దేశాల్లో పిల్లలు తమ దండ్రుల గౌరవార్ధం ప్రతి సంవత్సరం జూన్ నెలలో వచ్చే మూడవ ఆదివారాన్ని 'ఫాదర్స్ డే'గా జరుపుకుంటున్నారు. 1910 సం।7లో సహోరా లూయిజ్ స్మార్ట్ డాడ్ అనే వ్యక్తి 'ఫాదర్స్ డే'ను మొదటిసారిగా జరిపాడట. 1936లో అమెరికాలో జాతీయ ఫాదర్స్ డే కమిటి ఏర్పడింది.


## హెలెన్ కెల్లర్ జయంతి

27-6-1880న అమెరికాలో జన్మించింది. భయంకరమైన జ్వరం మెదడుకు సోకడం వల్ల రెండేళ్ళ వయస్సులోనే ,చూపు,వినికిడి,మాట్లాడే శక్తి పోగొట్టుకున్నది. 1914 నుండి 1968 వరకు 39 దేశాలలో పర్యటించి మొదటి,రెండవ ప్రపంచ యుద్ధాలలో గాయపడిన సైనికులకు పునరావాస కేంద్రాలను నెలకొల్పింది. బధిరాంధుల పాఠశాలలు ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో హెలెన్ పేరుతో ఇప్పటికి కొనసాగుతున్నాయి. ది స్టోరి ఆఫ్ మై లైఫ్, ది సాంగ్ ఆఫ్ ది స్టోన్ వాల్, ఔట్ ఆఫ్ ది డార్క్‌నెస్, ది వరల్డ్ ఐ లివ్ ఇన్ మొదలైన గ్రంధాలను రచించింది. లెబనాన్ దేశపు 'సదన్ ఆర్డర్ ఆఫ్ క్రాస్', జపాన్ దేశపు 'సేక్రెడ్ ట్రేషర్',ఫిలిఫ్ఫీన్స్ దేశపు'గోల్డెన్ హార్ట్' అమెరికా దేశపు అవార్డు 'ది ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్' వంటి ఎన్నో అవార్డులనందుకొన్నది. అంధులకు,బధిరులకు,మూగ వారికి ఈమె ఎన్నో రకాలుగా సేవలు చేసింది.

## భారత్ వరల్డ్ కప్‌ను గెలుచుకున్న సంవత్సరం

25-6-1983న భారత్ మొదటిసారిగా క్రికెట్‌లో వరల్డ్‌కప్ (ప్రుడెన్షియల్ వరల్డ్ కప్)ను కెప్టెన్ కపిల్ దేవ్ సారధ్యంలో గెలుచుకుంది

**-సమర్‌నాథ్ రెడ్డి,కడప**



**ఒక మంచి మాట**

**మీరు సహాయం చేయలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు కాల్ చేయండి . 108కి దారి ఇవ్వండి-అపదలో ఉన్నవారికి సహాయం చేయండి.రక్తదానం చేయండి - ఒక ప్రాణాన్ని కాపాడండి. మీరు చేయగలిగినప్పుడు చేతనైన సహాయం తప్పక చేయండి.**

**humanrightsmp2016@gmail.com, For information 9505554666**

# ఆంధ్ర డి.జి.పి.గా గౌతమ్ సవాంగ్



అమరావతి,హ్యూమన్ రైట్స్, జూన్ :- నవ్యాంధ్రలో ఐదవ డి.జి.పి.గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ సవాంగ్. మంగళగిరి డిజిపి కార్యాలయంలో డిజీపిగా చార్జ్ తీసుకున్న సందర్భములో గౌతమ్ సవాంగ్ ఇలాఅన్నారు. నామీద నమ్మకంతో డీజిపిగా బాధ్యతలు అప్పజెప్పిన ముఖ్యమంత్రి వైస్.జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి సంబంధించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. ఏపి పోలీసులు దేశంలోనే ప్రత్యేకమైనవారని,గత ఐదేళ్ళుగా ఏపి పోలీసులు అనేక సవాళ్ళను ఎదుర్కొన్నారన్నారు.అవినీతి లేని సమాజం కావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశిస్తున్నారని ఆ దిశగా పోలీసు వ్యవస్థలో ప్రతీ ఒక్కరూ సేవా భావంతో విధులు నిర్వహించి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచేలా కృషిచేస్తానన్నారు. మన రాష్ట్రంలో పోలీస్ ట్రైనింగ్ అకాడమి ఏర్పాటు కావాలని, పోలీసులందరి సమిష్టి కృషితో సమాజంలో మార్పు తీసుకువస్తామని పేదలకు సామాన్యులకు సత్వరన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. గత కొన్నేళ్ళుగా సైబర్ క్రైమ్స్ పెరుగుతున్నాయని వాటిని కంట్రోల్‌లోకి తెచ్చేందుకు టెక్నాలజీ మరింత డెవలప్ చేయబోతున్నామన్నారు. డ్రగ్స్ వాడకం ఇటీవల పెరిగింది దానిని అరికట్టేందుకు ఏ ఏ ప్రాంతాల్లో దృష్టిపెట్టాలో ఇప్పటికే చర్చించామన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఆందోళన కలిగించే విధంగా రోడ్డు ప్రమాదాలు ఉన్నాయని వాటిని నివారించడానికి స్వచ్ఛంధ సంస్థలతో కలిసి ముందుకు వెళ్ళనైయున్నట్లు తెలిపారు.

**పోలీసులకు శుభవార్త:-** పోలీసులకు వారానికి ఒకరోజు శెలవు ఇవ్వనైయున్నట్లు చెప్పారు. దీనివల్ల సెలవులతో ఒత్తిడి తగ్గే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా పోలీసుల హెల్త్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామని హెల్త్ స్కీమ్‌ను ఇంకా ఇంప్రూవ్ చేస్తామన్నారు. మెరుగైన సమాజం కోసం మంచి సలహాలు సూచనలు ఎవరిచ్చినా తీసుకుంటామన్నారు. మహిళలు,చిన్నారులు,వృద్ధులు,సామాన్యులపై ప్రత్యేక భద్రత కల్పించనున్నట్లు తెలిపారు. ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేస్తే ఆ కాపీని సదరు వ్యక్తులకు వెంటనే అందిస్తారని,ఎలక్షన్స్ మరియు క్రికెట్ బెట్టింగ్స్ చేసే బుకీలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామన్నారు. సోషల్ మీడియా అనేది విస్తృతమైన నెట్ వర్క్ అని వాటిలో వాస్తవాలు తెలుసుకొనేందుకు ప్రత్యేక దృష్టిపెడతామని తెలిపారు. విజయవాడలో కాల్ మనీ కేసులు చాలా వచ్చాయి, చాలా కేసులు ఎఫ్.ఐ.ఆర్.నమోదు అయ్యాయి. వచ్చిన ప్రతీ కేసు డిఫరెంట్‌గా ఉందని అన్నారు. కాల్ మనీ కేసుల పరిష్కారంలో బెజవాడ బార్ అసోసియేషన్ అందించిన సహకారం మరువలేనిదని కొనియాడారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొన్ని సూచనలు ఇచ్చారన్నారు. ఏకపక్షంగా ,కొన్ని వర్గాల కోసమే నిర్ణయాలు తీసుకోవడం అనేది ఉండకూడదని, అందర్నీ సమానంగా చూడాలని సి.ఎం.చెప్పారని తెలిపారు. అంతేకాకుండా పోలీస్ శాఖకు కావలసిన అన్నిరకాల సదుపాయాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి హామి ఇచ్చినట్లు ఈ సందర్భగా డిజిపి తెలిపారు.

# ఏపి సమాచార,పౌరసంబంధాల శాఖ కమీషనర్‌గా విజయకుమార్‌రెడ్డి

అమరావతి,హ్యూమన్ రైట్స్, జూన్ :- ఏపి సమాచార,పౌరసంబంధాల శాఖ కమీషనర్‌గా విజయకుమార్‌రెడ్డి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత కమీషనర్ వెంకటేశ్వర్‌ను బదిలీ చేయనున్నారు. ప్రస్తుతం విజయ్‌కుమార్‌రెడ్డి కేంద్ర సర్వీసుల్లో ఉన్నారు. జగన్ సి.ఎం.గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారి కె.ధనుంజయరెడ్డి నియమితులైన విషయం తెలిసిందే. ఏపిటిడిసి ఎండిగా ఉన్న ఆయన్ని పర్యాటకశాఖ నుండి ఉపసంహరించి, కొత్త పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం ఉత్తర్వులు జారీ చేశారు.

**అన్ని వర్గాలు జగనన్న పక్షమే**

| వర్గం | పోటీ | విజయం |
|---|---|---|
| బీసీలు | 41 | 36 |
| ఎస్టీలు | 7 | 7 |
| ఎస్సీలు | 29 | 27 |
| మహిళలు | 15 | 13 |
| ముస్లింలు | 5 | 4 |

# ఏ.పి.ఇంటలిజెన్స్ చీఫ్‌గా స్టీఫెన్ రవీంద్ర ఐ.పి.ఎస్



అమరావతి,హ్యూమన్ రైట్స్, జూన్ :- ఎ.పి ఇంటలిజెన్స్ చీఫ్‌గా ఐ.పి.ఎస్.స్టీఫెన్ రవీంద్ర నియమితులైనారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై.స్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో సి.ఎం. సెక్యూరిటీ చీఫ్‌గా పనిచేసారు. ప్రస్తుతం హైదరాబాద్ రేంజ్ ఐజీగా పనిచేస్తున్న ఆయనను వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తరువాత స్టీఫెన్ రవీంద్రను డిప్యూటేషన్‌పై పంపించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరగా సానుకూలంగా వారు స్పందించడంతో ఎ.పి.ఇంటిలిజెన్స్ చీఫ్‌గా స్టీఫెన్ రవీంద్ర భాధ్యతలు స్వీకరించారు. ఈయన1999లో పోలీస్ సర్వీస్‌లో చేరిన అతి కొద్దికాలంలో అనేక పథకాలు సాధించారు. 2004లో సురక్షా సేవా పథకం, 2005లోరాష్ట్రపతి పోలీస్ మెడల్, 2010,2016లో రాష్ట్రపతి సేవా పథకం పొందారు.

# జగన్ చిరునవ్వు వెనుక దాగియున్న అసలు రహస్యం...?



## భవిష్యత్ కోల్పోయిన నాయకులు

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చిరునవ్వు వెనుక దాగియున్న అసలు రహస్యం తెలుసుకుంటే నాయకుల్లో రైళ్ళు పరుగెట్టక మానవు. ఎప్పుడు చిరునవ్వుతో ఉంటూ,అందర్ని అప్యాయంగా పలకరిస్తూ ఉన్న జగన్‌పై కొందరు నాయకులు విరుచుకుపడేవారు. కొందరు అవసరం కోసం,పేరుకోసం,గొప్పకోసం ప్రక్కన చేరేవారు. పార్టీలో ఉంటూ వేరే పార్టీలకు వెళ్ళిపోయినవారు ఉన్నారు. పార్టీ టికెట్‌పై నెగ్గి ఇతర పార్టీలకు మారిపోయినవారున్నారు. అవకాశం కోసం ఎదరురు చూసే గోపిలు ఉన్నారు. జగన్ని కాదని పార్టీనుండి బయటికి వచ్చిన వీరంతా చెప్పేది ఒక్కటే జగన్ ఎవర్ని పట్టించుకోడు. ఇప్పటి వరకు అందరికి తెలిసింది కూడా అదే..!నిజానికి అది జగన్‌పై బురదజల్లడానికి చేసే ప్రయత్నంలో భాగమని అర్థం అయింది. కొంతమంది నిజమనుకొనేవాళ్ళకు జగన్ ఎందుకు అలా ప్రవర్తిస్తాడు అనేది ..1000 డాలర్ల ప్రశ్నగా ఉండేది?చాలా సందర్భలలో జగన్‌ను అభిమానించేవారు అనుకునేవారు పార్టీని పేరున్న పెద్ద నాయకులు వెళ్ళిపోతే పార్టీ బలహీనమైపోతుంది. అలా కాకుండా జగన్‌కి ఎవరైనా చెప్తే బాగుంటుందని అనుకునేవారు కోకొల్లలు. కాని జగన్ దగ్గరకు నాయకులు వస్తునే ఉండేవారు. పోతూనే ఉండేవారు కాని జగన్ ప్రతిస్పందన శూన్యం. కారణం ఎవర్ని లెక్కచేయడు. దాని వెనుక గల అసలు రహస్యం ఏమిటి? ఈ విషయాలను హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ పత్రిక మీముందుకు వచ్చింది. వివరాల్లోకి వెళ్ళితే ప్రజల నాయకుడు, ప్రజాబంధువు, ప్రజోపకారియైన దివంగత ముఖ్యమంత్రి మాజీ సి.ఎం. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి తనయుడు జగన్మోహన్ రెడ్డి గురించి ప్రజల్లో రెండు రకాలు అభిప్రాయలు ఎప్పుడు వెల్లువెత్తుతుండేవి. ఒక వర్గం జగన్ ముక్కు సూటి మనిషి అని ఎవర్ని లెక్క చేయడని, ఎన్నికలొచ్చేసరికి ఆయన వెనుక ఎవరు ఉండరు. చివరికి ఆయన ఏకాకి అయిపోతాడు అని రకరకాల వదంతులు,పుకార్లు షికారు చేస్తుంటాయి. రెండవ వర్గం పాపం ఒక్కడ్ని చేసి పోతున్నారని మరోక వర్గం. ఈ విషయాలు మనం దినపత్రికల్లో ,టి.విలలో చర్చా కార్యక్రమంలో వింటూవుండేవాళ్ళము. కాని జగన్ ఉద్ధేశ్యము చూస్తే గమనించండి మనము భూత,వర్తమానల రాజకీయ అనుభవాలను నెమరు వేసుకుంటే మనకు స్పష్టంగా ఒకవిషయం అర్థం అవుతుంది. జగన్ దానిని చాలా చక్కగా అర్థం చేసుకున్నాడు. కాబట్టే ఎవర్ని పట్టించుకునే అవసరం లేదనేది వాస్తవం. అదేమిటంటే మన అందరికి తెలిసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావును కాని, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిని కాని, ప్రధాని మోడిని గాని,మనం చూస్తే ఒక ఆసక్తికరమైన విషయం అర్థం అవుతుంది. గమనించండి...ఎన్.టి.రామారావు తను రాజకీయంగా నిలబడినప్పుడు ఇప్పుడున్న సోషల్ మీడియా అనగా వాట్సాప్,ఫేస్‌బుక్, టి.వి. ఛానాళ్ళు లేవు. కాని ఆయన పార్టీ గుర్తు సైకిల్ అని ప్రచారం చేసినప్పుడు ఎం.ఎల్.ఎ.గా, ఎం.పి.గా నిలబడిన వారు ఎవ్వరికి ముక్కు మోహం తెలియదు. ఎన్.టి.ఆర్. నెగ్గలేదా..? వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మొదటిసారి, రెండవ సారి ముఖ్యమంత్రిగా నిలబడినప్పుడు తెలియని వ్యక్తులను నిలబెట్టినప్పుడు వారు నెగ్గలేదా...? అంతెందుకు ప్రధాని మోడి ప్రచారం చేసినప్పుడు బిజేపికి అసలు ఎక్కడ అధరణ లేనప్పుడు మోడి నిలబెట్టిన వ్యక్తులు ఎవరికి తెలియకపోయిన మోడిని బట్టి నెగ్గించలేదా...?అలాంటప్పుడు ప్రజాదారణ పోందిన జగన్ నిలబెట్టిన వ్యక్తులకు ఓటు వేయ్యరా..?ఈ సిద్ధాంతం ప్రకారం ప్రజలలో అటువంటి పరిస్థితిని నిలబెట్టుకోవడం కోసమే ఒక్కడే రాష్ట్రమంతా తిరిగి పాదయాత్ర చేసారు. వీటన్నిటికి కారణం కేవలం 'జగన్'. జగన్ బట్టి,జగన్‌ను చూసి మాత్రమే ప్రతీ ఒక్కరూ ఓటు వేస్తారు. వ్యక్తులను చూసి ఓటు వేసే కాలం ఎప్పుడో చెల్లిపోయింది. ఒకవేళ అది కూడా ఉంది అనుకుంటే అది 1శాతం మాత్రమే. కాబట్టి పార్టీలో ఎవరు ఉన్న లేకపోయిన తనను బట్టి మాత్రమే పార్టీ నెగ్గుతుందని నమ్మిన జగన్ చాలా అనుభవమున్న నాయకునిలా ప్రతీ అడుగు వేసారు. ఇదే ఆయన నవ్వు వెనుక వున్న అసలు రహస్యం. అదేవిధంగా అసెంబ్లీలో ఆయన పోరాట పటిమ తన తండ్రి హవభావాలు చాలా సందర్భాలలో కనబడేలా చూసుకొనుట వలన ప్రజలను అకర్షించుకొని ప్రజలలో ఒక ప్రత్యేక గుర్తింపు పొందుకున్నాడు. ఇప్పటికే గొప్ప నాయకుల జాబితాలో చేరిపోయిన జగన్ బలము చూస్తే అది దేవునిపై తనకున్న నమ్మకం చాలా గోప్పదిగా ప్రశంసింపబడతాడు. నిజంగా దేవుడే ఈయనకు సహాయం చేసినట్లుగా ఒక వర్గ ప్రజలే కాకుండా రాష్ట్ర ప్రజలంతా ఒక్కటై జగన్‌కు దాసోహం అయిపోయారు అంటే అది కేవలం ఆయన నమ్ముకున్న దేవుడే అని చెప్పకమానలేము. తను ప్రవర్తించిన,ప్రదర్శించిన కష్టపడినతీరు ప్రజలను ఆకర్షించుకొనేలా చేసింది. విశేషమేమిటంటే తనను నమ్మి తన దగ్గరకు వచ్చిన వారికి ప్రేమను పంచడం,అప్యాయంగా పలకరించడం, ముద్దుపెట్టుకోవడం, మరియు జగన్ విజయానికి కారణం జగన్ చెల్లి అయిన వైస్.షర్మిల జగన్ బలంగా చెప్పుకోవచ్చు. పాపం ఈవిషయాలు తెలియక పార్టీకి దూరమై భవిష్యత్‌ను కొల్పోయిన వారి పరిస్థితి ఘోరంగా ఉండటం గమనర్హం. ఏది ఏమైన జగన్ గొప్ప నాయకుడే కాదు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించిన ప్రజానాయకుడు జగన్.

# మానవహక్కుల జాతీయ కమీషన్ ఏర్పాటు?

**మానవహక్కులు అంటే రాజ్యాంగం ద్వారా హామీ ఇవ్వబడిన, లేదా అంతర్జాతీయ ఒడంబడికలో ఇమిడి వుండి భారతీయ న్యాయస్థానాల ద్వారా అమలు చేయబడు జీవితానికి స్వేచ్ఛకు, సమానతకు,వ్యక్తిగత గౌరవానికి సంబంధించిన హక్కులు.వీటిని పరిరక్షించుటే కమీషన్ ముఖ్య ఉద్దేశ్యం.**

(1) ఈ చట్టము కింద అప్పగింపబడిన విధులను నిర్వహించడానికి, ప్రదత్తం కాబడిన అధికారములను అమలు చేయుటకు మానవహక్కుల జాతీయ కమీషను అను పేరిట ఒక కమీషనును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. ఇటువంటి కమీషనులో సర్వోన్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా ఉండిన వ్యక్తి అధ్యక్షుడిగా నియమింపబడతారు.

(2) సభ్యులుగా :-సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా ఉన్న లేదా ఉండిన వ్యక్తి సభ్యుడిగాను, ప్రధాన న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న లేదా ఉండిన వ్యక్తి సభ్యుడిగాను, మానవహక్కులకు సంబంధించిన పరిజ్ఞానం వున్న లేదా వీటికి సంబంధించిన వ్యవహారికానుభవం వున్న వ్యక్తుల నుండి నియమింపబడిన ఇద్దరు వ్యక్తులు సభ్యులుగా ఉంటారు.

(3) సెక్షన్(బి) నుండి (జె) వరకున్న క్లాజులలోని విధులను అమలుపరచడానికి అల్పసంఖ్యాక వర్గ జాతీయ కమీషను అధ్యక్షుడు,

(షెడ్యూల్డు కులాల జాతీయ కమీషన్,షెడ్యూల్డు తెగల జాతీయ కమీషన్) మహిళల జాతీయ కమీషను అధ్యక్షులు ఈ కమీషనులో సభ్యులుగా భావింపబడతారు.

(4) కమీషను అప్పగించిన అధికారాలు అమలుచేయడానికి, విధులను నిర్వహించడానికి ప్రధాన కార్యనిర్వహణాధికారిగా ఒక ఉన్నత కార్యదర్శి ఈ కమీషనుకు వుంటారు. (సెక్షన్ 40-బి కింద న్యాయ విధులను తప్ప నియమావళిని చేసే అధికారం) సందర్భాన్ని బట్టి కమీషన్ లేదా అధ్యక్షుడు దానిని ప్రాతినిధ్యం ఇవ్వవచ్చు.

(5) కమీషను ప్రధాన కార్యస్థానం ఢిల్లీలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్వానుమతితో కమీషను దేశంలోని ఇతర ప్రదేశములలో కూడా ఆఫీసులను ఏర్పాటుచేస్తుంది.

అధ్యక్షుని మరియు సభ్యులు నియామకం:- అధ్యక్షుడు (సభ్యులు) రాష్ట్రపతి చేవ్రాలు, ముద్ర కింద జారీ చేయబడిన అధిపత్రం ద్వారా రాష్ట్రపతిచే నియమింపబడతారు. ఈ సెక్షన్ క్రింద.(1)ప్రధానమంత్రి -అధ్యక్షుడిగా,(2)లోకసభ అధ్యక్షుడు - సభ్యుడిగా,(3)భారత ప్రభుత్వ గృహమంత్రిత్వశాఖకున్న మంత్రి - సభ్యుడిగా,(4)లోకసభలో ప్రతిపక్షనాయకుడు -సభ్యుడిగా,(5) కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌లో ప్రతిపక్ష నాయకుడు -సభ్యుడిగా,(6)కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌లో ఉపాధ్యక్షుడు -సభ్యుడిగా ఉన్న కమిటీచే సిఫారసు చేయబడిన తరువాతనే ప్రతి నియామకము చేయబడుతుంది.

అయితే మరింకా భారత ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించిన మీదటనే తప్ప సర్వోన్నత న్యాయస్థానము యొక్క న్యాయమూర్తిని లేదా ఉన్నత న్యాయస్థానము యొక్క న్యాయమూర్తిని సభ్యునిగా నియమించరాదు.

(2)కేవలము (ఉపసెక్షన్ (1)లో మొదటి సదుపాయం మేరకు కమిటీలో ఏ సభ్యుడి స్థానం ఖాళీ అయితే) అధ్యక్షుడి లేదా ఏ సభ్యుడి నియామకమయినా చెల్లుబాటు అవుతుంది.

**బోర్రా రంగబాబు,కాకినాడ.**

# ఓట మెరుగుని పోరాట యోధుడు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు



సర్వసాధారణంగా ప్రతీ ఒక్క నాయకుడు ఏదో సాధించాలని,ఎన్నో ప్రయత్నాలు,ఎన్నో ప్రణాళికలు వేసి అందర్ని సమకూర్చి, ప్రజల మద్దత్తు కూడగట్టుకొని ఎన్నో పోరాటాలు చేస్తుంటారు. విచిత్రమేమిటంటే పోరాటాలు చేసిన వారు ఇప్పటికి పోరాటాలు చేసినవారిగానే మిగిపోయారు. చేస్తునే ఉన్నారు. కాని పోరాటం చేసి సాధించినవారు,చరిత్రలో స్థిరంగా నిలిచిపోయిన వ్యక్తులను ప్రపంచంలో వ్రేళ్ళ మీద లెక్కించవచ్చు. వారిలో గుర్తించగలిగే మొదటివాడు, ఓట మెరుగని పోరాట యోధుడు తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు అని చెప్పక మానలేము. తెలంగాణ రాష్ట్రం సాధించుట కొరకు ప్రాణత్యాగాలకు కూడా వెన్ను చూపని,వెనుకాడని పోరాట యోధులు తెలంగాణ ప్రజలు. సొంత రాష్ట్రం కొరకు పోరాడిన వీరులలో అగ్రగణ్యుడు కె.చంద్రశేఖర్ రావు. వీరిలో అనేకమంది ప్రాణాలు కొల్పోయారు. అనేకమంది వికలాంగులైపోయారు. అనేకమంది జైలు పాలైనారు. కాని వారి అశయాన్ని నెరవేర్చుకొని దిశలో ఎన్నో కష్టానష్టాలకు ఒర్చి తమ పోరాటంతో అనుకున్నది సాధించారు. దీనికి కేవలం ఒకే ఒకవ్యక్తి కారణం ఆయనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఈయన రాష్ట్రానికి ఒకవరం. కష్టపడి సంపాదించుకున్న రాష్ట్రాన్ని కాపాడాలని తన్ను నమ్ముకున్న ప్రజలకు సేవచేయాలని,తన ప్రజలకు దూరంకాకుండా ఉండాలనే ఉద్ధేశ్యంతో తన పరిపాలలో ఎన్నో అవరోధాలను అధిగమించి ప్రజలకు చేయాల్సిన ఉపకారాలన్నీ చేసిన మహానుభావుడు. ఈయన కోసం కొన్ని విషయాలు ...ఎన్నో ఎండ్ల ఆకాంక్ష ఎందరో అమరుల ప్రాణత్యాగం ఈ పోరాటం అంతా స్వరాజ్యం తెలంగాణ ఆకాంక్ష. 4కోట్ల ప్రజల కళలను సాకరం చేయడానికి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అమరణ నిరాహరదీక్ష చేపట్టి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊదిన మహానీయుడు. స్వరాజ్యం సాధించి కలను నిజం చేసిన కారణ జన్ముడు. తెలంగాణ భాష,యాసను,ఎంతో అలవోకగా పలికే మాటల మాంత్రికుడు. తన యాసలో ఎంతో మందిని మంత్ర ముగ్ధుల్ని చేయగలడు ఆయనే తెలంగాణ రాష్ట్ర తోలి గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెం. 1 స్థాయిలో నిలబెట్టేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నా అపరభగీరధుడు. పదవి చేపట్టిన నాటి నుండి దేశంలో లేని ఎన్నో క్రొత్త పథకాలు అమలు చేసి తెలంగాణ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారు. కెజి.టు పిజి, రైతుబంధు,కంటి వెలుగు కళ్యాణ లక్ష్మి,వృద్ధాప్య పింఛను మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ,మొ॥ అనేక కార్యక్రమాలను చేపట్టి అట్టడుగు ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం అలుపెరుగని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఎంతైన అభినందనీయులు.

**కొంకట శ్రీనివాస్, హైదరాబాద్.**

## చెప్పుడు మాటలు నీ జీవిత గమ్యాన్ని మార్చేయచ్చు....!

ఒక గ్రామంలో నాగయ్య అనే ఒంటెద్దు బండివాడు ఉండేవాడు. అతను రోజూ సరుకులను తన బండిమీద రవాణా చేసేవాడు. వచ్చిన డబ్బుతో జీవించేవాడు. అతనికి చిన్నప్పుటి నుండి గుర్రం అంటే మక్కువ. అందుకే ఒక అందమైన గుర్రానికి కొని దానికి ఉలవలు, లేత గడ్డి పెట్టేవాడు. ఎద్దుకేమో మామూలు గడ్డిపెట్టేవాడు. ఎద్దుని ఉదయాన్నే బండికి కట్టి బరువైన సరుకు లాగించేవాడు. కానీ గుర్రాన్ని మాత్రం రోజంతా నీడలో ఉంచేవాడు. ప్రతిరోజూ రాత్రి గుర్రం, ఎద్దు కబుర్లు చెప్పుకొనేవి. ఒకసారి గుర్రం ఎద్దుతో మిత్రమా మన యజమాని నీతో చాలా చాకిరీ చేయిస్తాడు. నీవు చేసే పని వల్లే అతనికి జీవనోపాధి. కానీ అతను నిన్ను సరిగ్గా చూసుకోడు. నన్ను చూడు నేనెంత సుఖంగా ఉన్నానో అంది. నువ్వు చెప్పేది నిజమే మిత్రమా కానీ ఎద్దు ధర్మం పని చేయడమే అని అన్నది ఎద్దు. మన యజమానికి దయ లేదు. రేపు ఉదయం బండికి కట్టేటప్పుడు నువ్వు మొండిగా ఉండు అని చెప్పింది. గుర్రం ఎద్దుతో మరునాడు ఉదయం ఎద్దు అలానే చేసింది. ఆరోజు నాగయ్యకు చాలా పని ఉండటంతో అతను బండికి గుర్రాన్ని కట్టాడు దీంతో ఆశ్చర్యపోయింది గుర్రం. అంతే కాకుండ మొండిచేసిన ఎద్దు దారికి వచ్చేందుకు ఆరోజు దానికి అసలు ఆహరమే పెట్టలేదు. దీంతో ఎద్దుకడుపు మాడింది. ఊరికే గుర్రం మాటలు విన్నందుకు నాకు ఈరోజు పస్తులే. ఇక రేపటి నుండి నా పనిలో నేనుంటేనే నాకు ఆహారం దొరుకుతుంది. అని మనసులో అనుకుంది. ఎద్దు అనవసరంగా ఎద్దును చెడగొట్టినందుకు గుర్రం బరువులను మోయవలసివచ్చింది. ఎద్దేమో పస్తులు ఉండవలసివచ్చింది. అందుకే అంటారు చెప్పుడు మాటలు వినవద్దని.

# ఆశా వర్కర్లకు పదివేల జీతం

అమరావతి,హ్యూమన్ రైట్స్, జూన్ :– ఎలక్షన్‌లకు ముందు వై.ఎస్.జగన్ చేసిన పాదయాత్ర సమయంలో ఆశా వర్కర్లుకు వేతనాల విషయంలో ఖచ్చితంగా పెంచుతామని జగన్ హామి ఇచ్చారు. ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన వెంటనే ముఖ్యమైన అన్ని శాఖలకు సంబంధించి సమీక్షలు జరుపుతూ ఇచ్చిన హామిలపై దృష్టి సారించారు. ఈ సందర్భముగా ఆయన ఇచ్చిన హామి నేరవెర్చే దిశలో ఆశా వర్కర్లకు 3వేలు ఉండే వేతనాని 10వేలకు పెంచినట్లు సి.ఎం.జగన్ నిర్ణయం తీసుకొని వెంటనే దానిని అమలు చేసేలా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసినారు. ఈ వార్త విన్న ఆశా వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ముఖ్యమంత్రిగా జగన్ పాలన పగ్గాలు - ప్రభుత్వ ఖజనా నిల్లు

అమరావతి,హ్యూమన్ రైట్స్, జూన్ :– నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిలోకి పరుగులు పెడుతుంది.కాని ఆర్ధిక వ్యవస్థ చిన్నభిన్నంగా , అస్థవ్యస్థంగా ఉండటంతో ప్రభుత్వ అధికారులు,ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న జగన్మోహన్‌రెడ్డికి కొంత ఆందోళన కలిగించే అంశమైనప్పటికి సవాళ్ళను సమర్ధవంతగా ఎదుర్కొని గత ప్రభుత్వం చేసిన అప్పుల నుండి బయటపడేందుకు పాలన పరంగా ఎక్కడ వడుదుడుకులు లేకుండా సవ్యంగా ముందుకు సాగిపోడానికి ప్రత్యమ్నాయ వనరులకు మార్గలను అన్వేషిస్తుంది.కారణం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించేసరికి ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉండటంతో ముఖ్యమంత్రికి పరిపాలనా ఒక సవాలుగా మారింది. ఆర్ధిక వ్యవస్థ అల్లకల్లోలంగా ఉండటంతో ఉద్యోగస్థులందరికి ఓవర్‌డ్రాఫ్ట్‌పై జీతాలు ఇవ్వవలసి వస్తుంది. ఆర్ధిక లోటును తీర్చే దిశగా పొదుపు మంత్రం పాటించడంతోపాటు ప్రజలపై భారంపడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ ఏడాది రాష్ట్రానికి కావాలసిన ఆర్ధిక మొత్తం 39,815 కోట్లు నవ్యాంధ్రప్రదేశ్‌లో ఈ ఆర్ధిక సంవత్సరం గట్టెక్కాలంటే కావాలసిన మొత్తం.సుధీర్ఘ కసరత్తు అనంతరం ఆర్ధిక అధికారులు చెప్పిన లెక్కలు ఇవి. ఈ ఆర్ధిక సంవత్సరానికి అంచనా వ్యయంతో రూపొందించిన వ్యయంతో కావలసిన బడ్జెట్‌లో రాష్ట్రనికి కావాలసిన మొత్తం 39,815కోట్లు. ఈ ఆర్ధిక భారాన్ని తగ్గించుకునే దిశగా సి.ఎం.జగన్ ప్రణాళికలు వేస్తునే సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోకుండా చర్యలు తీసుకుంటున్నారు. కేంద్రం నుండి పెండింగ్ నిధులు రాబట్టడం ఎలా..? ప్రత్యమ్నాయ వనరులు ఎలా సమకూర్చాలో వాటిని ప్రత్యేక దృష్టిపెట్టారు.వీటిపై రెవెన్యూ, ఆర్ధిక శాఖల అధికారులతో సమీక్షలు జరుపుతున్నారు. అధికారులు చెప్పిన వివరాలు, చూపించిన లెక్కలు చూసి జగన్ విస్మయం చెందారు. గత ప్రభుత్వ అర్ధిక క్రమశిక్షణ లేకుండా ఇష్టానుసారంగా ఖర్చు చేసిన విధానాన్ని చూసి ఆశ్చర్యపోయారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వ గెరంటీతో తీసుకున్న అప్పులను దారిమళ్ళించడం చూసి జగన్ విస్తుపోయారు. ఋణమాఫి, డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం కౌంటర్ గెరెంటీ ద్వారా తీసుకున్న వేలకోట్ల అప్పులు దారిమళ్ళీంచడం వల్ల అప్పు తీసుకొనే పరిస్థితి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి లేకుండా చేసింది గత ప్రభుత్వం. ఆర్ధిక పరిస్థితి ఇంత దారుణంగా ఉన్న నేపధ్యంలో పాలన పరంగా కఠిన నిర్ణయాలు తీసుకొవాలన్న యోచనలో రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోకుండా, ప్రజలపై ఏవిధమైన ఆర్ధిక భారాలు పడకుండా నవరత్నాలను అమలు చేసే విధంగా కృషిచేస్తున్నారు సి.ఎం.జగన్. గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను ప్రక్కన పెట్టి తక్షణ అవసరతలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కేంద్రప్రభుత్వం నుండి రావలసిన నిధులు, ప్రస్తుత పరిస్థితుల అవసరాలకు తక్షణ సహాయం పొందడానికి ప్రభుత్వానికి నివేదికలు అందించాలని అధికారులకు సూచించారు. ఆధాయ మార్గాల అన్వేషణలో అధికారులకు తగిన సూచనలు చేసారు. హరిత పన్నుతోపాటు,వ్యర్ధపదార్ధాలపై పన్ను అలాగే,ఎర్రచందనం అమ్మకాలు,తక్కువ వడ్డీకే ఋణాలను పొందడం సరైన ఇసుక విధానాన్ని అమలు చేయడం ద్వారా ఆధాయం సమకూర్చుకొనే ప్రయత్నం జగన్ చేస్తున్నారు. ప్రస్తుతమున్న పరిస్థితులలోనుండి బయట పడటానికి ప్రత్యేక హోదా సాధించడం తమకు ముందున్న సవాలని, దానిని పొందే దిశలో జరగబోతున్న 15వ ఆర్ధిక సంఘం ఎందుట సమర్ధవంతమైన వాదనలు వినిపించడానికి అధికారులు సమగ్ర నివేదికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. దానితోపాటు ప్రత్యమ్నాయ మార్గల ద్వారా నిధులను సేకరించడంపై ప్రత్యేక దృష్టి సారించారు ముఖ్యమంత్రి.


# మానవత్వం చాటుకున్న ముఖ్యమంత్రి జగన్

విశాఖపట్నం,హ్యూమన్ రైట్స్, జూన్ :– విశాఖపట్నం పర్యటన ముగించుకొని ఎయిర్‌పోర్టుకు వెళ్తుండగా బ్యానర్‌లతో కనిపించిన బాధితుడి స్నేహితులను చూసి వెంటనే స్పందించి తన కాన్వాయ్‌ను ఆపి బాధితులను పరామర్శించి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి వెంటనే సహాయం చేయ్యాడానికి కావలసిన నిధులు మంజూరు చేయ్యాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఆయన స్పందించి చేసిన ఆ సహాయం బాధితులను సంతోషమాశ్చర్యాలకు గురిచేసింది. ఈ సహాయం అందించడంతో ముఖ్యమంత్రి జగన్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈవిషయంపై నార్త్ జోన్ వైసిపి కన్వీనర్ కెకె.రాజు సి.ఎం.కృతజ్ఞతలు తెలిపారు.


**ఎపి స్టేట్ ఒలింపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా సమర్‌నాథ్ రెడ్డి**

**కడపజిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఉంటూ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎ.పి స్టేట్ ప్రెసిడెంట్ గా మంచి గుర్తింపు పొంది , ఎ.పి స్టేట్ ఒలింపిక్ అసోసియేషన్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన కె.ఎన్.సమర్‌నాథ్ రెడ్డి గారికి ఇవే మా శుభాకాంక్షలు**

**హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ టీమ్.**



# ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్‌గా సుబ్రమ్మణ్య శ్రీరామ్

అమరావతి,హ్యూమన్ రైట్స్, జూన్ :– ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్‌గా సుబ్రమ్మణ్య శ్రీరామ్‌ను నియమిస్తు ఎ.పి. రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎల్‌వి సుబ్రహ్మణ్యం ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతి రహిత పాలన అందించాలనే ఉద్దేశ్యంతో న్యాయసలహాలు, న్యాయనిపుణుల విషయంలో ప్రత్యేక దృష్టి సారించింది. పాలన పరమైన చట్టాలను సున్నితంగా పరిశీలించుటతోపాటు దాని తరుపున వచ్చే న్యాయ సవాళ్ళను,ఇబ్బంధులను ప్రభుత్వ తరుపున గట్టిగా వాదించాలని, గత ప్రభుత్వంలో జరిగిన కాంట్రాక్టు పనుల్లో గాని,అవకతవకలపై కఠిన చర్యలు తీసుకొనేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అడ్వకేట్ సుబ్రమ్మణ్య శ్రీరామ్‌ను ఎంపికచేసుకొవడంలో ముఖ్యకారణం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈయన సీనియర్ న్యాయవాదిగా ఉంటూ ప్రభుత్వ పరంగా అనేక కేసులు వాదించడంలో మంచి ట్రాక్ రికార్డ్ కలిగివున్న నేపధ్యంలో ఈయనను ఎంపికచేసుకున్నట్లు తెలుస్తుంది.ప్రభుత్వ తరుపున బలమైన వాదనలు వినిపించడానికి సరైన వ్యక్తిగా గుర్తించి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈయనను ఎంపికచేసినట్లు తెలుస్తుంది.

# ప్రతి సంవత్సరం 20శాతం మద్యం షాపుల ఎత్తివేత



విజయవాడ,హ్యూమన్ రైట్స్, జూన్ :– వై.సి.పి. అధికారంలోకి వస్తే దశల వారిగా మద్యపానం నిషేదం చేపడతామని ఆ పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రెండేళ్ళ క్రితమే ప్రకటించారు. ఇప్పుడు అధికారంలోనికి రావడంతో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామిలపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగా మద్యం దుకాణాలను దశలవారిగా ఎత్తివేసే దిశగా కొత్త పాలసీని తీసుకురావలని తాజాగా యోచిస్తోంది.గత ప్రభుత్వం రూపొందించిన మద్యం పాలసీ గడువు జూన్ నెలాఖరుతో ముగుస్తుంది. ఈ నేపధ్యంలో రానున్న రెండేళ్ళకు కొత్త మద్యం పాలసీని రూపొందించాల్సి ఉంది. దీనిపై ఎక్సైజ్‌శాఖ ఎప్పటి నుంచో కసరత్తు ప్రారంభించినా ఇప్పుడు వైసిపి ప్రభుత్వం మద్యపానం నిషేదం అంశాన్ని తెరపైకి తేవడంతో ఎలాంటి విధానం తీసుకొస్తారోనని అధికారులు ఎదురుచూస్తున్నారు. జూలై నుంచి అమలులోకి రానున్న కొత్త పాలసీలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 4,380మద్యం షాపులున్నాయి. ఆయా ప్రాంతాలలో ఉండే జనాభా ప్రకారం పట్టణాలు,గ్రామాలలో ఇవి విస్తరించి ఉన్నాయి. మద్యం షాపులన్నిటిని ఒకేసారి రద్దుచేయకుండా క్రమంగా తగ్గించే విధంగా ప్రభుత్వ కసరత్తు ఉండనుంది.ఏడాదికి 20శాతం చోప్పున ఐదేళ్ళలో 100శాతం మద్యం షాపులు ఎత్తివేసి మద్యపాన నిషేదం అమలుచేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.


## శుభాకాంక్షలు



**3సార్లు అంబర్‌పేట శాసనసభ సభ్యుడిగా విజయం సాధించి, సాదారణ కార్యకర్త స్థాయి నుండి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగానియమింపబడిన మా ప్రియతమ నాయకుడు కిషన్ రెడ్డి గారికి ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు**

**హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తెలంగాణ టీమ్,**

**మరియు హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ మాసపత్రిక యాజమాన్యం**



## శుభాకాంక్షలు


**అన్ని వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి, దేశ ప్రజల తక్షణ అవసరాలను మేనిఫెస్టోలో చేర్చి, పేదల జీవితాల్లో మార్పే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజల ఆదరణతో రెండవసారి అత్యధిక మేజార్టితో ప్రధాని మంత్రిగా అధికారం చేపట్టిన మా ప్రియతమ నాయకునికి**

**ఇవే శుభాకాంక్షలు**

**హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తెలంగాణ టీమ్,**

**మరియు హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ మాసపత్రిక యాజమాన్యం**

డబ్బులేని పురుషుని వైశ్య విసర్జిస్తుంది.
ఓడిపోయిన రాజును ప్రజలు విసర్జిస్తారు.
పళ్ళు ఇవ్వని చెట్టును పక్షులు విసర్జిస్తాయి.
ప్రపంచంలో అందరూ వారివారి స్వలాభాన్ని చూస్తారు.
ఎప్పటి వరకు మననుండి జనాలకు లాభం ఉంటుందో
అప్పటి వరకే మనకు విలువ ఉంటుంది. ఆచార్య చాణుక్య -



సూక్తి :- విలువ అనేది మనం అడిగితే ఇచ్చేది కాదు ,మన ప్రవర్తనను బట్టి మనకు ఇచ్చే గౌరవం.

# బ్లడ్ డోనర్స్ డే ఎలా వచ్చింది.

17వ శతాబ్దిలో విలియం హార్వే రక్తప్రసరణ వ్యవస్థను కనుగొన్నాడు. ఆ తర్వాత అవసరమైన పరిస్థితుల్లో ఒకరి రక్తాన్ని మరొకరికి ఎక్కించవచ్చని అనుకుని శాస్త్రవేత్తలు చేసిన ప్రయోగాలు వికటించడంతో అనేకమంది రోగులు ప్రాణాలు కోల్పోయారు. కాగా 1819లో బ్లండెల్ అనే వైద్యుడు చేసిన ప్రయోగం విజయవంతమైంది. దాత నుంచి తీసుకున్న రక్తం సీరంతో కలిపితే ఒక్కోసారి గడ్డకట్టడం శాస్త్రవేత్తలు గమనించారు. అయితే ఇందుకు ఆస్ట్రియా శాస్త్రవేత్త కార్ల్ ఇచ్చిన వివరణ ప్రకారం ఎర్రరక్త కణాలపై కనిపించే వివిధ రకాల పలుకుల్లాంటి పదార్థాల వ్యత్యాసం తెలిసేలా ఎ,బి రకాలని పేరుపెట్టాడు. కొందరి ఎర్రరక్తకణాల మీద 'ఎ' బి రకాలని పేరు పెట్టాడు. కొందరి ఎర్రరక్తకణాల మీద 'ఎ' నెరయకస్త్రం పులుకులు ఉంటే కొందరి ఎర్రరక్తకణాలపై 'బి' రక్తం పలుకులు ఉంటాయన్నాడు. అయితే కొందరిలో రెండూ ఉండడానికి, రెండూ ఉండకపోవడానికి కూడా అస్కారం ఉందన్నాడు. ఈవిధంగా రక్తాన్ని గ్రూపులుగా విభజించిన తర్వాత రక్తమార్పిడి సులభమైంది. అందుకే కార్ల్ లాండ్‌స్టయిన్ పుట్టిన రోజున జూన్ 14ను ప్రతి ఏటా బ్లడ్ డోనర్స్ డే గా జరుపుతారు. -

ఎం. లక్ష్మిపతిరాజు, హైదరాబాద్

## మన పత్రిక

**హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ** అనే ఈ పత్రిక మనందరిది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, జరుగుతున్న అన్యాయాలు, విధ్వంసాలు, దాడులు, మానభంగాలు,ఆరాచాకాలు,కులవివక్షతకు సంబంధించిన వార్తలు మీకు తెలిసిన వెంటనే మాకు తెలియజేయండి. మీ సమస్యలను మేము ప్రభుత్వం మరియు హ్యూమన్ రైట్స్ కమీషన్ మరియు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దృష్టికి తీసుకొని వెళ్ళడమే కాక ఈ పత్రికలో వాటిని ప్రచురించి న్యాయం జరిగేలా కృషిచేస్తాము.

## రచనలకు ఆహ్వానం

హ్యూమన్ రైట్స్‌పై వ్యాసాలు, కవితలు, కార్టున్లు,కథలు, ఆలోచింపచేసే కథనాలు, మరియు ప్రజలను చైతన్యవంతులను చేసే రచలనలకు ఆహ్వానము....(మా చిరునామా , కవర్ పేజీ చివరి పేజీలో క్రింద చూడగలరు)....మీ ఎడిటర్.

## పాఠకులకు గమనిక

ఈ పత్రికలో ప్రచురించే ప్రకటనలు, ప్రకటనల్లోని అభిప్రాయాలకు, మా ఈ పత్రికకు, యాజమాన్యానికి ఎలాంటి సంబంధం గాని, బాధ్యత గాని లేదు. ప్రకటనలను ప్రకటనలుగానే చూడగలరు. -ఎడిటర్

<u>గమనిక:</u> హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ మాన పత్రిక కేసులు తూ॥గో॥జిల్లా కోర్టు పరిధిలో మాత్రమే పరిష్కరించుకోవాల్సి ఉంటుంది -ఎడిటర్.

# జగనన్న ముఖ్యమంత్రి అవ్వాలని బహిరంగంగా సోషల్ మీడియాలో ప్రకటన చేసిన ఏకైక క్రైస్తవ సంస్థ క్రిస్టియన్ లీడర్స్ ఫోరం ఇండియా, కాకినాడ.

వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాలని క్రిస్టియన్ లీడర్స్ ఫోరమ్ ఇండియా బహిరంగ ప్రకటనలతో అన్ని జిల్లాలలో ప్రచారం మరియు సోషల్ మీడియాలో విస్తృత స్థాయిలో కృషిచేసింది.నాయకులను కాకుండా క్రిందస్థాయి వర్గాలను,భక్తులను ఏకతాటిపైకి తీసుకొనివచ్చి, జగనన్నకు ఓటువేసేలా కృషిచేసింది. ప్రతీ ఒక్కరూ జగనన్నపై ఉన్న ప్రేమ,అభిమానంతో కష్టపడి పనిచేసారు ప్రార్థించారు. దేవుని మహాకృప వల్ల చేసిన కృషికి ఫలితంగా జగనన్న ముఖ్యమంత్రి అయినందుకు CLF INDIAశుభాకాంక్షలు తెలియజేస్తుంది.

దేవుడు జగనన్నకు మంచి దీర్ఘాయుషు, మంచి ఆరోగ్యమునిచ్చి దేవుని సన్నిధి కాంతి తనపై తన కుటుంబంపై ప్రకాశింపచేసి కరుణించాలని ప్రార్థిస్తు...

**Chirstian leaders Forum India, Kakinada,**

email: clfindia@hotmail.com

Contact No: 8886642222



---

## హార్థిక శుభాకాంక్షలు



10సంవత్సరాలు కుటుంబాన్ని విడిచి ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ తండ్రికన్నా మంచిగా తన పిల్లలవలె రాష్ట్ర ప్రజలను ప్రేమించి ప్రతీ ఒక్కరి ముఖములో చిరునవ్వును చూడాలని తాపత్రయపడి,రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రచేసి నవరత్నలతో ప్రజలకు మేలు చేయ్యాలని,రాష్ట్రాన్ని అన్నిరంగాలలో అభివృద్ధిచేయాలని ఆశిస్తు... నూతన ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రియ తమ నాయకుడు వై.ఎస్.జగన్మోహాన్‌రెడ్డి గారికి భగవంతుడు మంచి జ్ఞానవివేకములు, ఆయురారోగ్యలను అనుగ్రహించాలని కోరుకుంటూ శుభాకాంక్షలతో

మీ

Human Rights Protection Council of India, A.P. Team

www.hrpcofindia.org

e-mail:- hrpcofindia, for more Information:- 9505554666

